ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM
28-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 87, పేజీలు : 10+4 వెల : 6.50

బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఏ దర్యాప్తు
కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్
5లో

# గ్రామీణులకు మరింత ఉపాధి


ప్రతిష్టాత్మక స్కోచ్ సంస్థ గోల్డు అవార్డును సిఎం జగన్‌కు చూపిస్తున్న అధికారులు

### ఈ యేడాది ఉపాధి హామీ కింద అత్యధికంగా పని దినాలు
### ఆ పథకానికి రూ. 8,800 కోట్ల వ్యయం
### మహిళా స్వయంశక్తి సంఘాల ద్వారా ప్రాసెసింగ్ యూనిట్లు

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** సుస్థిర ఆర్థిక ప్రగతిలక్ష్యంగా గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చినట్లు తెలిపారు.ఉపాధి హామీలో భాగంగా ఈ ఏడాదికి 1500 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 215.17లక్షల పని దినాలు కల్పించామన్నారు. పనిదినాల రూపంలో రూ.5280 కోట్లు ఉపాధి హామీ కింద ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెటీరియల్ రూపంలో రూ.3520 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మొత్తంగా ఆర్థిక సంవత్సరంలో రూ.8800 కోట్లు వ్యయం చేస్తామన్నారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఆర్థికంగా పరిపుష్టం కావాలన్నది ప్రభుత్వ లక్ష్యంఅన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో రైతాంగ సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా మహిళల స్వయం సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా మంచి లాభాలను సాధించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారిని ఉపాధి రంగంలో ప్రోత్సహించడంతో పాటుగా మార్కెటింగ్ స్కిల్స్ అభివృద్ధికి అండగా నిలుస్తామన్నారు. ఇందులో భాగంగానే చేయూత, ఆసరా,కాపు నేస్తం, ఇబిసి నేస్తం వంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింతవిస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణం కార్యచరణ అమలుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు,చేయూత కింద అర్హత సాధించిన లబ్దిదారులకు వరుసగా నాలుగేళ్లపాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని సిఎం జగన్ అన్నారు. వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం, ఇబిసి నేస్తం పథకాలు కింద నిర్ణయించిన వ్యవధి మేరకు క్రమం తప్పకుండా వారికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ డబ్బు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలను అమలు చేస్తోందన్నారు. దీన్ని మరింత విస్తృతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.

లబ్దిదారులకు పథకాన్ని అందుకునే మొదటి ఏడాది నుంచే వారిని స్వయం ఉపాధి మార్గాలపై మళ్లించే కార్యక్రమాలను మరింత పెంచాలన్నారు. దీని వల్ల గ్రామ స్థాయిలో సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా వేగంగా అడుగులు పడతాయన్నారు.అర్హులైన మహిళల్లో మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుంచి కుడా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించే మార్గాలను సమర్థవంతంగా కొనసాగించాలన్నారు.మహిళలు తయారు చేస్తున్నవస్తువులు, ఉత్పాదనలకు సంబంధించిమంచి మార్కెట్ వ్యవస్థ ≫2



# వివేకా లేఖ విషయాన్ని సిబిఐ ఎందుకు పట్టించుకోదు?

### పలు ప్రశ్నలు సంధించిన అవినాష్ రెడ్డి

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యజరిగిన రోజు రాసిన లేఖ విషయమై సిబిఐ అధికారులు ఎందుకు ఫోకస్ పెట్టడం లేదని కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. సిబిఐ అధికారి రాంసింగ్ ఎవరిని కాపాడేందుకు ఇదంతా చేస్తున్నారని అన్నారు. వివేకా హత్య తరువాత ఎస్.శివప్రకాష్‌రెడ్డి తనకు ఫోన్ చేశారని, నేను పులివెందుల రింగ్‌రోడ్డు దగ్గర ఉన్నప్పుడు నాకు ఫోన్ వచ్చిందన్నారు. వివేకా మరణించినట్లు ఆయనే నాకు తెలిపారన్నారు. లెటర్ దాచిపెట్టమని నేనే చెప్పానని సునీత పోలీసులకు ఎందుకు చెప్పలేదన్నారు. వివేకా చనిపోయారు, బ్లడ్ ఉందని మాత్రమే నేను సిబిఐకి చెప్పానన్నారు. సిబిఐ విచారణ తీరు ప్రజలకు తెలియాలన్నారు. వివేకా హత్యకేసుచుట్టూ ఎన్నో రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. చనిపోయిన వ్యక్తిగురించి మాట్లాడవద్దనే ఎన్నివిమర్శలు వచ్చినా తాను మౌనంగా ఉన్నానన్నారు. వివేకా కుటుంబానికి హత్య విషయం తెలిసినా చాలా సేపటివరకు మౌనంగా ఉన్నారని, హత్య విషయం తెలిసిన వెంటనే పోలీసులకు ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. వివేకా కుటుంబం మౌనంగా ఉండటం, పోలీసులకు చెప్పకపోవడం వెనుక అనుమానాలున్నాయని ఆయన అన్నారు. ఆ కోణంలో సిబిఐ అధికారులు ఎందుకుదర్యాప్తు చేయడంలేదని, తనను ఇరికించేందుకే సిబిఐ కుట్రపన్నినట్లు తెలుస్తోందన్నారు. ఈ కేసులోని అన్ని విషయాలు నిజాయతీగా నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు.

# త్వరలోనే పిఆర్సీ కమిటీ



### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
### ఒపిఎస్‌పై ఉద్యోగులతో వచ్చే సమావేశంలో చర్చిస్తాం
### కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సిఎం సానుకూలం : మంత్రి బొత్స

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని విద్యాశాఖా మంత్రి బొత్స సత్య నారాయణ స్పష్టం చేసారు. పీఆర్సీపై కమిటీ ఏర్పాటుపై త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఓపీఎస్‌పై ఉద్యోగులతో వచ్చే సమావేశంలో చర్చిస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల నాయకులతో ఇన్ ఫార్మల్ మీటింగ్ జరిగిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీలు,పెండింగ్ నిధులు వంటి అంశాలపై సమావేశంలో చర్చించామన్నారు. అన్ని అంశాలను నిర్దిష్ట కాల పరిధిలో పరిష్కరిస్తామని తెలిపామన్నారు. మే 1నుంచి వరుసగా ఆయా సమస్యలను పరిష్కరిస్తూ జీవోలు జారీఅవుతాయన్నారు.పీఆర్సీ కమిటీని ముఖ్య మంత్రి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.ఓపీఎస్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామని ఉద్యోగులకు చెప్పామన్నారు.దీనిపై మరో సమావేశం నిర్వహిస్తామన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ విషయంలో సీఎం జగన్ సానుకూలరీతిలో ఉన్నారని సమావేశంలో వివరించామన్నారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పామన్నారు.

మంత్రి మీడియా సమావేశానికి అనసరణగా జరిగిన మీడియా సమావేశంలో సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మంత్రివర్గ ఉపసంఘంతో ఉద్యోగుల బేటీచాలా ఫలవంతంగా జరిగింద న్నారు. మార్చి నెలల్లో హామీ ప్రకారం ఈ నెలాఖరులోగా ప్రభుత్వం రూ.మూడు వేల కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లిసా_్తమని చెప్పారన్నారు.అమరావతి జెఎసీ నేత బొప్పరాజు వెంకటేశ్వరరావు ఉద్యోగుల సమస్యలపై చట్టబద్ధంగా జీవో వెల్లడి జరిగిన తరువాతన తమ ఆందోళన ముగిస్తామని స్పష్టం చేసారు.

# రాష్ట్రమంతటా ఎసిబి దాడులు

### సబ్‌రిజిస్ట్రార్, తహశీల్దార్ కార్యాలయాల్లో సోదాలు
### భారీగా నగదు, పత్రాలు స్వాధీనం

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సబ్‌రిజిస్ట్రార్ (ఎస్ఆర్వో), తహశీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయాలపై వరుసగా రెండవరోజైన గురువారం అవినీతి నిరోధక శాఖాధికారులు దాడులు కొనసాగాయి. ఈ దాడుల్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. వీలువైన పత్రాలను,దస్త్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. దాడుల్లో మొత_ంఆ రూ.19,28,000 అనధికార నగదుస్వాధీనం చేసుకున్నారు.దాడుల్లో పట్టుబడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు.డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలను అనుసరించి ఎసీబీ రాష్ట్రంలో వివిధ ఎస్ఆర్వో, ఎమ్మార్వో కార్యాలయాలపై దాడులు నిర్వహిస్తుంది. ఎసిబి నెంబరు 14400లకు. ఎసిబి యాప్‌కు వచ్చిన ఫిర్యాదుల తీవ్రతను బట్టి డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయా కార్యాలయాలపై బుధవారం దాడులకు ఆదేశించారు.
నేడు కుడా ఈ దాడులు కొనసాగుతున్నాయి.ఇప్పటికి దాడుల్లో గుంటూరు జిల్లా ≫2






### ఎ1 నిందితుడు గంగిరెడ్డి
# బెయిల్ రద్దు

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడు ఏ1 ముద్దాయిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డికి గతంలో పోలీసులు మూడునెలల్లోగా ఛార్జిషీటు పోలీసులు వేయకపోవడంతో పులివెందుల కోర్టు ప్రీ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. గురువారం తెలంగాణహైకోర్టు గంగిరెడ్డికి జూన్ 30వేతదీ వరకు బెయిల్‌ను రద్దు ≫2

### ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

**విజయవాడ, ఏప్రిల్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ వెల్లడించింది.పరీక్షలు జరిగే తేదిలను విద్యాశాఖ గురువారం అధికారికంగా ప్రకటించింది. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఫస్ట్ ఇంటర్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5గంటల వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ ఫీజు చెల్లించడానిక మే 3వ తేదిని చివరి తేదిగా నిర్ణయించారు. మే ≫2

# రాష్ట్ర సాంకేతిక వృద్ధి దేశానికే ఆదర్శం

### సంస్కరణలు, పన్ను తగ్గింపులు
### ఎపి ప్రత్యేకం: మంత్రి బుగ్గన



**సచివాలయం. ఏప్రిల్ 27. ప్రభాతవార్త:** పన్నుల విధింపులో అధికారుల తప్పిదాలు (హ్యూమన్ ఇంటర్ఫేస్) ప్రభావం లేకుండా ఎపి అభివృద్ధి చేసిన టూల్ యావత్ దేశానికి ఆదర్శమని ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. వాణిజ్య పన్నుల శాఖపై మంత్రి బుగ్గన అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. స్థానిక ఉత్పత్తులపై జీఎస్టీ కౌన్సిల్ ద్వారా వ్యాపారలకు అనువైన ఎన్నో సంస్కరణలు, వెసులుబాట్లు తీసుకువచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. రాజమండ్రిలో ఆర్థిక మంత్రి అధ్యక్షతన గురువారం నిర్వహించిన ట్రేడ్ అడ్వైజరీ కమిటీలో మంత్రి బుగ్గన మాట్లాడుతూ పన్నులకు సంబంధించి భారతదేశ వ్యాప్తంగా ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందుల పరిష్కారంలో ఎపి ముందంజలో ఉందని స్పష్టం చేశారు.

ట్రెజరీ అడ్వైజరీ కమిటీ నిర్వహణ, మానవ తప్పిదాలపై స్పందన, పన్ను విధింపులు, వసూళ్లపై అధికారులకు సరైన శిక్షణ లేకపోవడం వలన వాణిజ్య పన్నులశాఖ అధికారులకు గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని గుర్తు చేశారు. వీటిపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వాణిజ్య వేత్తలకు స్నేహ పూర్వక వాతావరణాన్ని ఏర్పరిచిందన్నారు.

చింతపండు, మామిడి పండు, గుజ్జు, ఎక్స్‌ట్రా న్యూట్రల్ అల్కహాల్ సహా అనేక స్థానిక ఉత్తత్తులపై పన్ను మిహాయింపులు, సంస్కరణలు, పన్ను తగ్గింపులు, సవరణలు, ఫిట్‌మెంట్‌లు సాధించుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పటానికి గర్వపడుతున్నామన్నారు. ఢీల్లీలో ఇటీవల పన్నుల విధానం, సంస్కరణలపై ఎపి ఇచ్చిన ప్రజంటేషన్ చూసి అన్ని రాష్ట్రాల కన్న ఆంధ్రప్రదేశ్ ≫2



గురువారం మధురలో జరిగిన ఎన్నికల ప్రచారంలో
యుపి సిఎం ఆదిత్యనాథ్, మేటి నటి హేమమాలిని తదితరులు

# గ్రామీణులకు మరింత ఉపాధి

≫ ఉండాలన్నారు.దీని కోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం కావాలన్నారు.45-60 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు సాధికారత లక్ష్యంగా చేయూత పథకం అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు చేయూత పథకం ద్వారా 9లక్షల మంది స్వయం ఉపాధి పొందుతున్నారని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు.హిందుస్తాన్ యూనిలీవర్, ఐటిసి లిమిటెడ్, రిలయన్స్,అజియో, జివికె,మహేంద్ర, కాలాగుడి, ఐర్కా, నైనా పీ అండ్ జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఇప్పటికే ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చేయూత మహిళా మార్టు, వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్‌పార్కు, ఇ-కామర్స్,ఇ-మిర్చి, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, అనియన్ సోలార్ డ్రయ్యర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారులు సమావేశాన్ని అనుసరించి సిఎం జగన్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్‌ధర కంటే తక్కువకే అందించాలన్న లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళలతో సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాకు కనీసం రెండు సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో 27 చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఒక్కో సూపర్ మార్కెట్లో కనీసం నెలకు రూ.30లక్షల టర్నోవర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు డోర్ డెలివరీ, ఆన్‌లైన్ బుకింగ్, వాట్సప్ బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.బహుళజాతి కంపెనీలతో భాగస్వామ్యం వల్ల వారి ఉత్పత్తుల్లో కనీసం 8 నుంచి 25 శాతం మార్జిన్ ఉండేటట్లు ఏర్పాటు చేసామని వెల్లడించారు. కాకినాడ జిల్లాలో సామర్లకోట వస్త్ర పేరుతో ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ యూనిట్‌లో 200 మంది మహిళలకు ఉపాధి లభిస్తోందన్నారు. ట్రెండ్స్, అజియో వంటి కంపెనీలతో ఒప్పందం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. గ్రామాల్లో రోడ్ల నాణ్యతపైనా మరింత దృష్టిపెట్టాలన్నారు.ఈ విధంగా మహిళలు స్వయంశక్తి సంఘాల ద్వారా ఆర్థికంగా మంచి ఫలితాలను పరస్పర సహకారంతో సాధించడానికి వీలుగా చర్యలు తీసుకున్నామన్నారు, మహిళలు సృజనాత్మక రంగాల్లో చేసే ఉత్పత్తులకు ప్రభుత్వం ప్రోత్సాహం అవకాశాలు కల్పిస్తుందన్నారు.గ్రామాల్లో అంతర్జాల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళా స్వయం సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం లభిస్తోందన్నారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ రోడ్లపై పూర్తి దృష్టిపెట్టాలన్నారు. రోడ్లు వేసే కనీసం ఐదేళ్లపాటు నిలిచేలా నాణ్యత పాటించాలన్నారు. వేసిన మరుసటి సంవత్సరమే మళ్లీ రిపేరు చేయాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. ఆ మేరకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజినీర్లు వీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి) బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సిఎస్ బుడితి రాజశేఖర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ సూర్యకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి పి.బసంత్ కుమార్, సెర్ప్ సిఇఒ ఏ.ఎండి ఇంతియాజ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అనుగుణంగా స్త్రీనిధి కార్యక్రమంలో భాగంగా ఎపిలో పొదుపు సంఘాలను ప్రోత్సహించడం, వాటి బ్యాంకుల నుంచి రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించడం వంటి అంశాల్లో స్కోచ్ సంస్థ ద్వారా గోల్డ్ అవార్డును అందుకున్న అధికారులను సిఎం జగన్ అభినందించారు.పొదుపు సంఘాలను ప్రయోజనకరంగా నిర్వహించిన స్కోచ్ ఈ అవార్డును ప్రభుత్వానికి అందజేసింది. అవార్డును అధికారులు సిఎం జగన్‌కు చూపించారు.



గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన
కజకిస్థాన్ రక్షణమంత్రి కల్నల్ జనరల్ రుస్లాన్ జాక్సిలికోవ్

## కృష్ణారెడ్డి కోసం సిబిఐ అధికారులు

# పులివెందుల రాక

## ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలో కృష్ణారెడ్డి

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ అధికారులు రోజురోజుకు దూకుడు పెంచుతున్నారు. మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి కృష్ణారెడ్డిని ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు పులివెందులకు సుమారు గురువారం ఉదయం 10.00గంటల సమయంలో కృష్ణారెడ్డి ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పటికే కృష్ణారెడ్డి విషయం తెలుసుకుని ఇంటిలో లేకుండా, తాను పనిచేసే కళాశాలలో కూడా లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటిలో ఉంచి, తాను ఉపయోగించే వాహనాలకు కూడా ఇంటివద్దనే పెట్టి బయటకు పనిమీద వెళ్లినట్లు కుటుంబ సభ్యులు విచారణకు వచ్చిన సిబిఐ అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. మార్చి 15న హత్య జరిగిన సమయంలో ఏ సమయానికి ఇంటిలో నుండి వెళ్లాడు, ఆ తరువాత ఇంటిలో ఏమైనా హత్య గురించి చెప్పాడా అంటూ కుటుంబ సభ్యులను ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. పది గంటల నుండి మధ్యాహ్నం 3.00గంటల వరకు కృష్ణారెడ్డి ఇంటిలోనే సిబిఐ అధికారులు మకాం వేశారు. సిబిఐ అధికారులు ఇంటిలో ఉన్న కృష్ణారెడ్డి సతీమణి సుజాత, కుమారుడు రాజేష్‌రెడ్డిలను ప్రశ్నించారు. కృష్ణారెడ్డి విచారణకు సహకరించాలని, వెంటనే మా ముందుకు రావాలని చెప్పండి అంటూ కుటుంబ సభ్యులకు సిబిఐ అధికారులు సూచించినట్లు తెలుస్తోంది.

అయితే కృష్ణారెడ్డి సిబిఐ అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలిసి ఇంటి నుండి, కళాశాలనుండి కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లారని తెలుస్తోంది. కృష్ణారెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేయడానికి వచ్చారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కృష్ణారెడ్డి అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపి సిబిఐ అధికారులు కడపకు బయలుదేరి వెళ్లారు. ఏది ఏమైనప్పటికీ సిబిఐ అధికారులు పులివెందులలో ప్రతి రోజు ఈ హత్యాసంఘటన విషయంలో పలువురికి నోటీసులు జారీ చేస్తున్నారు. రోజు రోజుకు ఈ కేసు విషయంలో ఉత్కంఠత రేపుతోంది. సీఐడి అడిషనల్ ఎస్పీ ముఖేష్‌శర్మ, సిబిఐ మహిళా డీఎస్పీ, ఎస్సై, తదితరులు విచారణలో పాల్గొన్నారు.

## తెలంగాణలో దెబ్బతిన్న పంటలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వారంరోజులుగా కురుస్తున్న వడగండ్ల వానలు, అకాలవర్షాలు, ఈదురు గాలుల నేపథ్యంలో ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టంవాటిల్లింది. ఇందులో ప్రధానంగా 3.5 లక్షల ఎకరాల్లో ఒక్క వరి పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ తాజాగా నివేదికను రూపొందించింది. దాదాపుఆరురోజులుగా రాష్ట్రంలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు, పెద్ద ఎత్తున వడగండ్ల వానలు పడుతున్నాయి. దీంతో వరి, మామిడి, మొక్కజొన్న, నువ్వులు, పెసర, జొన్న, కూరగాయల తోటలకు భారీ నష్టం వాటిల్లింది.

# దేశానికే ఆదర్శం

≫ పనితీరు ముందుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మెచ్చుకున్నారన్నారు. డిపార్టుమెంట్‌కు డీలర్‌కు మధ్య మంచి సంబందాలుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పన్నుల అమలు విషయంలో డీలర్ ఫ్రెండ్లీగా ఉండాలనేదే సిఎం జగన్ మార్గనిర్దేశం చేసినట్లు మంత్రి బుగ్గన తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ గిరిజా శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా మోడల్ ఎనలిటిక్స్ సిష్టం ఎపిలో ఏర్పాటైందన్నారు. ఐటీ టూల్స్ సహకారంతో అధిక పన్నులు, మినహాయింపులు లేకుండా పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రూ. 100 కోట్లకు పైగా పన్నులు కట్టే వారి కోసం ప్రత్యేకంగా జాయింట్ కమిషనర్ కార్యాలయంలో సీనియర్ డిప్యూటీ కమిషనర్, ప్రధాన కమిషనరేట్‌లో ఇద్దరు జాయింట్ కమిషనర్ల ఆధ్వర్యంలో నిరంతరం సహకారం అందించే వ్యవస్థను తీర్చిదిద్దామన్నారు. ఆదాయం ఆధారంగా అధికారుల నియామయం, 6 సర్క్యూట్‌లు, 3 డివిజన్‌లు, 3 జోన్‌ల వారిగా అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారిని నియమించి ఆడిటింగ్, ఇన్‌పెక్షన్‌ల విషయంలో వెసులుబాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు కమీషనర్ గిరిజాశంకర్ తెలిపారు.

రాజమండ్రిలో కమర్షియల్ టాక్స్ శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు మంత్రిని కోరారు. కలెక్టర్ ఆధ్వర్యంలో స్థల సేకరణ చూపిస్తే తగు చర్యలు తీసుకుంటామని మంత్రిబుగ్గన సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, జిల్లా ఇంచార్జి మంత్రి బిసి సంక్షేమం, సమాచార, పౌర సంబంధాల మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీ వంగా గీత, రూడా ఛైర్ పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, తలారి వెంకటావు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మూడు జిల్లాల వాణిజ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలే టిడిపికి వెన్నెముక

## పెట్టుబడులు తగ్గించి వ్యవసాయం లాభసాటిగా మారుస్తాం

## ఉపాధి కల్పించి వలసలు నివారిస్తాం

## సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందిస్తాం: లోకేష్



గురువారం మంత్రాలయంలో బిసిలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్

**మంత్రాలయం,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిసిలే టిడిపికి వెన్నెముక లాంటివారని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంనుండి చెట్నహళ్ళి మీదుగా మంత్రాలయం వరకు పాదయాత్ర సాగింది. మంత్రాలయంలో బిసిలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయాంలో బిసిలకు కార్పొరేషన్‌ల ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తుచేశారు.వాల్మీకులు,రజకులు,మత్స్యకారులు, కురుబలు, ఈడిగలు తదితర బిసి కులాలకు రాజకీయంగా,ఆర్థికంగా ఆదుకున్న ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందన్నారు.వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే బిల్లును అసెంబ్లీలో పాస్‌చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం 22 మంది ఎంపిలున్నా ఈ బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేయించలేదని చెప్పారు.బిటి నాయుడికి రెండుసార్లు ఎంపి టికెట్ ఇస్తే ఒక్కసారి కూడా ఎంపిగా గెలిపించలేదని వెల్లడించారు.వాల్మీకులందరూ ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.బిసి కులాలు అందరికీ దామాషా పద్ధతి ప్రకారం నిధులు కేటాయించి రాయితీ ఋణాలు అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఆదరణ పథకాన్ని ప్రారంభించి ఆదుకుంటామన్నారు.అంతకుము ందు మాధవరం గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకవచ్చారు. రైతులు సాగుచేసిన టమోట, చెరకు, మిరప పంటలను పరిశీలించారు. టమోటా పంట సాగుకు ఎకరానికి రూ.70,000 ఖర్చు అయితే కేవలం రూ.10,000 రాబడి వచ్చినట్లు మహిళా రైతు సిద్దలింగమ్మ తెలిపారు.గతేడాది ఎండు ఎకరాలలో మిరప ప ంట సాగుచేస్తే రూ.2.5 లక్షలు పెట్టుబడి ఖర్చు అయినట్లు వెల్లడించారు.అయితే వాగువచ్చి పంటమొత్తం కొట్టుకొని పోతే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని చెప్పారు.టమోటా రైతులను ఆదుకోవడానికి మార్కెటింగ్ నిల్వ సౌకర్యం కల్పించి టమోటా రైతులను ఆదుకుంటామన్నారు.పంట పెట్టుబడులు తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు వెలుతుంటే గుండె తరుక్కుపోతుందన్నారు.బడిలో పలకా బలపం చేతబట్టి అక్షరాలు దిద్దాల్సిన చేతులు మట్టిపనులకు పోతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు.మాధవరం మీదుగా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే వలసలు వెళ్లి తిరిగివస్తున్న కుటుంబాలు ఎదురయ్యాయి. వలస వెళ్లిన కుటుంబాలతో మాట్లాడారు.అధికారంలోకిరాగానే స్థానికంగా ఉపాధికల్పించి వలసలు నివారిస్తామని పేర్కొన్నారు.

# బెయిల్ రద్దు

≫ చేస్తున్నట్లు, అలాగే మే 6వతేదీలోగా సిబిఐ కోర్టులో లొంగిపోవాలని తీర్పునిచ్చింది. గంగిరెడ్డి ఒకవేళ సిబిఐ ముందు లొంగిపోకపోతే అరెస్టు చేసుకోవచ్చునని సిబిఐ తెలిపింది. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. సిబిఐ తరపున న్యాయవాదులు గంగిరెడ్డి బయట ఉంటే కేసులో ప్రమేయమున్న, సాక్షులను ప్రలోభ పెడుతున్నారని కావున వెంటనే బెయిల్ రద్దు చేయాలని కేసు చివరి దశకు చేరుకుందని వాదించడంతో సిబిఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న కోర్టు గంగిరెడ్డి బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

### వారం - వర్జ్యం

**28-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
అష్టమి మ.02-45; పుష్యమి ఉ.09-00
వర్జ్యం రా.11-11 ల 12-57
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

# పరీక్షల షెడ్యూల్ విడుదల

≫24న సెకండ్ లాంగ్వేజ్,25న ఇంగ్లీష్,26న మ్యాథ్స్-ఏ,బోటనీ,సివిక్స్,27న మ్యాథ్స్-బీ, జువాలజీ, హిస్టరీ,29న ఫిజిక్స్,ఎకనామిక్స్,30న కెమిస్ట్రీ,కామర్స్,సోషయాలజీ, ఫైన్‌ఆర్ట్స్,మ్యూజిక్,31న పబ్లిక్ అడిమినిస్ట్రేషన్, బ్రిడ్జికోర్సు,బైపీసీ విద్యార్థులకు మ్యాథ్స్,లాజిక్ పేపరుల్లో పరీక్షలు నిర్వహిస్తారు. జూన్1న మోడర్న్ లాంగ్వేజ్, జాగ్రఫీ పేపర్లుకు పరీక్షలు జరుగుతాయి.ఇంటర్ పరీక్షా ఫలితాలు బుధవారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేసారు. ఈ ఫలితాల్లో ఉత్తీర్ణులు కాని వారికి విద్యాసంవత్సరం వృధా కాకుండా వెంటనే సప్లిమెంటరీని నిర్వహిస్తుంది.ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన సెకండ్ ఇంటర్ విద్యార్థులు డిగ్రీ తత్సమానకోర్సుల్లో చేరడానికి,ప్రవేశ పరీక్షలు రాయడానికి వీలు చిక్కుతుంది.ఇక వెలువడిన ఫలితాలకు సంబందించి రీ కౌంటింగ్, రీవేరిఫికేషన్ల కోసం దరఖాస్తు గడువు తేదిని మే 6వ తేదిగా నిర్ణయించారు.

### వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ఉద్యోగులకు శుభ యోగం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. కంటి సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి.

**సింహం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**కన్య:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలించే సూచనలు అధికం. భోజన సౌఖ్యం.

**ధనుస్సు:** సామాన్యంగా బాగుంటుంది. శారీరక శ్రమ అధికం.

**మకరం:** మానసిక అలసటకు లోనవుతారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. చర్చలు వాయిదా.

**మీనం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. రుణాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రమంతటా ఏసిబి దాడులు

≫ మేడికొండూర తహసీల్దార్ గుజ్జర్లపూడి కరుణకుమార్ ఏసీబీకి పట్టుబడ్డారు.ఆయన కారులో తగిన ఆధారాలు లేకుండా 1.04లక్షలు దొరికాయి.వీటికి సంబంధించిన వివరాలు కరుణకుమార్ చెప్పలేకపోవడంతో ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసింది.విజయనగరం జిల్లా తెర్లాం మండలం హౌసింగ్ ఏఈ మత్సవెంకటేశ్వరరావుపైన ఏసీబీ కేసు నమోదు చేసింది.జగనన్న ఇల్లుకు సంబంధించి బిల్లు చెల్లించేందుకు మత్సవెంకటేశ్వరరావు కాలమరాజు పేట గ్రామానికి చెందిన ఇప్పలి రామకృష్ణ దగ్గర రూ.20వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు.కడప జిల్లా బద్వేలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంప ఏసీబీ నిర్వహించిన దాడుల్లో రూ.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.కార్యాలయంలో అనధికారికంగా పనిచేస్తున్న ఉమామహేశ్వరయ్య,ఓబులయ్య, దిలీప్ అనధికారికంగా పనిచేస్తున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.వారి నుంచి పలు పత్రాలు,నగదు స్వాధీనం చేసుకున్నారు.కార్యాలయంలో ఉన్న ప్రైవేటు వ్యక్తి నుంచి రూ.5లక్షలను స్వాధీనం చేసుకున్నారు.పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రూ.50వేలు స్వాధీనం చేసుకున్నారు.అనంతపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ మహబూబ్ ఆలీ మేనల్లుడు, డ్రైవరుగా పనిచేస్తున్న ఇస్మాయిల్ నుంచి లెక్కల్లో లేని రూ.2.27లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.తునిలో ఎస్‌ఆర్వోలో దస్తావేజు లేఖరి దగ్గర లెక్కకురాని రూ.20వేలుతో పాటు మరో రూ.20వేలు స్వాధీనం చేసుకున్నారు. జలమూర్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్,జూనియర్,సీనియర్ అసిస్టెంట్లు దగ్గర రూ.27500లు స్వాధీనం చేసుకున్నారు.కడప జిల్లా బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం (ఎస్‌ఆర్వో), తిరుపతి రూరల్ ఎస్‌ఆర్వో, అనంతపుకం రూరల్ ఎస్‌ఆర్వో,విశాఖ జగదాంబ సెంటర్లోని ఎస్‌ఆర్వో, కాకినాడ జిల్లా తుని ఎస్‌ఆర్వో, ఏలూరు జిల్లా నర్సాపురం ఎస్‌ఆర్వో,నెల్లూరు జిల్లా కందుకూరు ఎస్‌ఆర్వో కార్యాలయాల్లో ఎసిబి తనిఖీలు నిర్వహించింది. 30మ ందికిపైగా అధికారులు బృందాలుగా ఏర్పడి ఈ దాడులను నిర్వహించారు.ఈ దాడుల్లో పట్టుబడిన వారిపై పీసీ యాక్ట్ సెక్షన్ 7 కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 264681
2nd Prize Rs.7000/- 12130
3rd Prize Rs.3500/-
01656 01780 26871 28233 38278
47126 50215 50261 59773 86443
4th Prize Rs.200/-
0176 0352 3505 6729 7192 7656 7761
7972 8034 8290
5th Prize Rs.100/-
1413 2966 3521 3803 6572 6625 6642
6872 9378 9851
6th Prize Rs.50/-
0006 1476 3082 4354 6282 7921 9077
0315 1488 3133 4372 6372 8007 9167
0326 1507 3456 4390 6377 8029 9440
0447 1521 3533 4533 6464 8209 9460
0583 1567 3675 4563 6568 8255 9480
0649 1591 3767 5152 6643 8337 9586
0788 1613 3895 5445 6722 8683 9648
0790 1688 3979 5672 6839 8735 9715
0812 2046 3996 5726 6907 8752 9813
0828 2073 4040 5739 6996 8785 9929
0845 2174 4079 5870 7047 8844
0871 2416 4122 5877 7167 8901
1030 2688 4136 5958 7351 8905
1235 2706 4148 6047 7497 8909
1417 3067 4323 6099 7868 9043

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 128624
2nd Prize Rs.7000/- 94457
3rd Prize Rs.3500/-
01870 08700 20451 26451 32582
34410 50672 55230 58610 93929
4th Prize Rs.200/-
1201 2080 3666 4858 5160 5832 6002
7525 8047 8656
5th Prize Rs.100/-
0931 1548 2500 2833 3228 3942 6333
7011 7465 7855
6th Prize Rs.50/-
0140 0981 2246 4195 5982 7364 9194
0192 1065 2441 4274 6088 7466 9249
0206 1069 2630 4376 6130 7535 9362
0240 1073 2777 4693 6357 7559 9407
0377 1158 3205 4697 6429 7628 9494
0397 1207 3218 4712 6531 7697 9634
0411 1457 3283 4733 6787 7702 9648
0472 1552 3304 4757 7151 7775 9719
0493 1840 3370 4912 7187 7794 9727
0525 1901 3591 5207 7208 7864 9865
0807 1956 3623 5293 7224 8104
0819 1974 3625 5457 7252 8524
0884 2140 3851 5467 7275 8577
0903 2179 3856 5666 7288 8951
0979 2207 3863 5889 7332 8957

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:27/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 842859
2nd Prize Rs.7000/- 11814
3rd Prize Rs.3500/-
09374 09564 24590 41602 58568
70317 71525 80950 90405 93555
4th Prize Rs.200/-
0021 0501 1315 2645 3841 3976 5888
6692 8637 9764
5th Prize Rs.100/-
1349 2295 2913 4648 5410 7092 7188
7820 8564 8733
6th Prize Rs.50/-
0111 1400 3120 4158 6007 7120 8950
0133 1490 3187 4168 6086 7181 8954
0307 1501 3329 4192 6097 7206 9016
0364 1639 3359 4267 6098 7306 9168
0422 1819 3468 4700 6153 7343 9192
0544 1908 3486 4968 6193 7566 9334
0556 1936 3731 5342 6216 7602 9394
0580 1985 3741 5365 6530 7891 9525
0728 2320 3784 5604 6658 7929 9579
0813 2469 3913 5633 6668 7931 9956
0889 2577 3947 5659 6765 8080
1100 2753 3959 5692 6831 8105
1149 2847 4073 5732 6950 8377
1210 2938 4123 5891 7108 8805
1306 2997 4136 5919 7113 8841

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 157198
2nd Prize Rs.7000/- 86503
3rd Prize Rs.3500/-
15482 27590 34582 58775 59888
61069 73805 79785 80348 86355
4th Prize Rs.200/-
1053 1083 2179 2570 3427 4089 4192
6575 6861 6946
5th Prize Rs.100/-
0581 1386 4306 4368 5155 7176 7656
7993 8809 8810
6th Prize Rs.50/-
0224 1572 3436 4720 6704 8108 9240
0230 1574 3543 4942 6785 8340 9261
0244 1605 3777 5083 6859 8561 9388
0275 1623 3797 5196 7213 8571 9445
0284 1671 3926 5248 7271 8622 9565
0511 1878 3981 5265 7292 8688 9616
0515 1965 4202 5310 7319 8741 9657
0544 2193 4203 5517 7347 8771 9716
0797 2204 4251 5609 7524 8772 9721
1256 2404 4257 5712 7539 8777 9846
1285 2408 4324 5871 7631 8847
1288 2473 4386 5992 7649 8938
1336 3177 4552 6028 7676 9004
1400 3197 4644 6635 7717 9212
1416 3369 4697 6679 7867 9215

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 318245
2nd Prize Rs.7000/- 97187
3rd Prize Rs.3500/-
19106 34347 40154 61126 62970
65884 67998 83359 89533 94431
4th Prize Rs.200/-
0066 1489 3387 4384 4613 5935 6559
7090 8000 8500
5th Prize Rs.100/-
0578 0602 0821 0881 1685 1805 2243
2717 6001 9869
6th Prize Rs.50/-
0144 1361 2659 4048 5532 7025 8701
0245 1491 2663 4316 5621 7080 8924
0276 1496 2788 4356 5922 7120 8939
0304 1607 2795 4469 5936 7408 9094
0361 1621 2999 4495 5951 7726 9097
0362 1787 3059 4586 6187 7918 9188
0366 1854 3190 4696 6313 8020 9414
0457 1858 3245 4765 6322 8044 9434
0565 1864 3333 5007 6438 8082 9696
0611 1950 3380 5024 6587 8477 9749
0804 2067 3557 5111 6637 8538
0951 2185 3573 5136 6644 8614
1088 2425 3586 5263 6685 8631
1222 2463 3726 5316 6879 8667
1263 2590 3926 5444 6977 8677

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 622573
2nd Prize Rs.7000/- 19265
3rd Prize Rs.3500/-
03516 12975 14974 15557 35506
37278 56356 69884 89584 97269
4th Prize Rs.200/-
1695 1713 2292 2531 3503 5049 5936
6050 7107 7386
5th Prize Rs.100/-
1405 2450 2574 3144 3725 4854 6439
6902 9220 9908
6th Prize Rs.50/-
0046 1398 3377 4392 5455 6655 8736
0051 1454 3425 4417 5493 6735 8796
0224 1559 3443 4475 5538 6916 8806
0403 1589 3468 4645 5597 6929 8902
0614 1678 3571 4659 5657 7084 9157
0672 1958 3593 4667 5777 7143 9448
0734 2266 3823 4673 5778 7229 9499
0814 2334 3873 4701 5791 7469 9870
0835 2463 3935 4871 5828 7557 9968
0944 2525 4025 4977 5919 7924 9971
1031 2662 4101 5010 5932 7991
1137 2804 4116 5186 6097 8141
1188 2809 4132 5232 6239 8541
1278 2961 4238 5296 6542 8682
1313 3306 4257 5328 6543 8686

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 521543
2nd Prize Rs.7000/- 20487
3rd Prize Rs.3500/-
02144 26001 36108 36303 44774
58295 76233 93603 93651 98046
4th Prize Rs.200/-
0059 0664 1283 1559 2156 4801 7024
7118 7457 9722
5th Prize Rs.100/-
1519 1653 1668 3158 3424 3847 4007
4793 5161 6202
6th Prize Rs.50/-
0388 1901 3189 4331 5760 7257 8309
0444 2002 3204 4493 6181 7262 8713
0516 2056 3223 4497 6213 7537 9064
0740 2201 3240 4521 6236 7585 9254
1006 2526 3401 4624 6394 7610 9398
1016 2752 3489 4696 6439 7613 9696
1055 2770 3551 4732 6467 7709 9719
1230 2883 3555 4799 6502 7743 9877
1509 2970 3615 4918 6544 7872 9966
1646 3011 3846 4950 6640 7995 9969
1650 3035 4080 4991 6668 8018
1811 3059 4137 5099 6741 8036
1820 3079 4145 5295 6777 8045
1827 3109 4247 5543 6824 8178
1835 3113 4293 5620 6979 8247

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 844278
2nd Prize Rs.7000/- 41593
3rd Prize Rs.3500/-
06301 09333 27209 31551 38650
45273 45977 56079 57837 88142
4th Prize Rs.200/-
0254 0795 1539 2016 3219 3538 4407
5579 7371 7735
5th Prize Rs.100/-
0812 1577 3225 4574 5110 5213 5377
5790 6481 9112
6th Prize Rs.50/-
0041 1681 3684 5204 6416 7525 8995
0100 1903 3702 5216 6515 7577 9017
0620 1908 3710 5293 6564 7698 9107
0628 1960 3876 5353 6588 7886 9413
0699 2566 3997 5360 6624 7891 9605
0899 2603 4135 5539 6704 7922 9667
0967 2722 4163 5612 6785 7946 9683
1063 2742 4487 5686 6892 7952 9945
1127 2851 4592 5821 7069 8053 9989
1234 3186 4877 5951 7156 8305 9991
1283 3223 4967 5982 7252 8507
1328 3243 5049 5993 7393 8787
1341 3374 5156 6037 7420 8859
1470 3453 5167 6308 7462 8873
1597 3621 5179 6343 7521 8881

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 228326
2nd Prize Rs.7000/- 48702
3rd Prize Rs.3500/-
27735 31922 32381 35543 45028
53272 55359 78962 83104 86308
4th Prize Rs.200/-
0844 1805 2231 3496 4574 6820 7165
8804 9165 9967
5th Prize Rs.100/-
2337 3226 3252 4969 5299 6388 9074
9140 9327 9519
6th Prize Rs.50/-
0091 2069 3587 4622 6428 7836 9190
0187 2454 3592 4712 6525 7854 9214
0208 2779 3835 4755 7002 7912 9273
0382 3034 3860 4797 7208 8162 9583
0655 3078 3869 4856 7213 8226 9629
0681 3103 4041 5343 7219 8231 9765
0838 3125 4097 5409 7243 8263 9805
0943 3130 4128 5613 7383 8540 9923
0980 3145 4165 5693 7475 8626 9925
1010 3147 4200 5744 7480 8790 9987
1064 3286 4201 5752 7503 8996
1105 3341 4218 5792 7579 9089
1423 3419 4277 6191 7604 9120
1519 3436 4399 6201 7707 9169
1679 3542 4433 6368 7784 9187

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 146187
2nd Prize Rs.7000/- 56743
3rd Prize Rs.3500/-
13048 14265 26881 37498 53660
80512 80818 86413 90244 93119
4th Prize Rs.200/-
0057 3120 3965 4141 7680 8856 9132
9230 9641 9897
5th Prize Rs.100/-
0004 1397 4267 4697 5113 6021 6171
7478 8445 8742
6th Prize Rs.50/-
0151 1840 2913 4699 5945 7407 8817
0211 1909 3036 4701 5960 7503 8845
0212 2027 3293 4725 5993 7629 8891
0272 2199 3367 4889 6087 7707 8939
0368 2240 3467 4996 6116 7740 8940
0445 2406 3500 5034 6259 7765 9168
0501 2446 3658 5044 6326 7804 9586
0554 2653 3729 5175 6370 7842 9610
0687 2714 3816 5365 6845 7869 9617
0935 2727 3938 5515 6847 8003 9760
0969 2759 4027 5554 6849 8187
1241 2806 4182 5658 6984 8462
1410 2821 4386 5724 7061 8498
1439 2883 4412 5730 7182 8565
1760 2897 4637 5788 7225 8683

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 913343
2nd Prize Rs.7000/- 92120
3rd Prize Rs.3500/-
13968 24149 24834 35648 46512
57345 57875 79154 81247 92412
4th Prize Rs.200/-
0065 1173 1269 3705 4392 6124 7644
7861 7992 8233
5th Prize Rs.100/-
2815 3154 3656 4009 4440 6322 7758
8096 8419 8712
6th Prize Rs.50/-
0142 1348 2556 4048 5196 7017 8685
0177 1587 2598 4416 5335 7227 8924
0294 1683 2768 4423 5375 7272 9159
0295 1696 2827 4579 5412 7350 9305
0648 1720 2881 4584 5701 7483 9368
0722 1828 2910 4646 5774 7597 9610
0728 1944 2932 4672 5855 7627 9627
0812 2042 3301 4685 6072 7940 9643
0888 2279 3467 4813 6110 8052 9688
0893 2361 3514 4874 6164 8291 9920
0968 2401 3597 5033 6256 8381
1138 2415 3623 5050 6388 8527
1208 2427 3748 5079 6603 8534
1330 2435 3808 5134 6606 8585
1347 2526 3862 5148 6812 8637

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 434956
2nd Prize Rs.7000/- 34849
3rd Prize Rs.3500/-
12156 23756 34444 45889 56444
67420 78217 78631 89834 91819
4th Prize Rs.200/-
0058 2334 5173 5510 5696 6321 6349
7538 8866 9738
5th Prize Rs.100/-
0439 2568 2891 3260 4205 4218 4567
6799 7382 9414
6th Prize Rs.50/-
0193 1125 2262 3321 4685 5862 7717
0205 1154 2283 3327 4812 6017 7929
0468 1238 2307 3346 4970 6311 7967
0469 1488 2387 3408 5016 6331 8071
0496 1557 2421 3432 5055 6373 8106
0538 1585 2437 3566 5117 6388 8484
0605 1645 2537 3834 5252 6470 8518
0721 1665 2562 3946 5284 6661 8809
0785 1752 2578 4010 5383 6733 9386
0811 1765 2615 4071 5394 7097 9747
0874 1842 2743 4198 5522 7274
0931 1872 2884 4471 5576 7377
0941 1919 3093 4587 5666 7448
1074 1955 3176 4645 5845 7542
1101 2148 3194 4649 5856 7672

# సులభ్ కార్మికులకు డెడ్‌లైన్!



## ఓ వైపు భక్తుల తాకిడి...మరోవైపు పారిశుద్ధ్యం టెన్షన్

## విధుల్లో చేరితే సమస్యలు పరిష్కరిస్తామంటున్న టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలపుణ్యక్షేత్రంలో భక్తులకు ఇబ్బంది కలిగించేలా పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు ముందస్తు నోటీసు లేకుండా సమ్మెకు దిగడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారించింది. ఇప్పటికే 500మందికి పైగా శ్రీలక్ష్మీ శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌కు చెందిన కార్మికులను తిరుమలకు రప్పించి పారిశుధ్య నిర్వహణ చేయిస్తోంది. ఇదే సమయంలో ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా సులభ్ కార్మికులు తీసుకున్న నిర్ణయంపై టిటిడి యాజమాన్యంకూడా తీవ్రంగానే పరిగణిస్తోంది. దాదాపు పాతికేళ్లకుపైగా టిటిడి ఆరోగ్యవిభాగం, అన్నప్రసాదం, అధికారుల కార్యాలయాల్లో సేవలందిస్తున్న 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులు తమ డిమాండ్ల సాధనకోసం నిరవధిక సమ్మెకు దిగి ఐదురోజులు కావస్తోంది. అయితే ఇప్పటికీ మించిపోయింది ఏమీ లేదని, కాంట్రాక్టు కార్మికులు అందరూ విధులకు హాజరైతే, ఆ తరువాత సమస్యలను పరిష్కరిస్తామని తాజాగా గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. అయితే ఛైర్మన్ పిలుపుపై సులభ్ కార్మికుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది శుక్రవారం ఉదయం 10గంటలవరకు స్పష్టత రానివిషయం. కార్మికుల బెదిరింపులను ధార్మిక సంస్థ టిటిడి లెక్కచేయదనే విషయాన్ని గుర్తించాలన్నారు. తిరుమలలో పరిశుభ్రతపై, స్వచ్ఛతపై టిటిడి రాజీలేని ధోరణితో నిర్ణయాలు తీసుకునే దిశగా అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకుల సేవలు అందుకునేలా ఇప్పటికే ఓ నిర్ణయానికివచ్చారు. స్వచ్ఛందంగా తిరుమల పరిశుభ్రతకు ముందుకువచ్చి ప్రత్యామ్నాయంగా తమవంతు ఇతోధిక సేవలందించేదుకు సిద్ధమవుతున్నారు. ప్రపంచంలోనే తిరుమలపుణ్యక్షేత్రంలో ఉన్నంత స్వచ్ఛత,పరిశుభ్రత మరెక్కడా లేదనే విషయాన్ని స్వయంగా కేంద్ర బృందం కూడా పరిశీలనలో వెల్లడించింది. స్వచ్ఛతిరుమల అంశంపై అవార్డు కూడా దక్కింది. లక్షమందికిపైగా రోజూవారీగా దేవదేవుని నుంచి ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్నారు. విపరీతంగా భక్తుల తాకిడివున్నా ఎక్కడాకూడా పారిశుధ్యం నిర్వహణలో, సేవలందించడంలో వెనుకంజలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వేసవిసెలవులు మొదలవడంతో భక్తులతాకిడి మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. తిరుమలలో అన్ని విభాగాల్లో, కొండంతా పరిశుభ్రంగా ఉంచడంలో, బహిరంగ మరుగుదొడ్ల శుభ్రతలో సులభ్ కార్మికుల సేవలు కీలకం. ఇప్పుడు ఏకంగా 3వేల మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు దిగడంతో పారిశుధ్యం నిర్వహణలో విఫలం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడంతో కొంతవరకు సమస్య లేదు. తిరుమల ముందుజాగ్రత్తగా ఉన్నందున శుభ్రంగానే కనిపిస్తోంది. 24గంటలూ నాలుగు షిఫ్టుల్లో అదనపు సిబ్బంది విధులు నిర్వహిస్తూ డటంతో పడినచెత్తపడినట్లు తొలగించేస్తున్నారు. తిరుమల పారిశుధ్యం విషయంలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్‌ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, హెల్త్ డాక్టర్ తలారి రవి పర్యవేక్షిస్తున్నారు. అంతేగాక తిరుమల పరిశుభ్రత విషయంలో రాజీలేకుండా సేవలందించేందుకు జిల్లా యంత్రాంగం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ డి.హరిత, టిటిడి అధికారులు, ఉద్యోగులు,మీడియాతో ఇఒ ధర్మారెడ్డి సమాలోచనచేశారు. రానున్న 25 రోజుల వరకు తిరుమలలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పారిశుధ్య విధుల నిర్వహణకు శ్రమదానం కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలనిపిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలకసంస్థ నుంచి కూడా పారిశుధ్య సిబ్బందిని, పంచాయతీల సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు సిద్ధమయ్యారు. తిరుమలలో భక్తుల సంచారం అధికంగా ఉండే సివిఎస్ఓ, యాత్రికుల వసతి సముదాయాలు, ఆలయం పరిసరాలు, అన్నదానమండపం, మాఢవీధులు, వైకుంఠం క్యూ కాంప్లెక్సులు, లడ్డూ వితరణశాలల వద్ద అదనపు డిప్యూటేషన్ సిబ్బంది సేవలను వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించారు.



భగీరథ మహర్షి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

## భగీరథ మహర్షికి నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆయనకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఘన నివాళిని అర్పించారు. తన మజిలీ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదికపై ఏర్పాటు చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి సిఎం జగన్ పూలమాలలను వేసారు. పుష్పాలతో అంజలిఘటించారు. దివి నుంచి భువికి గంగమ్మను తీసుకుని వచ్చిన ఘనత భగీరథునిద న్నారు. ఆయన అందరికి ఆదర్శనీయుడన్నారు. దివి నుంచి గంగను భూమిపైకి తీసుకుని రావడానికి ఆయన కఠోర తపస్సు చేసారన్నారు. అసాధ్యమన్న దానిని సుసాధ్యం చేసారన్నారు. ఎవ్వరైన ఇది జరుగదు అన్నదానిని కార్యచరణకు తీసుకుని వస్తే వారిని భగీరథ ప్రయత్నం చేసాడన్నారు. మనం మంచి చేయాలనే లక్ష్యంతో, సంకల్పంతో చేసే ప్రతిపని సఫలమవుతుందన్నారు. మంచి కోసం పోరాటం చేయాల్సివస్తే మొక్కవోని దీక్షతో అడుగులు ముందుకు వేయాలన్నారు. భగీరథుడు తన సంకల్పసిద్ధి కోసం వెనుకంజవేయకుండా కఠోరమైన దీక్షను కొనసాగించారన్నారు. ఎట్టకేలకు ఆ పరమేశ్వరున్ని కటాక్షాన్ని పొంది గంగను భువికి తీసుకుని వచ్చారన్నారు. భారతీయ పౌరాణిక, ఇతిహాసాల్లో భగీరథుని పాత్ర అద్భుతంగా వర్ణించబడిందన్నారు. మహనీయులు, పురాణ పురుషులను స్మరించుకోవడం అత్యుత్తమం, అవశ్యకమన్నారు. భగీరథుని చరిత్ర స్ఫూర్తిదాయకమైందన్నారు. ఇకపై రాష్ట్రమంతటా భగీరథ మహర్షి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమాచార మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఎపి సగర, ఉప్పర సంక్షేమాభివృద్ధి సంస్థ ఛైర్మన్ జి.రమణమ్మ, గిద్దలూరు వైఎస్సార్సీ పరిశీలకుడు బంగారు శ్రీనయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుధ్యం నిర్వహణకు వలంటీర్‌గా రండి

### టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** సులభ్ పారిశుధ్యకార్మికుల సమ్మెతో తిరుమలలో నివాస గృహాలుండే బాలాజీనగర్, ఆర్‌బి సెంటర్ల ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణకు స్థానికులు, సిబ్బంది,వ్యాపారులు వాలంటీర్లుగా ముందుకు రావాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం పిలుపునిచ్చారు. డివిజన్లుగా విభజించుకుని అన్ని ప్రాంతాల్లో, గృహాల ముందు, వీధుల్లో, వ్యాపార సముదాయాల వద్ద తడి,పొడి చెత్తను వేరుచేసి చెత్తలారీకి అందించాలన్నారు. సులభ్ కార్మికుల సమ్మెతో పారిశుధ్యం నిర్వహణ పర్యవేక్షిస్తున్న జెఇఒ వీరబ్రహ్మం గురువారం మధ్యాహ్నం బాలాజీ నగర్‌వాసులతో సమావేశమయ్యారు. అందరూ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా పారిశుధ్యం నిర్వహించుకోవాలన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం మనపైవచ్చిందని, హాకర్లు, దుకాణాదారులు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, హోటళ్ల యాజమాన్యం పారిశుధ్యం నిర్వహణ చేసుకోవాలన్నారు.

## చదువుల రేడుకు షోడశాభిషేకాలు: భక్తుల సంబరాలు



### గురుదక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేషపూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ వి కె సాగర్‌బాబు,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

## రూ.50కోట్ల వ్యయంతో కేన్సర్ రోగులకు

# లీనియర్ యాక్సిలరేటర్

### ఎన్‌బిఒఇఎంఎస్ ఇడి డాక్టర్ మిను బాజ్‌పాయ్



**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** భారత దేశం మొత్తం మీద వైద్యరంగంలో అమలవుతున్న కార్యక్ర మాల అమలును పర్యవేక్షించేందుకు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ మరింత కృషిచేస్తుందని, క్యాన్సర్ రోగులకోసం వినియోగించే లీనియర్ యాక్సిలరేటర్ 50కోట్ల రూపాయలు వ్యయం అవుతుందన్నారు. మనదేశంలో ఇలాంటివి కొన్ని వందల సంఖ్యలో అవసరమవుతాయని అన్నారు. ఇంతటి ఖరీదైన వైద్యపరికరాలను ఉత్పత్తి చేసేందుకు మన వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిను బాజ్‌పాయ్ గురువారం మధ్యాహ్నం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎస్వీసి హెచ్‌సికి చెందిన డాక్టర్ గణపతి, బర్డ్ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణు గోపాల్‌తో కలసి తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్,బర్డ్, పద్మావతిచిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మిను బాజ్‌పాయ్ మాట్లాడుతూ తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలోని స్విమ్స్,బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రుల్లో ప్రపంచస్థాయి వైద్యప్రమాణాలు పాటిస్తున్నారని ప్రశంసించారు. టిటిడి ఆస్పత్రుల్లో నిరుపేదలకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు, గుండె శస్త్రచికిత్సలు, మోకీలు, తుంటిమార్పిడి, అత్యంత సంక్లిష్టమైన వెన్నుపూస ఆపరేషన్లు, గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు చేయడం హర్షణీయమన్నారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, బర్డ్‌ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్యసౌకర్యాలు, స్పెషలిస్టు డాక్టర్లు ఉన్నారన్నారు. దేశం నలుమూలలనుంచేగాక ఇతర దేశాలనుంచికూడా గుండెకు సంబంధించి బాధపడుతున్న చిన్నపిల్లలతో తల్లిదండ్రులు ఇక్కడకు చికిత్స కోసం వస్తుండటం గొప్పవిషయమన్నారు.

## వరదరాజస్వామి ఆలయానికి మహర్దశ



వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్న త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి

### ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగాఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి హాజరయ్యారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పురాతన ఆలయాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మహర్దశ కల్పిస్తున్నారు. గత మార్చి 1న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత రాజుల కాలంలోనిర్మించిన ఆలయాలు శిధిలావస్థకు చేరుకోవటంతో జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఒకే ఒక వైష్ణవ దివ్యక్షేత్రమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో పలుమరమ్మత్తులు చేపట్టుటకు నిర్ణయించారు. అయితే దేవాదాయశాఖ స్థపతి సూచనలతో ఆలయ నిర్మాణం శిధిలమైందని గోడలు కాలం చెల్లాయని కాబట్టి కొత్త ఆలయం నిర్మించక తప్పదని సూచించారు. ఈ మేరకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన ఆలయాధికారులతో చర్చించిన తరువాత సుమారు రూ.6కోట్లతో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

శ్రీకాళహస్తి నడిబొడ్డులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు సుమూహూర్తంగా గురువారం నిర్ణయించారు. ఈ భూమి పూజా కార్యక్రమాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్ స్వామి హాజరయ్యారు. ఆలయఅర్చకులు శ్రీనివాస శర్మ, వేదపండితులు బాలసుబ్రమణ్యంల పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు రూపొందించారు. మొదట ఉత్సవర్లకు ప్రత్యేంగా అలంకరించారు. ఎదురుగా హోమగుండంను ఏర్పాటు చేసారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ సంకల్పం చేసారు. స్వామి అమ్మవార్లకు పూజలు జరిపారు. హారతులిచ్చారు. తరువాత వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ప్రత్యేకంగా ఆహ్వానించిన వేదపండితులు హోమాలు జరిపారు. తరువాత పూర్ణాహుతి అందించారు.

వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తుల నుద్దేశించి మాట్లాడుతూ సృష్టిలో ప్రతి వస్తువుకు,ప్రతి జీవికి ఏదో ఒక దశలో నిర్వీర్య స్థితి ఉంటుందన్నారు. అలాగే వరదరాజస్వామి ఆలయానికి కాలం చెల్లిందన్నారు. ఇక్కడదేవస్థానం ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు శ్రీకాళహస్తీశ్వరుడు పాలకమండలి ఛైర్మెన్‌గా అవకాశం కల్పించారని తాము ఎంతకాలం పదవి అనుభవించామన్నది ముఖ్యంకాదని తమ హయాంలో ధార్మిక సేవలు ఎంత వరకు అందించామన్నది ముఖ్యమన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో చారిత్రత్మక పురాణ ప్రసిద్ది చెందిన ఆలయాలున్నాయని వాటి బాగోగులను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు.

## బాలాజీ ఆరోగ్య వరప్రసాదినికి రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, ఏప్రిల్ 27ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పథకాలలో పేదవారికి వైద్యసేవలందించేందుకు వీలుగా బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి గురువారం ఓ దాత 10లక్షల వెయ్యి రూపాయలు డిడిలను విరాళంగా అందించారు. ఒడిశాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ విరాళాలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలకు అందజేశారు.

## దేశ భద్రత విషయంలో జోక్యం చేసుకోం!

### తిరుమలలో హెలికాప్టర్ల చక్కర్లపై ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ భద్రత,పవిత్రత కాపాడే విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం కఠినంగా వ్యవహరిస్తుందని, ఇదే సమయంలో దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో జోక్యం చేసుకోలేమని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. తిరుమల క్షేత్రం నోఫ్లయింగ్ జోన్ పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనలు అతిక్రమించి రెండురోజుల క్రిందట మూడు హెలికాప్టర్లు కొండపై ఎగరడంతో సర్వత్రా ఆందోళనకలిగింది. ఒక్కసారిగా మూడు హెలికాప్టర్లు శేషాచలంకొండలపై దేవదేవుని ఆలయానికి సమీపంలో చక్కర్లుకొట్టడం జరిగింది. ఈ విషయంపై గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మీడియాప్రతినిధులు వివరణ కోరారు. ఈ విషయంపై ఆయన సానుకూల ధోరణితోనే స్పందించారు. తిరుమలలో రెండురోజుల క్రిందట సాయంత్రం మూడు హెలికాప్టర్లు ఎగరడంపై వివరణఇస్తూ ఆ హెలికాప్టర్లు (ఆర్మీ) మిలిటరీకి చెందినవని తేలిందన్నారు. దేశభద్రతకు సంబంధించిన అంశంలో టిటిడి జోక్యంచేసుకోదని, పాలకమండలి కూడా దీనిపై స్పందించదన్నారు.

నోఫ్లయింగ్ జోన్ అమలులో ఉందని, తిరుమల గగన తలంపై విమానాలు, హెలికాప్టర్లు ఎగరడం నిషేధం ఉందన్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలు, దేశభద్రతకు సంబంధించి నేవీ,ఆర్మీ విభాగం వెళ్ళినపుడు స్పష్టత వస్తుందన్నారు. అంతేగానీ దీన్ని రాద్ధాంతంచేయడం, అపోహాలు సృష్టించడం మంచిదికాదన్నారు.

## రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్య



బాలక తరుణ్ (ఫైల్)

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని అవమానభారంతో తనువే చాలించాలనుకున్నాడు ఓ విద్యార్థి. ఏకంగా రైలు బండికి ఎదురెల్లి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం ఉదయం టెక్కలిలో జరిగింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామానికి చెందిన బాలక తరుణ్ (17) అనే విద్యార్థి టెక్కలిలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఇంటర్‌ఫలితాలు వెలువడడంతో తరుణ్ అన్ని సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యాడు. ఈ అవమాన భారం తట్టుకోలేక గురువారం టెక్కలిలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్‌పై గురువారం ఉదయం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్థాపానికిగురై తరుణ్ ఆత్మహత్యకు పాల్పడినట్టు స్పష్టమవుతుంది. తల్లిదండ్రులు బాలక కృష్ణారావు, దమయంతి చెన్నైలో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరి పెద్ద కుమారుడు విశాఖపట్నంలో ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందరితో కలిసిమెలిసి తిరిగే తరుణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు అన్న వార్త తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## సకల సౌకర్యాలతో సమీకృత ఆర్థిక భవనం నిర్మాణం



ఏలూరులో నిర్మించిన సమీకృత ఆర్థిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

### ఏలూరులో రూ.10 కోట్లతో నిర్మించిన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి బుగ్గన

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆహ్లాదకర వాతావరణంలో చాలా అనుకూలమైన పని వాతావరణం కల్పిస్తూ సుమారు రూ.10 కోట్లతో సమీకృత ఆర్థిక భవనాన్ని అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రూ.10 కోట్లతో నిర్మించి అన్ని వసతులు కల్పించి జిల్లా సమీకృత ఆర్థిక భవనాన్ని గురువారం రాష్ట్ర మంత్రి రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణ, ఖజానా డైరెక్టర్ కెవి.మోహనరావు, డైరెక్టర్ ఆఫ్ వర్క్ అకౌంట్స్ సిహెచ్‌కె.మల్లేశ్వరరావు, ఏపిసిఎఫ్‌ఎస్‌ఎస్ సిఇఒ బి.సునీల్ కుమార్ రెడ్డి, ఎపిజిఎల్ఐ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరావు, స్టేట్ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి సి.దీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఆర్కిటెక్ ప్రమాణాలతో వివిధ శాఖల భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కిటెక్చరల్ బోర్డు (ఏపిఎస్‌బి)ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఆయా ప్రభుత్వ భవనాలు వినియోగం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్మాణాత్మక పద్దతి ప్రకారం డిజైన్ రూపొందించి నిర్మించడం జరుగుతుందన్నారు.

గత కట్టడాలకు ప్రస్తుత కట్టడాలకు ఎంతో వ్యత్యాసం కనబడుతుందన్నారు. ఏసిలపై పూర్తిగా ఆధార పడకుండా తాజా గాలి, వెలుతురు వచ్చేలా భవన నిర్మాణాలు వుంటాయన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఈ పద్దతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. గతంలో ఇంత సూక్ష్మంగా ఆలోచించే పరిస్థితి లేదన్నారు. ఆర్‌అండ్‌బి శాఖ పరిధిలోని ఆర్కిటెక్ విభాగ పరిశోధన ప్రమాణాల మేరకు భవనాలతో పాటు అందులోని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు ఉత్తమ సేమలు అందించేందుకు వీలుగా కూర్చునే కుర్చీల నుండి ప్రతి ఒక్క ఫర్నిచర్‌ను నాణ్యతా ప్రమాణాల మేరకే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో భవనాలు నిర్మించడమే కాకుండా గత ప్రభుత్వం చేపట్టి అసంపూర్తిగా మిగిల్చిన భవనాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందులోనే ఏలూరులోని సమీకృత ఆర్థిక శాఖ భవన సముదాయమని ఆయన తెలుపుతూ సుమారు 26,500 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఈ భవనంలో వివిధ ఆర్థిక శాఖలకు సంబంధించిన విభాగాలుఇక్కడి నుండే పనిచేయబోతున్నాయని వివరించారు. ఏలూరులో గతంలో ఖజానా, ఆడిట్, బీమా, ఇలా వివిధ విభాగాలు వేర్వేరు చోట్ల నుంచి పనిచేసేవని ఇప్పుడు వాటన్నింటినీ కలెక్టరేట్ ప్రాంగణంలో ఒకే భవనంలో సమీకృతంగా ఏర్పాటు అయ్యాయని, దీని వల్ల ఆయా విభాగాలు మరింత బాగా సేవలందించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు.

## ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

### భోగాపురంలో సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**విజయనగరం (భోగాపురం), ఏప్రిల్27 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మే 3న జరిపే భోగాపురం పర్యటన సందర్భంగా అధికారులంతా తమకుఅప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించి కార్యక్రమానికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. ఎండలు తీవ్రంగా వున్నందున కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా కొరతరాకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద సభాప్రాంగణానికి సమీపంలో ఎక్కువ సంఖ్యలో తాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సభా ప్రాంగణంలోకి ప్రవేశించే ముందే ప్రతిఒక్కరికీ తాగునీరు, మజ్జిగ అందించాలని సూచించారు. జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ గురువారం భోగాపురం మండలంలో సీఎం కార్యక్రమం జరిగే ఎ.రావివలస ప్రాంతంలో పర్యటించి సభావేదిక, జి.ఎం.ఆర్.ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, హెలిపాడ్‌ల వద్ద, శంకుస్థాపన శిలాఫలకాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా బహిరంగసభకు పెద్ద ఎత్తున వాహనాల్లో వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజానీకం తరలివచ్చే అవకాశం ఉన్నందున వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బహిరంగసభ వేదికకు సమీపంలో 104 వాహనాలు, 108 అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా వుంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

## నర్సాపురం- బెంగళూరు మధ్య 8 ప్రత్యేక రైళ్లు

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడమీదుగా నర్సాపురం- బెంగళూరు మధ్య 8 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. వయా విజయవాడ మీదుగా నర్సాపురం-బెంగళూరు మధ్య ఈ రైళ్లు ఆయా నిర్దిష్ట సమయాల్లో నడుస్తాయన్నారు. నర్సాపురం- బెంగళూరు ప్రత్యేక రైలు (07153) మే 5 నుంచి 26 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.50 గంటలకు నర్సాపురంలో బయలుదేరుతుందన్నారు. మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు బెంగళూరు చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07514) మే 6 నుంచి ప్రతి శనివారం ఉదయం 10.50 గంటలకు బెంగళూరులో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 6గంటలకు నర్సాపూర్ చేరుకుంటుందన్నారు. రెండు మార్గాల్లో ఈ రైలు పాలకొల్లు, వీరవాసరం, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలర్‌పట్టాయి, బంగార్‌పేట్, కృషార్జున పురంలో ఆగుతుందని తెలిపారు.

వార్త

పనిలో మునిగిపోయిన వారికి బాధలకు సమయం ఉండదు.

-విలియం బ్లేక్

# జలవివాదాలు సృష్టించకండి!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం,ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తిచేయడం సామర్థ్యం. ఇందులో అవగాహనరాహిత్యంతో ఎక్కడ లోపం జరిగినా ఫలితాలు దారుణంగా ఉంటాయి.కీలక పదవుల్లో ఉన్నవారు కోట్లాది మందికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంలో తొందరపాటుతోనో, పొరపాటుగానో లేక కావాలనో పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటే జరిగే పరిణామాలు ఊహాకందవు. అందుకే గతంలో పాలకులు కొన్ని కీలక విషయాల్లో ఎంతో దూరదృష్టితో ఆలోచించి అనేక స్థాయిల్లో చర్చించి సమగ్ర అధ్యయనం చేసి భవిష్యత్తులో రాబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకునేవారు. ముఖ్యంగా నీటి వివాదాల విషయంలో అంతులేని జాప్యానికి అవకాశమిచ్చినా నిర్ణయాలు కొంతమేరకైనా సామరస్యంగా ఉండేలా చూసుకునేవారు.మిగతా విషయాలు ఎలావున్నా నీటి సమస్య పరిష్కరించడంలో కేంద్రపెద్దలు ఎంతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉంది. అందులో ఎలాంటి తప్పులు జరిగినా, జరిగినట్లు ఏ ప్రాంత ప్రజలు భావించినా విద్వేషాలు పెరిగిపోతాయి. వీటిని రెచ్చగొట్టడానికి ఎలాగో కొందరు ఉండనే ఉంటారు. కావేరినది జలాల విషయంలో కర్ణాటక, తమిళనాడు మధ్య జరిగిన,జరుగుతున్న వివాదాలు ప్రజల మధ్య పెరిగిన విద్వేషాలాగ్ని రగులుతూనే ఉంది. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ విభేదాలు పొడచూపే అవకాశాలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా పోలవరం డ్యామ్ ఎత్తు విషయంలోనో, ముంపు విషయంలోనో అభ్యంతరాల పరంపర కొనసాగుతూనే ఉంది. పోలవరం ఏ ముహూర్తాన ప్రారంభించారోకానీ అడ్డంకుల మీద అడ్డంకులు వస్తున్నాయి. ఇప్పటికీ అది ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి ఎగువనున్న రాష్ట్రాలు ఎప్పటికప్పుడు దానికి మోకాలొడ్డేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఏదిఏమైనా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సాగునీరు, తాగునీరు విషయంలో తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరగలేదేమోననిపిస్తున్నది. ప్రపంచంలో కనీవినీ ఎరుగని రీతిలో శ్రీరాంసాగర్ డ్యామ్ మధ్యలో బాబ్లీ ప్రాజెక్టు నిర్మించిన మరాఠీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందనే చెప్పొచ్చు. అప్పుడు ఎందరు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసినా నిర్మాణాన్ని ఆపలేకపోయారు. వాస్తవంగా చూసినా తెలుగు రాష్ట్రాల్లో చిన్న,పెద్ద కలిపి నాలుగు వందల నదులకుపైగా పొంగిపొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల్లో బీడుభూములున్నాయి. కోట్లాది మంది శ్రమజీవులున్నారు. ఇన్నేళ్లుగా బీడుభూములకు నీటిని తరలించడంలో పాలకులు సఫలంకాలేదని చెప్పక తప్పదు. ఇప్పుడు తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు మిషన్ భగీరథకూడా భూగర్భజలాలు పెరగడానికి ఎంతో ఉపయోగపడుతున్నది. గతంలో ఈ పార్టీ, ఆపార్టీ అని లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారనిపిస్తున్నది. దీనికితోడు ఆనాటి పాలకుల పక్షపాతం, అవగాహనరాహిత్యం కొందరు అధికారుల దుర్బుద్ధికారణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్నిప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది.ఇందులో ముఖ్యంగారాయలసీమ, తెలంగాణతోపాటు ఆంధ్రలోని కొన్ని ఎగువప్రాంతాలు కూడా ఉన్నాయి.ఇప్పటికీ కరవు,దుర్భిక్షం, వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఆయా ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతిపెద్ద నీటి వనరులు అయిన కృష్ణా,గోదావరి నదులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా, బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి రక్తంచిందించి పంటలను పండించేశ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యం లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి.నేటికీ యేటాలక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు కళ్లముందే సముద్రం పాలవుతున్నది. ఇంకొకపక్క వేలాది గ్రామాలు గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని మొత్తం దాదాపు నాలుగుకోట్ల ఎకరాల సాగుభూమిలో సగానికి కూడా నీరు అందించలేకపోతున్నారు. ఇందులో చాలా వ్యత్యాసాలున్నాయి. కొన్నిజిల్లాల్లో సాగుభూమిలో ఇరవై శాతానికే నీరు అందుతుంటే మరికొన్ని జిల్లాల్లో అరవై ఐదు శాతానికిపైగా నీరు అందిస్తున్నారు. దీనికితోడు ఒకనాడు వ్యవసాయరంగంలో అత్యంతప్రాధాన్యత వహించిన చిన్ననీటి కుంటలు, చెరువుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. వరదల్లో తెగిపోయిన ఈ చిన్ననీటి వనరులకు మరమ్మతులు లేక పూడ్చేవారు లేక మరికొన్ని సాగు కోసమో, లేక ఇళ్ల పట్టాలకోసమో ఆక్రమణలకుగురై వేలాది చిన్ననీటి వనరులు కన్పించకుండాపోయాయి. రాష్ట్ర చరిత్రను పరిశీలించినా చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాతవచ్చిన విజయనగరాధీశులు శ్రీకృష్ణదేవరాయుల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రపీఠం వేశారు.వర్షపు నీరును వృధాగా పోనీయకుండా భౌగోళికంగా ఒక క్రమ పద్ధతిద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న నీటికుంటలను ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగుద్వారా నీటిని మరొక కుంటలోనికి ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసుకొని చిన్న,పెద్ద చెరువులు నిర్మించారు. వర్షపునీటితోపాటు నదుల ద్వారా వస్తున్న నీటిని సముద్రంపాలు కాకుండా వినియోగంలోకి తెచ్చుకుంటే తెలుగురాష్ట్రాలను సస్యశ్యామలం చేయొచ్చు. నీటి విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. అన్నిప్రాంతాలకు న్యాయంజరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి నీటివివాదాన్ని ఎగదోయడం ఏమాత్రం న్యాయం కాదు. నీటి చిచ్చురగిలితే ఆ తర్వాత దాన్ని ఆపడం ఎవరితరం కాదు.

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

ఒక నిర్ణయం తీసుకొని అమలు జరపడం ప్రారంభించాక, బాధ్యతను గురించి పూర్తిగా విస్మరించి, ఫలితంపై నిమగ్నమవటమే నాయకుని లక్షణం.



విలియం జేమ్స్

## ప్రజావాక్కు



### అడ్డంకులు సబబు కాదు!

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత సభలకు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు అడ్డంకులు సృష్టించడం, రాళ్లు రువ్వడం తగదు. 175 అసెంబ్లీ స్థానాలకు 175 గెలుస్తామని ఢంకా బజాయించి చెబుతున్నారు. అలాగే 25 లోక్‌సభ స్థానాలు గెలుస్తామని ఒక సర్వే రిపోర్టు వదిలారు. ఇంకా అడ్డంకులు సృష్టిస్తున్నారంటే ప్రజల మద్దతు లేక నిరాశ, నిస్పృహలకు లోనై చేస్తున్న అరాచకంగా భావించాలి. ఇవే పోకడలు కొనసాగితే మొత్తం సీన్ రివర్స్ అయ్యే ప్రమాదంఉంది.ఐపాక్ బృందం కూడా పరిస్థితి ఆందోళనకరంగాఉందన్న సంకేతాలు ఇవ్వడం అధినేతకు కునుకు లేకుండా చేస్తున్నాయన్న కథనాలు వింటున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఓటమిపై సమీక్షించుకుంటామన్న పాలకపక్ష నేతలు రోడ్ల మీద చొక్కాలు విప్పి వీరంగం వేయడం విచిత్రంగా ఉంది. ఇలాంటి వెకిలి చేష్టలతో గ్రాఫ్ రోజు రోజుకీ పడిపోతున్నది. అదే వాస్తవం.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### జనాభా భారమా? బహుమానమా?

ఐక్యరాజ్యసమితి రిపోర్టు ప్రకారం ఈయేడాది జులై నాటికి భారత్ ప్రపంచ జనాభాలో ప్రథమస్థానం పొందనుంది. ఇంతవరకూ 148కోట్ల జనాభాతో మొదటిస్థానంలో ఉన్న చైనాను పక్కకునెట్టి తానే నెంబర్ వన్‌గా నిలవబోతుంది. గతంలో ఉన్న అంచనాల మేరకు మరికొన్నేళ్లలో సాధించవలసిన రికార్డుని ముందుగానే సాధిస్తుంది. కొన్ని శతాబ్దాలుగాచైనా కొనసాగిస్తున్న స్థానాన్ని మనదేశం ఆక్రమించబోతుంది.అయితే ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొనేలాప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరంఉంది. చైనా అమలు చేసిన విధానాల వలన వాళ్ల జనాభా పెరుగుదల మందగించింది. అధిక జనాబా అందిపుచ్చుకుంటే అద్భుత అవకాశం. జారవిడుచుకుంటే అంతులేని భారం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దళితబంధుకు ప్రాధాన్యత ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలోని దళిత విద్యావంతులకు దళితబంధు పథకంలో ఉన్నత విద్యలను అభ్యసించేలా, నిరుద్యోగులుగా ఉన్న విద్యావంతులను, వికలాంగులకు ఈ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి. దళిత తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి. ఉపాధి అవకాశాలలో వయోపరిమితి దాటుతున్న నిరుద్యోగ దళిత విద్యావంతులను గుర్తించి ఉపాధి కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### కనుమరుగవుతున్న జీవజాలం

అభివృద్ధి పేరుతో మనిషి చేపడుతున్న వివిధ కార్యకలాపాల వల్ల భూమిపై ప్రతి సంవత్సరం 4.7 మిలియన్ హెక్టార్ల అడవులు కనుమరుగవుతున్నాయి.దీనివల్ల 10లక్షల రకాల జంతు, వృక్ష జాతులు అంతం అంచున నిలబడ్డాయి. 1970-2016 మధ్య 68శాతం క్షీరదాలు, చేపలు,పక్షులు, సరీసృపాలు, ఉభయచర జీవజాతులు క్షీణించాయి. మరోవైపు అటవీ జంతువుల వ్యాపారం పెరిగింది. ఆహారం, వ్యాపారం కోసం అడవి జంతువుల్ని వాడటం వల్ల కొన్ని రకాల వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సోకుతున్నాయి. మొక్కలు పెంచడం, కాలుష్యాన్నితగ్గించడం పర్యావరణాన్ని కాపాడుకోవడమే మన లక్ష్యం.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### మార్పు రావాలి

అపార్ట్‌మెంట్‌లో అన్ని వర్గాలవారు నివసిస్తూఉంటారు. కాబట్టి అపార్ట్‌మెంట్ మనది అనే భావన అందరిలో కలగాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఈర్ష్య,ద్వేషభావాలు వీడి సందర్భోచితంగా మాట్లాడుకోవాలి. సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఏ విషయమైన అందరితోచర్చించి,నిర్ణయం తీసుకుంటే ఏ సమస్య రాదు. నెలనెలా మెయింటెనెన్స్ అమౌంట్ ఎంత వసూలు అయింది. ఎంత ఖర్చుచేసింది వివరంగా నోటీస్ బోర్డులో పొందుపరచడం ఉత్తమ లక్షణం. ప్రతినెల మీటింగ్ పెట్టి ఏమైనా సమస్యలుంటే అడిగి తెలుసుకొని పరిష్కరించుకోవాలి. అంతే కాని ఎందుకు మీటింగ్ పెట్టాలి. నోటీస్ బోర్డులో వివరాలు ఎందుకు తెలపాలి. ఖర్చు అయిన వివరాలు అందరికీ ఎందుకు చెప్పాలి అని మూర్ఖంగా ప్రవర్తించకూడదు. అపార్ట్‌మెంట్ ఒకరిదికాదు. అందులో నివసించే వారందరికీ సమాన హక్కు ఉంటుందనే విషయం మర్చిపోకూడదు.

-కాయలనాగేంద్ర, హైదరాబాద్

### బైజూస్‌తో కలిగిన ప్రయోజనం ఏమిటి?

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన కోసం రాష్ట్రప్రభుత్వం రూ.500కోట్లు వెచ్చించి విద్యార్థులకు టాబ్‌లు ఇవ్వడం జరిగింది. బైజూస్ సంస్థ వారి పాఠ్యాంశాలకు ప్రభుత్వం ఎంత చెల్లించిందో తెలియదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆసంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని అర్థాంతరంగా రద్దు చేసుకుంది. విద్యార్థులకు ఇచ్చిన టాబ్‌లు సాంకేతిక సమస్యలతోఎందుకూ పనికిరాకుండాపోయాయి. మరి పెట్టిన ఖర్చు వలన విద్యార్థులకు ఏమైనా ప్రయోజనం కలిగిందా. లేదంటే ప్రత్యామ్నాయం ఏమైనా ఆలోచించారా? రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వివరణ ఇవ్వాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సప్తవ్యసన సంక్షోభాన్ని నివారించండి!

**పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్లు వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను, పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా,ఆనందంగా,ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం.**



మేకిరి దామోదర్

ఏ కాలంలోని మనిషి అయినా దుర్వ్యసనాలకులోనైతే జీవితంలో బాగుపడలేడు. మనిషి జీవన వేగంలో అధిక సంపాదన, పేరు ప్రతిష్ఠలు లాంటి అనర్థక స్వార్థపు పోటీలో పడిపోయాడు. అవి సాధించడంలో విఫలమై ఒత్తిళ్లకు లోనవుతున్నాడు. ఆ తరువాత వ్యసనాలకు బానిసవుతున్నాడు. అలా కృంగిన మనసును సాంత్వన పరచుకోలేక బలవన్మరణాలు, ఆత్మహత్యలు ఈ దేశంలో పెచ్చరిల్లుతున్నాయి. ఇది చివరికి జాతీయ సంక్షోభానికి దారితీస్తుందా! అనిపిస్తుంది. ఇలా వ్యసనాల బారినపడిన వారు వాటి నుండి బయటపడాలని తపన పడుతుంటారు. కొత్తవారు ఈ వ్యసనాల వైపు ఆకర్షితులవుతుంటారు. ఏదో తెలియని కొత్త లోకంలో విహరించాలనో, క్షణిక సుఖాల కోసమో అందమైన భ్రమల వలయంలో రకరకాల అపోహాలలో కొందరు వ్యసనపరులవుతున్నారు.ఇందులో రాజు, పేదనే తేడా లేదు. వెలుగుతున్న సిగరెట్‌కు రెండో చివర ఒక మూర్ఖుడు ఉంటాడు. అన్న ఆంగ్ల సామెత ఈ సప్తవ్యసనాల అన్నింటికి వర్తిస్తుంది. ఆ సప్తవ్యసనాలు పరస్త్రీ వ్యామోహం. పూర్వం, వర్తమానం అనే తేడా లేకుండా కాలమేదైనా మనిషిని అధఃపాతాళానికి తొక్కేసే వ్యసనం ఇది. ఈ వ్యసనంలో నాడు కథల్లో రావణాసురుడు, దుర్యోధనుడు లాంటి వారు బలికాక తప్పలేదు. నేడు ఆధునిక కాలంలో కూడా పైశాచికంగా మృగాళ్ల ర్యాగింగ్ విష సంస్కృతి, ప్రేమల పేరుతో అమానవీయ ఘటనలు, వికృత చేష్టలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. పరస్త్రీ వ్యామోహంలో పడివిలువలు, నైతికత బంధాలు, సంబంధాలు కనుమరుగైపోతున్నాయి. దేశం,రాష్ట్రం పరువు తీస్తున్నారు. కాలం మారినా ఈ విషయంలో మార్పు రాకపోగా స్త్రీని వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా చేస్తున్నారు. పబ్బులు, క్లబ్బుల పేరుతో విలువలకు తిలోదకాలిస్తున్నారు. ఇలా రూపాంతరం చెందిన అనేక విధాలుగా స్త్రీని ఆట వస్తువుని చేసిన విష సంస్కృతి నానాటికీ దిగజారిపోతుంది.కాలం ఏదైనా ఈ సృష్టికి మూలమైన అమ్మను, అమ్మాయిలను కాపాడుకోవడం కోసం సమాజం యావత్తు అనాగరిక విధానాలకు, ఉన్మాద విషసంస్కృతికి చరమగీతం పాడాల్సిన తక్షణ అవసరం ఏర్పడింది.ఇక మద్యపానం ఇది మామూలుగా ఉన్నప్పుడు మాటపెగలని, మాట్లాడని మనుషులు మద్యం కడుపులో పడగానే మహా వక్తలైపోతారు. సూక్తులు వల్లించే ప్రబోధకులుగా మారిపోతుంటారు. అంతేకాదండి ఎంతటి ఘనకార్యాన్నైనా నిర్వహించడానికి మత్తులో పూనుకుంటారు. నేడు జరుగుతున్న ఘోరాలకు, నేరాలకు, దుర్మార్గాలకు, వికృత చేష్టలకు మద్యమే కారణం. పూర్వకాలంలో రాజులు యుద్ధానికి వెళ్లేవేళ పౌరుషాగ్ని రగిలించడానికి మద్యపానం సేవించేవారు.నాడు దానిని 'వీర పాణం- సురాపాణం' అనేవారు. ఆనాడు మదన కథనానికి సైతం మద్యపానం సేవించారట. నాటి మద్యపానం సేవించడం లాంటి మూఢవిశ్వాసాలు పోకపోగా, అవి రూపాంతరం చెంది అన్ని అరిష్టాలకు, దుర్మార్గాలకు కారణభూతమవుతున్నాయి. నేటి ప్రజాపాలనకు మద్య ఆదాయమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. జనం ఆరోగ్యం గాలికి వదిలేశారు. అనారోగ్య భారతాన్ని చూడబోతున్నాం. ఈ మద్యపానం మూలంగా సమాజం, భావితరం రోగగ్రస్తంగా మారబోతుందనే స్పృహని కోల్పోతున్న విధానాల నుండిమనం మరాల్సి ఉంది. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాల్సి ఉంది.ఇక కోపం గురించి అయితే కఠినంగా, పరుషంగా మాట్లాడే వారు పూర్వంలో చాలా తక్కువగా ఉండే వారు. అంటే వేళ్లమీద లెక్కపెట్టే వాళ్లే ఉండేవారు. నేడు వాళ్లు ఎక్కువైపోయారు. కోపం కొందరికి ముక్కుమీదనే ఉంటుంది. మనిషికి కోపం శత్రువు కన్నా ప్రమాదకరమైనది. కోపం ఎందరో శత్రువులను తెచ్చిపెడుతుంది. ఎన్నో అనర్థాలకు కారణమవుతుంది. కాబట్టి



తగిన కారణం ఉంటేనే కోపాన్ని ప్రదర్శించాలి. మొత్తంగా జాతి ప్రయోజనాలను ఆశించి కోపం కనపరచవచ్చు. ఆగ్రహం, కోపం ప్రదర్శించడానికి కొన్ని మెతకకోపపు పద్ధతులు గాంధీజీస్వాతంత్ర్య పోరాటంలో ప్రదర్శించారు. సత్యాగ్రహం, మౌనపోరాటం, నిరాహారదీక్ష, సహాయ నిరాకరణలాంటివి.ఇవి వ్యక్తులకు, సమాజానికి మేలు చేస్తాయి. కోపం వ్యక్తిగతం కాకూడదు. సమాజ హితానికి తోడ్పడాలి. వ్యక్తిగతమైతే మాత్రం కోపం శాపమే. శత్రువే ఎలా అంటే చీటికి మాటికి అనవసరంగా కోపాన్ని ప్రదర్శించడం అనేది మనం విషం తాగుతూ ఎదుటివారిని చావాలని శాపనార్థాలు పెట్టడం లాంటిది. ఎవరిపైనైనా విసరడానికి ఎర్రగా కాలే నిప్పుకణికలను మన చేతిలోకి తీసుకోవడం లాంటిదే. నేడు వ్యక్తుల నుండి రాజకీయ అధినేతలవరకు ఎంత కఠినంగా, ఎంత పరుషంగా మాట్లాడితే అంత పేరుప్రతిష్ఠలుగా భావించేవారు. ఇలాంటి వారు ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నారు.ఇది చాలా ప్రమాదకర పరిణామని సమాజం గుర్తించి నడుచుకోవాలి. బాధ్యులు విలువల కోసం నైతికత కోసం సమాజంలో వ్యవహరించాల్సిన బాధ్యతలను విస్మరించరాదు. ఇక ధనం ఇది పూర్వం ధనాన్ని రాజులు వారి పాలన, ప్రాభవం, వ్యసనాలు, విలాసాలకోసం పన్నుల రూపంలో వసూలు చేసి కొందరు దుర్వినియోగపరిచేవారు.ఇంకొందరు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసిన వారున్నారు. అందుకే ఓ సామెత జననానుడిలో ఉంది. 'రాజుల సొమ్ము రాళ్లపాలు' అని అంటారు. నేడు కూడా 'ధనం మూలం ఇదం జగత్' అంటారు. డబ్బుంటే ఏమైనా చేయగలం. ఏదైనా సాధించగలమనే దురాశ కాలాలు మారినా రెట్టింపు అవుతుంది తప్ప తగ్గడం లేదు. ధనాన్ని సంపాదించడం కోసం పాలకులు ఎన్నో అడ్డదారులు వెతుక్కుంటున్నారు. ధనం మనిషి జీవించడానికి కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఉంటే చాలదా! ఆ విజ్ఞత కొరవడింది. అంతేకాదు ధనం కోసం సమాజంలో ఘోరాలు, నేరాలు, హత్యలు, అరాచకాలకు ధనం,మద్యమే ప్రధాన కారణం అవుతున్నాయి. పాలకులు అధికార పీఠంకోసం అవినీతి అడ్డదారుల్లో ధనాన్ని పోగు చేసుకొని దాచుకొని ఎన్నికలవేళ ఓట్ల కోసం పప్పుబెల్లాల్లా ఫలహారంలా జనానికి పంచి అధికారాన్ని చేపడుతున్నారు. ధనవ్యామోహంలో పడిన వారెవరైనా చివరి దశలో నీ వెంట ధనం రాదు, మంచిని మాత్రమే పెంచుకోవాలనే స్పృహతో వ్యవహరించాల్సి ఉంది. ఇలా సప్త వ్యసనాలలో ఈ ప్రధానమైన నాలుగింటితోపాటు జూదం, వేట, దండన లాంటి వ్యసనాలకు కూడా పాలకులు, పాలితులు లోనవ్వకుండా ఉండే విధానాలు రావాలి. జూదం బారిన పడిన వారి ధర్మరాజు రాజ్యాన్ని కుటుంబాన్ని కోల్పోయి అరణ్యాల పాలైనారు. అలాగే నేటి సమాజంలో పేకాట, కారు రేసులు, గుర్రపు పందేల లాంటి మొదలగు వ్యసనాలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి మూలంగా సమాజం ఎన్నో అవస్థల పాలవుతుంది. అలాగే వేట, పూర్వం రాజులు వేటకు వెళ్లి క్రూర మృగాల బారి నుండి ప్రజలను కాపాడేవారు. నాడు అది వినోద వ్యసనం. కానీ నేడు ఈ వేట వ్యసనంలో పడిన ఉన్నత వర్గాలవారు వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారు. అలా జంతువులను వేటాడి ఆహారంగా జింక మాంసాన్ని, హోదా, గౌరవంకోసం పులి చర్మాలు, గోళ్లు, ఏనుగు దంతాల వగైరా చట్ట వ్యతిరేక చర్యల్లో శిక్షలు అనుభవించిన పెద్దలున్నారు.ఆధునిక కాలంలోనూ ఇంత అనాగరిక పద్ధతులు అవసరమా? దండన పూర్వం రాజులకు రాజులకు మధ్య సామ్రాజ్యకాంక్షతో యుద్ధాలు జరిగేవి. కఠిన దండనలు ఉండేవి. అమానవీయంగా దండనలు విధించే వారు. నేడు ఎవరి మీద అయిన ఏమైనా కక్ష ఉంటే దాన్ని తీర్చుకోవడానికి అనేక పద్ధతులు పాలకులు పాటిస్తున్నారు. పాలక మిత్ర, ప్రతిపక్షాలు, వైరిపక్షాలు అన్న విభజన రేఖలు గీసి దుర్మార్గపు విధానాలను అవలంబిస్తున్నారు. అంతర్జాతీయంగా దేశాల మధ్య సామ్రాజ్య కాంక్ష పెరిగిపోతుంది. దేశీయంగా పాలకులు,ప్రతిపక్షాలు వైరిపక్షాలుమధ్య కక్షసాధింపు చర్యలకు రూపాంతరం చెందిన దండనలు, శిక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్లు వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది.వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను,పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా,ఆనందంగా,ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం. ●

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత పెరగాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

ప్రభుత్వ ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వంపై కొత్తగా ఆర్థిక భారంపడని డిమాండ్లనైనా ఆమోదిస్తే మంచిది.ఒకటో తారీఖులోపు ఉద్యోగులకు జీతభత్యాలచెల్లింపు, పీఆర్సీ బకాయిలు,ప్రావిడెంట్ ఫండ్‌లోన్స్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి న్యాయ సమ్మతమైన వాటిని అమలు చేయాలి.పీత కష్టాలు పీతవి, సీతకష్టాలు సీతవి అన్న సామెతలా ఎవరి ఆర్థిక ఇబ్బందులు వారికి ఉంటాయి. రాష్ట్ర విభజనవేళ అశాస్త్రీయ రీతిలో పెంచి, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రయోజనాలను అందించడంలో సాకులు వెతకడం భావ్యంకాదు. గత ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలను కూడా గౌరవించాలి.లేకపోతే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుంది. ఇక పాత పెన్షన్‌స్కీమ్ వంటి క్లిష్టమైన అంశాలపై ఇచ్చిపుచ్చుకునే వైఖరితో పరిష్కరించుకోవాలి. రాష్ట్ర విభజన పిమ్మట రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటాపోటీగా ఇతర రాష్ట్రాల కంటే ఉద్యోగుల వేతనాలను అధికంగానే పెంచాయి. ఫలితంగా పెన్షన్ల భారం కూడా భారీగా పెరిగిపోతుంది. ఉదాహరణకు పాతికవేల రూపాయల చిరుద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత కూడా పెరుగుతున్న కరవు భత్యాలు, పీఆర్సీల వలన యాభైవేల రూపాయల పెన్షన్ పొందే వింత స్థితి వచ్చింది. సర్వీసులో ఉండి నిధులునిర్వహిస్తున్న కాలంలో తక్కువ జీతాలు,రిటైరైన పిమ్మట రెట్టింపు జీతాలు ఇవ్వడం సహేతకం కాదు. ఇక సాధ్యం కాకపోవచ్చు. వేతన ఒప్పందాల్లో పెరిగిపోతున్న పర్సంటేజ్ విధానంతోనే ఈస్థితివచ్చింది. గతంలో ఇతర రంగాల్లో వలెనే ప్రభుత్వ ఉద్యోగులకుకూడా జీతాలు సాదాసీదాగానే ఉండేవి.అప్పుడు సమాజంలో ఉన్నత, వ్యాపార వర్గాలు నాలుగైదు ఎకరాలున్న రైతు కుటుంబీకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆసక్తి చూపేవారుకాదు.ఇక బంట్రోతు,పోలీసు వంటి ఉద్యోగాలకు పెద్దపోటీ ఉండేది కాదు. నేడు ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఆ ఉద్యోగాలకు ఎగబడే దుస్థితి వచ్చింది.ఆనాడు కొద్ది జీతాలతో బతుకులు వెళ్లబుచ్చుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రశాంత జీవనం గడపడానికి రిటైరైన పిమ్మటజీతంలో సగంపెన్షన్‌గా ఇచ్చేవారు. స్వాతంత్ర్యం సాధించిన పిమ్మట ప్రభుత్వాలు వేతన కమిటీల సిఫార్సులతో ఉద్యోగుల జీతం, కరవు భత్యం వంటివి తరచూ పెంచుతూ స్వామికార్యం, స్వకార్యం అన్నట్లు మంత్రుల, ప్రజాప్రతినిధుల జీతభత్యాలు, పెన్షన్ సౌకర్యాలు కూడా ఉదారంగా పెంచుకుపోతుంటే ప్రభుత్వంపై జీతాలు, పెన్షన్ల భారం, భారీగా పెరుగుతుంది. ప్రభుత్వరంగ సంస్థల్లో, ఇతర రంగాల్లో పదవీ విరమణ చేసి ఎటువంటి పెన్షన్ సౌకర్యాలు లేని వారు ఎందరో ఉన్నారు. ఇక అసంఘటిత రంగంలోని రైతులు, రైతుకూలీలు, కార్మికుల వంటి వారికి ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్యపు పెన్షనే దిక్కు. ధరలు పెరిగినప్పుడల్లా వారికి కూడా జీవన వ్యయం పెరిగిపోతుంది కదా. ప్రభుత్వంపై భారంఅంటే మంత్రుల, అధికారుల సొంత సొమ్ము కాదు. పన్నుల రూపంలో మళ్లీ ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే మన రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు, పన్నుల భారం ప్రజానీకం భరించలేని తారాస్థాయికి చేరాయి. అసలు ఇది ప్రభుత్వం,ఉద్యోగులు మాత్రమే కాదు, ప్రజలసమస్యలు కూడా. ఇటువంటి వాటిపై మన ప్రతిపక్షాలు సమగ్రంగా చర్చించుకోకుండా, సంఘటిత వర్గాల ఆందోళనలకి బేషరతు మద్దతు ఇస్తూ ముఖ్యమంత్రో, ప్రధాన మంత్రి మెడలో వంచామని భావిస్తుంటాయి గానీ సమస్య జటిలమై మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు అదనపు భారాలతో వంగేది,కుంగేది, సామాన్య ప్రజానీకమే. నేడు దేశంలో ఐటి, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరుగుతుంటే ఆర్థిక ఆసమానతలు, అశాంతి, పాశ్చాత్య విలాస సంస్కృతి పెరిగిపోతుంది. కనుక మొదట ప్రజాప్రతినిధులు ఆదర్శంగా ఉంటూ తమ అదనపు ఆర్థికసౌకర్యాలను తగ్గించుకొని క్షీణించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రజలపై మళ్లీ పన్నుల వడ్డింపు లేని విధంగా హేతుబద్ధంగా సమస్యను పరిష్కరించుకోవాలి. ●

# గల్ఫ్‌లోని భారతీయ కార్మికులను ఆదుకోవాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి యేటా ఏప్రిల్ 28న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం (ఇంటర్నేషనల్ వర్కర్స్ మెమోరియల్ డే) జరుపుకుంటారు. విధి నిర్వహణలో చనిపోయిన, గాయపడిన, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం జరిపే ఈ కార్యక్రమాన్ని గత కొన్నేళ్లుగా తెలంగాణ గల్ఫ్‌కార్మిక సంఘాలు ఈ సందర్భాన్ని గల్ఫ్ అమరుల దినోత్సవం (గల్ఫ్ మార్టియర్స్ డే)గా నిర్వహిస్తున్నారు. దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దులలో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లే వారు 95శాతం ఒంటిరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనంవలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్లలేరు. బతుకు తెరువు కోసం ఎడారి బాటపట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ కార్మికులు వివిధ కారణాలతో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో రాత్రి ఎసి వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవనశైలి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్‌ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, పనిలో ఒత్తిడి, అధమస్థాయిలో జీవన పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం,భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడం లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్‌గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20నవంబర్ 2019లో లోక్‌సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా 15,022, యుఏఈ 9,473, కువైట్ 3,580, ఒమాన్ 3009, ఖతార్ 1,611, బహరేన్ 1,235 మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు



స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021న ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాల్లో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతిచెందారు. సౌదీ అరేబియా 683, యుఎఈ 370, కువైట్ 195, ఒమాన్ 94, ఖతార్ 60, బహరేన్ 44, ఆరు గల్ఫ్‌దేశలలో 1,446 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్‌లోనే 61శాతం సంభవించాయి. ఇదిలావుండగా గత మూడేళ్లలో నేపాల్ 27,ఫిలిప్పీన్స్ 153,మలేసియా 76,సింగపూర్ 55 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 మంది ప్రమాద పరిహార కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కువైట్ 142, ఒమాన్ 127, సౌదీ అరేబియా 85, ఖతార్ 41, యుఎఈ 24 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. విదేశాల్లో కొవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021లో లోక్‌సభకు తెలిపింది. సౌదీ అరేబియా 1,154, యుఎఈ 894, కువైట్ 668, ఒమాన్ 551, బహరేన్ 200, ఖతార్ 109, ఆరు అరబ్ గల్ఫ్‌దేశాలలో 3,576 మంది కొవిడ్‌తో చనిపోయారు. అన్నిదేశాల మొత్తం మరణాలతో పోలిస్తే గల్ఫ్‌లోనే 88 శాతం మంది కొవిడ్‌తో మృతిచెందారు.2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాలకాలంలో 125దేశాలలో మృతిచెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్‌కు తెప్పించామని ప్రభుత్వం 5ఫిబ్రవరి 2020న లోక్‌సభకు తెలిపింది.వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీసు స్టేషన్ రికార్డుల ప్రకారం ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్‌దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1600 మంది తెలంగాణ వలసకార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెలలతరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు.గల్ఫ్‌దేశాల ఆస్పత్రుల మార్చురీలలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జిఓ నెం. 266ను జారీ చేసింది. తర్వాతికాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్‌గ్రేషియా అందింది.తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. గతంలో సిఎం ప్రకటించిన విధంగా గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500 కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎన్నారై పాలసీ ఏర్పాటు చేయాలని,ఆరోగ్యబీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ ప్రవాసీ మిత్ర అధ్యక్షులు డిమాండ్ చేస్తున్నారు. ●

# ముస్లిం రిజర్వేషన్లు ఎందుకు?: యోగి ఆదిత్యనాథ్



**లక్నో, ఏప్రిల్ 27:** దేశంలో ముస్లింలకు రిజర్వేషన్లు ఎందుకు ఇస్తున్నారని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు. దేశాన్ని ఓ సారి మతపరంగా విభజించిన తర్వాత ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని యోగి నిలదీశారు. గురువారం కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్‌గా బరిలోకి దిగిన యోగి, వచ్చిరావడంతోనే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ల తొలగింపును సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) వంటి సంస్థలను మద్దతు ఇస్తోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. 1947లో దేశం మత ప్రాతిపదికన విభజించబడిందని ముస్లింలకు రిజర్వేషన్లు సాధ్యంకాదని పేర్కొన్నారు. కర్ణాటకలో హిందుత్వ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఒక రోజు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొంటున్నారు. కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య రిజర్వేషన్ పరిమితిని 50శాతం నుంచి 75శాతానికి పెంచడానికి, వారి జనాభా ఆధారంగా అన్ని కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ట్వీట్ చేసిన నేపథ్యంలో యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆర్నెల్లో యుపిలో ఎలాంటి అల్లర్లు జరగలేదని, కర్ఫ్యూ లేదని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. కర్ణాటకలో పిఎఫ్ఐ వంటి సంస్థల వెన్నెముక విరిచిన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నట్లు యోగి పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పిఎఫ్ఐని నిషేధిస్తుందని, కానీ కాంగ్రెస్ దాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తుందని, మతం ఆధారంగా రిజర్వేషన్ భారత రాజ్యాంగానికి విరుద్ధమన్నారు.

# వీటోను స్వార్థ ప్రయోజనాల కోసమే ఆ 5 దేశాలు వినియోగించుకుంటున్నాయి



**ఐరాసలో భారత్ ఆగ్రహం**

**న్యూయార్క్, ఏప్రిల్ 27:** ఐక్యరాజ్యసమితి(ఐరాస) భద్రతామండలిలో వీటో అధికారాన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే వినియోగిస్తున్నారని, నైతిక బాధ్యతతో కాదని భారత్ స్పష్టం చేసింది. దేశాల సార్వభౌమ సమానత్వ భావనకు విరుద్ధంగా కేవలం ఐదు శాశ్వత సభ్యదేశాలకు మాత్రమే వీటో అధికారం ఉండటంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వీటో ఇనిషియేటివ్ తీర్మానానికి యేడాదైన సందర్భంగా 'యూజ్ ఆఫ్ వీటో'పై ఐరాస సాధారణసభలో భారత్ తన గళాన్ని మరోసారి వినిపించింది. ఐరాసలో భారత కౌన్సిలర్ ప్రతీక్ మాథుర్ ఈ అంశంపై ప్రసంగించారు. 'రాజకీయ అంశాలపైనే వీటో కార్యకలాపాలు జరుగుతాయి. అంతేగాని నైతిక బాధ్యతతో కాదు. గత 75 యేళ్లుగా కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం శాశ్వత సభ్యదేశాలు వాటిని వాడుకుంటున్నాయి. ఇదేతీరుకు అనుమతించినంత కాలం శాశ్వత సభ్యదేశాలు వీటోను అలా వినియోగించుకుంటాయి. నైతిక బాధ్యతను పక్కనపెట్టి అలాగే వ్యవహరిస్తాయ్ని అని ప్రతీక్‌మాథుర్ విమర్శించారు. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత భద్రతామండలిలో ఓ తీర్మానం విషయంలో రష్యా తన వీటో అధికారాన్ని వినియోగించుకుంది. ఈ క్రమంలోనే గతేడాది ఏప్రిల్‌లో వీటో ఇనిషియేటివ్‌పై ఐరాస సాధారణసభ ఓ నిర్ణయం తీసుకుంది. ఆ సందర్భంగా దీనిపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. విస్తృతస్థాయిలో సభ్యదేశాల అభిప్రాయాలు తీసుకోకుండా కీలక నిర్ణయం చేయడం ఆందోళనకరమని వ్యాఖ్యానించింది.

15 మంది సభ్యులుండే ఐరాస భద్రతామండలిలో కేవలం ఐదు దేశాలకు మాత్రమే శాశ్వత సభ్యత్వముంది. ఆ 5 దేశాలైన అమెరికా,రష్యా,చైనా,బ్రిటన్, ఫ్రాన్స్‌లకు మాత్రమే వీటో అధికారముంది. మిగతా 10 దేశాలను రెండేళ్ల కాలపరిమితితో ఎంపిక చేస్తారు. వీటికి వీటో అధికారముండదు. ఐరాసలో సంస్కరణలు చేపట్టాలని, ప్రపంచాన్ని అన్నివిధాలా ప్రభావితం చేయగల దేశంగా తమకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది.

## గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహన్ జైలు నుంచి విడుదల



**పట్నా, ఏప్రిల్ 27:** ఓ ఐఎఎస్ అధికారి హత్య కేసులో దోషిగా తేలిన గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహన్ జైలు నుంచి గురువారం విడుదలయ్యాడు. ఖైదీలకు సంబంధించిన జైలు నిబంధనలను మార్చడంతో ఆనంద్‌మోహన్ విడుదలకు మార్గం ఏర్పడింది. ఆనంద్‌మోహన్‌ను విడుదల చేయడం కోసమే బీహార్‌లోని నితీశ్‌కుమార్ ప్రభుత్వం నిబంధనలు మార్చిందని మాయావతిసహా పలువురు నేతలు విమర్శించారు. ఆనంద్‌మోహన్‌తోపాటు మరో 26మంది ఖైదీల విడుదలకు బీహార్ ప్రభుత్వం ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీ చేసింది. 1994లో గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్‌గా పని చేస్తున్న జి. కృష్ణయ్య అనే యువ ఐఎఎస్ అధికారి హత్య కేసులో ఆనంద్‌మోహన్‌ను దోషిగా తేల్చిన స్థానికకోర్టు.

# బెంగాల్‌పై కుట్ర జరుగుతోంది కేంద్రంపై మమత ఆరోపణ




**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా పట్టణంలో ఓ వ్యక్తి తుపాకీతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోకి చొరబడి విద్యార్థులను చంపుతానని హల్‌చల్ చేసిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఉన్మాద చర్య కాకపోవచ్చని, బెంగాల్‌పై జరుగుతున్న కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. ఇది ఎవరు చేస్తున్నారో తెలియకపోయినా..ఢిల్లీ ప్రమేయం మాత్రం ఉన్నదని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఏ సామాన్యుడు కూడా పాఠశాలలోకి ప్రవేశించి తుపాకీతో బెదిరించేందుకు ప్రయత్నం చేయడని ఆమె అన్నారు. విద్యార్థులను బందీలుగా చేయాలనే ఆలోచన అతడికి ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. మమత విమర్శలు పరోక్షంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఉద్దేశించేనన్నది స్పష్టమవుతోంది. దాంతో, ఆమె వ్యాఖ్యలపై బిజెపి బెంగాల్ చీఫ్ సుకాంత మజుందార్ స్పందించారు.' ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాష్ట్రాన్ని లండన్‌గా మారుస్తానని వాగ్దానం చేశారు. అమెరికాలోనూ ఇలాంటి ఘటనల గురించి నేను చాలా విన్నాను. ప్రస్తుతం మన పట్టణాలు, గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటివి శాంతిభద్రతలకు ఏవిధంగా భంగం కలిగిస్తాయో ఊహించుకోవచ్చు అని ఆయన అన్నారు.

## బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఎ దర్యాప్తు కోల్‌కతా హైకోర్టు ఆదేశం



**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన హింసాకాండపై జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) విచారణకు కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. ఈ యేడాది శ్రీరామనవమి వేడుకల సందర్భంగా హౌరా, హుగ్లీ, దల్‌ఖోలాలో జరిగిన హింసాత్మక ఘటనలపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు.. ఎన్ఐఎచే దర్యాప్తు జరిపించాలని ఆదేశించింది. దర్యాప్తునకు అవసరమైన అన్ని పత్రాలను రెండు వారాల్లోగా ఎన్ఐఎకు అందజేయాలని బెంగాల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హింసాకాండకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు, సిసిటివి ఫుటేజీలుసహా అన్ని రికార్డులను ఎన్ఐఎకు అందజేయాలని పేర్కొంది. ఎన్ఐఎ దర్యాప్తును కోరుతూ బిజెపి ఎమ్మెల్యే సుభేందు అధికారి వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణ జరిపిన హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. శ్రీరామనవమి ఊరేగింపుల సందర్భంగా రెండు వర్గాల మధ్య రాళ్లు రువ్వుకున్న సంఘటనలుసహా పలు దుకాణాలు, వాహానాలను దహనం చేసిన ఘటనలు జరిగిన విషయం తెలిసిందే.

# ఆస్తుల వివరాలు ప్రకటించనందుకు! బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదన్న గౌహాతి హైకోర్టు



**ఇటానగర్, ఏప్రిల్ 27:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఓ బిజెపి ఎమ్మెల్యే ఎన్నిక విషయమై గౌహితి హైకోర్టుకు చెందిన ఇటానగర్ బెంచ్ సంచలన తీర్పు వెల్లడించింది. తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాల సమాచారాన్ని ఇవ్వలేదన్న కారణంతో బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదని హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది. దాసంగ్లుపుల్(45) 2019 అసెంబ్లీ ఎన్నికల్లో హాయులియాంగ్ నుంచి గెలుపొందారు. ఆ ఎన్నికలో ఆమెపై ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి లుపాలుమ్‌క్రి వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. దాసంగ్లుపుల్ తన ఎన్నికల అఫిడవిట్‌లో తన భర్తకు సంబంధించిన ముంబయిలోని నాలుగు, అరుణాచల్‌ప్రదేశ్‌లోని రెండు ఆస్తుల వివరాలు పేర్కొనలేదని ఆరోపిస్తూ లుపాలుమ్‌క్రి హైకోర్టును ఆశ్రయించారు. దాంతో, విచారణ జరిపిన హైకోర్టు..ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 33 ప్రకారం అభ్యర్థి తన నామినేషన్ పత్రంలో వివరాలు ప్రకటించనందున అది తిరస్కరణకు గురవుతుందని తీర్పులో పేర్కొంది. తాను ఈ విషయమై అభ్యంతరం తెలిపినా..ఆమె నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదించారని కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో లుపాలుమ్‌క్రి పేర్కొన్నారు. తప్పుడు నామినేషన్ పత్రం ద్వారా ఎన్నికైతే..ఆ ఎన్నిక చెల్లదని హైకోర్టు బెంచ్ తన తీర్పులో స్పష్టం చేసింది.

# అణు దాడికి పాల్పడితే.. కిమ్ కథ ముగిసినట్టే: జో బైడెన్ వార్నింగ్



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికా, దక్షిణ కొరియా నిర్వహిస్తున్న వరుస సైనిక విన్యాసాలు, వీటకి ప్రతిగా ఉత్తర కొరియా చేపడుతున్న క్షిపణి పరీక్షలతో కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలు అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయంటూ ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మండిపడ్డారు. దీనికి ప్రతిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరిక జారీచేశారు. అణు దాడికే దిగితే, కిమ్ వంశ పాలకు అది ముగింపేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శ్వేతసౌథంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూ సుక్ యోల్‌తో జరిగిన సమావేశం అనంతరం బైడెన్ ఈ మేరకు వార్నింగ్ ఇచ్చారు. ఉత్తర కొరియా దూడుకుగా నిర్వహిస్తున్న క్షిపణి పరీక్ష నేపథ్యంలో దక్షిణ కొరియాకు అమెరికా రక్షణ సహకారం మరింత పటిష్ఠమవుతుందని ఇద్దరు నేతలు వెల్లడించారు. అమెరికా, దాని మిత్ర దేశాలపై ఉత్తర కొరియా అణుదాడికి పాల్పడితే, మా నుంచి వచ్చే ప్రతిస్పందన విధ్వంసకరంగా ఉంటుంది. ఆ సమయంలో ఉత్తర కొరియాలోని పాలనకు అది ముగింపే అవుతుంది అని బైడెన్ హెచ్చరించారు. ఆ దాడే జరిగితే, అమెరికా అణ్వాయుధాలతో సమా కూటమి శక్తి సామర్థ్యాలను ఉపయోగించి వేగంగా బదులిచ్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయని యూ సుక్ యోల్ వెల్లడించారు. ఇదిలా ఉండగా ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా నిలవనుందో చాటిచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా వెల్లడిస్తోంది. ఈ నేపథ్యంలో కిమ్ రాజ్యం యుద్ధం మాట ఎక్కువగా వినిపిస్తోంది. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండండి, అణుదాడికి సిద్ధంగా ఉండండి అంటూ తరచూ హెచ్చరికలు పంపుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణ కొరియా అధ్యక్షుడి అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో రెండు దేశాలు కీలక ఒప్పందం చేసుకోనున్నాయి. దాని కింద అమెరికా అణు జలాంతర్గాములు దక్షిణ కొరియా నౌకాశ్రయాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తాయి.

# హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్ నమోదు



**బెంగళూరుప్రుబ్బళి, ఏప్రిల్ 27:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే కచ్చితంగా కర్ణాటకలో గొడవలు జరుగుతాయని, లేనిపోని అల్లర్లు జరిగే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా మీద బెంగళూరులో ఎఫ్ఐఆర్ నమోదు కావడం హాట్ టాపిక్ అయింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా, డాక్టర్ జి.పరమేశ్వర్, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ కలిసి బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీస్‌స్టేషన్‌లో కేంద్ర హోం మంత్రి, బిజెపి నంబర్ టూ లీడర్ అమిత్ షా మీద ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదు మేరకు అమిత్ షా మీద కేసు నమోదు చేశామని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టేలా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేశారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చ చేసి ప్రజలను భయాందోళనకు గురి చేసి బిజెపికి ఓటు వేయాలని వార్నింగ్ ఇచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు మనవి చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కర్ణాటకలోని బెళగావిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్ షా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లేనిపోని గొడవలు జరుగుతాయని. పలు ప్రాంతాల్లో అల్లర్లు జరిగే అవకాశం ఉందని, అందుకే ఆ పార్టీలకు ఓట్లు వేయకూడదని బహిరంగ సభలో చెప్పారు. బహిరంగ సభలో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యర్థి పార్టీలకు అధికారంలోకి వస్తే రివర్స్ గేర్ పాలన మొదలవుతుందని, జెడిఎస్ పార్టీకి ఓటు వేస్తే కుటుంబ రాజకీయాలు అమలు అవుతాయని, మీరు అలా చేయకుండా బిజెపికి ఓటు వేయాలని కేంద్ర మంత్రి అమిత్ షా కన్నడిగులకు మనవి చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేశారని ఆరోపిస్తూ ఆయన మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు పెట్టారు.

## కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ?: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 27:** వచ్చే నెలలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం అన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి కార్యకర్తలతో వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్‌కు వారంటీ ముగిసిందని వ్యాఖ్యానించారు. కమల దళం చేస్తోన్న కృషి వల్ల కర్ణాటకలో బిజెపి రికార్డు సీట్లు సొంతం చేసుకుంటుంది. అలాగే రెండు రోజుల తర్వాత మీ మధ్యకు వస్తాను. కర్ణాటక ప్రజల ఆశీస్సులు తీసుకుంటాను. ఇక్కడ మీకో విషయం స్పష్టం చేయదల్చుకున్నా, అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే వస్తే సరిపోదు. అది పూర్తి మెజారిటీతో ఉండాలి. దేశంలో మొదటి ఎయిమ్స్ 1956లో ప్రారంభమైంది. కానీ ఆ తర్వాతది ఎప్పుడు వచ్చింది? దాని గురించి కాంగ్రెస్ ఏమీ మాట్లాడదు. మేం అధికారంలోకి వచ్చాం. ఎయిమ్స్ సంఖ్యను మూడు రెట్లు పెంచాం. ఇప్పుడు చెప్పండి డబుల్ ఇంజిన్ వల్ల లాభమా? నష్టమా? కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ. కాంగ్రెస్ ఉంటే అవినీతికి గ్యారంటీ. ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. ఆ పార్టీ వారంటీ ముగిసింది అంటూ మోడీ విమర్శలు గుప్పించారు.

# ఎఐఎడిఎంకె, బిజెపి మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవు

## పొత్తు కొనసాగుతుంది: ఎడప్పాడి కె. పళనిస్వామి

**చెన్నై, ఏప్రిల్ 27:** ఎఐఎడిఎంకె, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై మధ్య ఎటువంటి సమస్యలు లేవని, తమ రెండు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుందని ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి గురువారం స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను తాను సమావేశమైన ఒక రోజు తర్వాత పళనిస్వామి ఈ మేరకు స్పష్టం చేశారు. ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి పళనిస్వామి గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆర్థికమంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు చెందిన ఆడియో క్లిప్పింగ్‌లపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. సదరు ఆడియో క్లిప్పింగ్‌లకు ఎటువంటి ఆమోదం లేదని రాష్ట్ర ఆర్థికమంత్రి రాజన్ కొట్టిపారేశారని, అయితే మంత్రి ఆ ఆడియో క్లిప్పింగ్‌ల్లో చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని, ఆ క్లిప్పింగ్‌లపై మంత్రి చాలా ఆలస్యంగా స్పందించడంపై అనుమానాలు రేకెత్తున్నాయని పళనిస్వామి అన్నారు. ఈ విషయాన్ని తాను కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లానని, ఆ ఆడియో క్లిప్పింగ్‌లపై నిజానిజాలు వెల్లడయ్యేందుకు కేంద్రం దాన్ని దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రి అమిత్‌షాతో ఈ నెల 26న తన సమావేశం మర్యాదపూర్వకంగా జరిగిందేనని పళనిస్వామి అన్నారు.

# ఉమేశ్‌పాల్ హత్యకు గుడ్డూదే ప్లాన్!

**లక్నో, ఏప్రిల్ 27:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉమేశ్‌పాల్ హత్యకు పథక రచన చేసింది గుడ్డూ ముస్లిం అలియాస్ గుడ్డూ బంబాజే అని అధికారులు అనుమానిస్తున్నారు. అతీక్, అష్రాఫ్ మీడియా ముందు ఈ విషయం చెప్పబోతుండగా, హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. వాస్తవానికి వీరిద్దరూ జైల్లో ఉన్న సమయంలో నేర సామ్రాజ్యం పూర్తి గుడ్డూ చేతిలోకి వెళ్లిపోయింది. ఆ సమయంలో అతడు రహస్యంగా పలు వ్యాపారాల్లో డబ్బులు పెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. గతంలో గుడ్డూను ప్రశ్నించిన యూపీ ఎస్టీఎఫ్ బృందంలో పనిచేసిన మాజీ ఐపిఎస్ అధికారి రాజేశ్ పాండే మాట్లాడుతూ కీలక వివరాలు వెల్లడించారు. ఉమేశ్ హత్య తర్వాత తప్పించుకొనేందుకు గుడ్డూ సొంత సిండికేట్‌ను వాడుకొనే అవకాశం ఉందన్నారు. అతీక్ ముఠాను ఉపయోగించుకొనే అవకాశం లేదన్నారు. గుడ్డూకు సొంతంగా భారీ సిండికేట్ ఉందని తెలిపారు. అతడికి యూపీలో చాలా మంది మాఫియా నాయకులతో నేరుగా సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. అయితే గుడ్డూ పోలీసుల నుంచి తప్పించుకొనేందుకు పేర్లు మార్చుకొంటున్నట్లు అధికారులు గుర్తించారు. బబ్లూ, సురేందర్ కుమార్, సందీప్ కుమార్ వంటి పేర్లు పెట్టుకొంటున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం తప్పుడు ఐడీ ప్రూఫ్‌లను కూడా వాడుతున్నాడు. ఏప్రిల్ 2 నుంచి 13వ తేదీ వరకు అతడు ఒడిశాలోకి బార్‌గఢ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడ అరెస్టు నుంచి తప్పించుకొన్నాడు.

అతడు వాడిన దుస్తులు, ఇతరాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. గుడ్డూ ఎవరూ గుర్తించకుండా గడ్డం కూడా పెంచినట్లు అతడి అనుచరుడు రజా ఖాన్ పోలీసులకు ఇంటరాగేషన్‌లో తెలిపాడు.

# సూడాన్ నుంచి భారతీయులందరినీ తరలిస్తాం: విదేశాంగశాఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** సూడాన్‌లో అంతర్యుద్ధం కారణంగా చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కావేరి శరవేగంగా జరుగుతోంది. ఘర్షణలతో కల్లోలంగా మారిన సూడాన్‌లో చిక్కుకొన్న భారతీయులందరినీ స్వదేశానికి తరలిస్తామని విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా హామీ ఇచ్చారు. సూడాన్ ఘర్షణలు మొదలైనప్పటి నుంచి అక్కడి పరిస్థితులను నిరంతరం కంట్రోల్ రూమ్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సూడాన్‌లో 3500 మంది భారతీయులు, 1000 మంది భారత సంతతి వ్యక్తులు చిక్కుకొని ఉండొచ్చు. ఇప్పటి వరకు 1700లకుపైగా భారతీయులు ఈ కల్లోలిత ప్రాంతం నుంచి బయటపడ్డారు. తరలింపులో భాగంగా మూడో నౌక 'తరకష్' సూడాన్ పోర్టుకు చేరుకుంది. మరోవైపు సూడాన్ నుంచి సౌదీ అరేబియా చేరుకున్న 360 మంది భారతీయులు జెడ్డా నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. తరలింపు ప్రక్రియలో సహకరించిన సౌదీ అరేబియాకు కృతజ్ఞతలు. ఇతర దేశాల పౌరులను తరలించాలని అభ్యర్థనలు వస్తున్నాయి. వాటిని భారత్ స్వీకరిస్తోంది అని వినయ్ మోహన్ తెలిపారు. సూడాన్‌లో పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్‌ను సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన, ఆర్మీతో ఘర్షణలకు దారితీసిన విషయం విదితమే.

## ఒక్కరోజులో కరోనా కేసులు 9,349, మృతులు 20

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,24,811

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9349 కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,24,811కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,35,977మంది కోలుకోగా 57,410మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,424 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,63,626కి చేరగా,80,09,885మంది వరకు కోలుకున్నారు.1,48,507మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,90,779కి చేరింది.అందులో 68,05,223మంది కోలుకున్నారు. 71,783మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,583కి చేరింది.అందులో 40,43,505 మంది కోలుకున్నారు.40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,275కి చేరింది.అందులో 35,65,747మంది కోలుకున్నారు. 38,065 మంది మరణించారు.

## దంతెవాడ ఘటనలో మిన్నంటిన రోదనలు శవపేటిక మోసిన సిఎం



**దంతెవాడ, ఏప్రిల్ 27:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు మాటువేసి, మందుపాతర పేల్చి 10 మంది జవాన్లను బలి తీసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ మృతులకు నివాళి అర్పించారు. ఆ సందర్భంగా సిఎం ఓ శవపేటికను మోశారు. విగతజీవులుగా మారిన జవాన్లను ఓ వాహనంలో వారి స్వస్థలాలకు తరలిస్తున్నారు. ఆ వాహనం వరకు ఆయన దానిని తీసుకెళ్లారు. ఈ సమయంలో జవాన్ల కుటుంబసభ్యుల వేదన చూపరులను కంటతడిపెట్టించింది. వారిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. పిల్లలు, కుటుంబసభ్యుల రోదనలు ఒకవైపు, భారత మాతాకీ జై నినాదాలు మరోపక్క వినిపిస్తుండగా, ఆ శవపేటికలను స్వస్థలాలకు తరలించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జవాన్ల త్యాగాలు వృథాగా పోవు. మావోయిసుటలను మట్టుపెట్టేందుకు జరుపుతోన్న పోరును మరింత తీవ్రం చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బుధవారం ఉదయం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు జవాన్లు కూంబింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో వారు మినీ బస్సులో తిరుగు పయనమయ్యారు. వారిపై దాడి చేసేందుకు అరన్‌పూర్-సమేలీ మధ్యలో ప్రధాన రహదారికి సమీపంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు మాటు వేశారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకోగానే రోడ్డు మధ్యలో అమర్చిన ఐఇడి బాంబులను పేల్చారు. ఈ పేలుడు ధాటికి మినీ బస్సు తునాతునకలైంది. రోడ్డుపై పది అడుగుల లోతు గొయ్యి పడింది. బస్సులోని 10 మంది డిఆర్జీ జవాన్లు అక్కడిక్కడే అసువులు బాశారు. డ్రైవరు తీవ్ర గాయాలతో మృతి చెందిన విషయం విదితమే.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి

**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కెంటకీలోని జాన్‌బర్గ్ హైవేపై కారులో వెళ్తున్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు ఈ ప్రమాదంలో మరణించగా, మరో విద్యార్థి గాయపడ్డాడు. వీరు ముగ్గురూ హైదరాబాద్‌కు చెందినవారే. ఈ ప్రమాదంలో మహ్మద్ ఫైసల్, ఇషాముద్దీన్ అనే విద్యార్థులు మరణించగా..సయ్యద్‌ఫైసల్ అనే విద్యార్థి గాయపడ్డాడు. గాయపడిన విద్యార్థిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించారు. అతడిని డిశ్చార్జ్ చేసినట్లు అక్కడ ఉన్న హైదరాబాదీ మిన్హాజ్ అఖ్తర్ తెలిపారు. విద్యార్థులు వెళ్తున్న కారు..ట్రాక్టర్ ట్రాలీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురు విద్యార్థులు మాస్టర్ డిగ్రీ కోసం అమెరికా వెళ్లినవారే. మృతి చెందిన ఇద్దరు విద్యార్థుల అంత్యక్రియల్ని అక్కడే ఇస్లాం సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.

## సిఐఎస్ఎఫ్ మోహరింపు ప్రతిపాదనకు నిరసనగా

# మే 1 నుంచి షిర్డీ ఆలయం నిరవధిక మూసివేత



**అహ్మద్‌నగర్, ఏప్రిల్ 27:** షిర్డీలోని సాయిబాబా ఆలయాన్ని మే 1 నుంచి నిరవధికంగా మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సిఐఎస్ఎఫ్ దళాలతో ఆలయానికి భద్రత కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. పరిశ్రమలు, మెట్రో స్టేషన్లు, విమానాశ్రయాల భద్రతకు ఉపయోగించే సిఐఎస్ఎఫ్‌ను ఆలయం దగ్గర మోహరించడం సరైంది కాదని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

నిరవధిక సమ్మెకు స్థానిక వ్యాపారులంతా మద్దతు తెలిపారని వారు వెల్లడించారు. అయితే, ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని వారు తెలిపారు. కేంద్ర నిఘా వర్గాలకు ఆలయ భద్రత విషయంలో ప్రమాద సంకేతాలున్నందునే సిఐఎస్ఎఫ్‌ను మోహరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం షిర్డీ ఆలయానికి మహారాష్ట్ర పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు. మరోవైపు మెటల్ డిటెక్టర్లు, సిసిటివిలులాంటివాటితో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# కుప్పం టిడిపిలో ప్రక్షాళన షురూ

### లక్ష మెజారిటీ ధ్యేయంగా సంస్థాగత మార్పులు

### పాత సమన్వయ కమిటీ రద్దు 34మందితో కొత్త కమిటీ!!

**కుప్పం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త** ప్రతిపక్ష నేత, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో తన సొంత పార్టీలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. సరిగ్గా ఏడాది సమయంలో జరిగే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబునాయుడుకు లక్ష మెజారిటీ సాధనే లక్ష్యంగా పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కుప్పం తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు చేపట్టారు. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న నియోజకవర్గ సమన్వయ కమిటీ స్థానంలో నూతన కమిటీని ఏర్పాటుచేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నూతన సమన్వయ కమిటీకి ఛైర్మన్ గా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ వ్యవహరిస్తారు. అలాగే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గా పిఎస్ మునిరత్నం కొనసాగించారు. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా మాజీ ఎంఎల్‌సి ఛైర్మన్ ఆర్. చంద్రశేఖర్‌ను నియమించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాలకు చెందిన 31మందికి సమన్వయ కమిటీలో చోటు కల్పించారు. సమన్వయ కమిటీ సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ గౌనివాని శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, నేతలు త్రిలోక్, జీవిఎం రాజు, సాంబశివం, సత్యేంద్రశేఖర్, ప్రతాప్, రాఘగోపాల్, డా॥ వెంకటేష్, మణి, జాకీర్, మండలాల పార్టీ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్, ఆనందరెడ్డి, విశ్వనాథనాయుడు, టిఎం బాబు నాయుడులను నియమించారు. అలాగే జయరాంరెడ్డి, చంద్రశేఖర్, రవి, హేమాంబరగౌడు, మునస్వామి, మహ్మద్ రఫీ, ఎవి రవి, మహేంద్ర, రామచంద్ర, బేటప్పనాయుడు, ఉదయ్‌కుమార్, మాజీ ఎంపిపిలు ఆంజనేయరెడ్డి, చౌడప్ప, శాంతారాం, వెంకటేష్‌లకు కమిటీలో చోటు కల్పించారు. కుప్పం పట్టణానికి కోర్ కమిటీ : కుప్పం పట్టణంలో పార్టీ బలోపేతం కోసం కోర్ కమిటీని ఏర్పాటుచేశారు. సభ్యులుగా రాజ్‌కుమార్, ఆర్ముగం,కౌన్సిలర్లు సోమశేఖర్, జీవీమాల,సెల్వరాజ్, సురేష్, వేలు, జాకీర్, నేతలు ప్రతాప్, కన్నన్, సాంబశివం,డా॥ వెంకటేష్, త్రిలోక్‌లను నియమించారు. ఇదిలా ఉండగా పార్టీలో సమర్ధత, సామాజిక సమతుల్యం కోసం పార్టీ పట్టణ, మండల కమిటీలు, అనుబంధ విభాగాల నాయకత్వాల్లో మార్పులు చేర్పులు చేసే అధికారాన్ని సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌కు కట్టబెట్టారు. కాగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నెలలో 15 రోజుల పాటు కుప్పంలోనే ఉంటూ పార్టీ వ్యవహారాలు పరిశీలిస్తారని తెలిసింది. లక్ష లక్ష్యం కార్యక్రమంతో జనంలోకి : 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు కుప్పంలో లక్ష మెజార్టీ సాధించేదుకు గాను పార్టీ శ్రేణులు ఇక్కపై క్షేత్రస్థాయిలో ప్రచారాలు చేయనున్నాయి. ఇప్పటికే ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టిన తెదేపా శ్రేణులు ఈ కార్యక్రమం ముగిసాక మరలా నేరుగా ప్రజల వద్దకే వెళ్లబోతున్నారు. గతంలో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు 'లక్ష లక్ష్యం' కార్యక్రమం త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలో కీలకమైన సమన్వయ కమిటీలో ప్రక్షాళన చేసి పాత కొత్త నేతలతో నూతన కమిటీని నియమించడం పార్టీ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# చట్టబద్ధతలేని సిపిఎస్‌పై న్యాయస్థానంలో సవాలు చేస్తాం

### ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ

**సచివాలయం, ఏప్రిల్27, ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన వారంలోనే ఉద్యోగుల ప్రధాన సమస్యగా ఉన్న సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన సీఎం జగన్ నాలుగేళ్లు గడిచినా పరిష్కరించలేదని ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీపై ఎటువంటి స్పందన లేదన్నారు. చట్టబద్ధతలేని సీపీఎస్‌పై న్యాయస్థానంలో పోరాడతామన్నారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను కేవలం జీవో ద్వారానే అమలు చేస్తున్నారని ఎటువంటి చట్టం చేయలేదన్నారు. సీపీఎస్‌పై అవగాహన లేకుండా నాడు జగన్ నాడు సీపీఎస్ రద్దు హామీ ఇచ్చారని తాము భావించడం లేదని తెలిపారు. మూడేళ్లుగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. సీపీఎస్ చట్టబద్ధతను హైకోర్టులో సవాలు చేస్తామని స్పష్టం చేశారు.



# నందవరం మోడల్ స్కూల్లో వార్డెన్ వ్యవహారంపై విచారణ

### - విచారణ తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహావేశాలు

**మర్రిపాడు(నెల్లూరు), ఏప్రిల్27ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం నందవరం మోడల్ స్కూల్లో వసతిగృహవార్డెన్ వ్యవహారంపై గురువారం విచారణ జరిపారు. జిల్లా సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఇ.ఉషారాణి , నెల్లూరు డైట్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తో కూడిన అధికార బృందం విచారణ జరిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి మరో రెండురోజుల్లో ముగియనున్న నేపథ్యంలో అధికారులు తూతూ మంత్రంగా ఈ విచారణ జరపడం పట్ల విద్యాలయంలోని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. నందవరం మోడల్ స్కూల్ వసతిగృహంలో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని తాను ఉంటున్న గదిలో బయటి వ్యక్తితో ఉండడంతో విద్యార్థులు సమాచారం అందించడంతో మర్రిపాడు పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. డిసెంబరు 7న ఈ సంఘటన జరిగింది. సంఘటన జరిగిన నెల రోజుల తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారులు కావలి డిప్యూటీ డిఇఒ సారధ్యంలో విచారణ జరిపారు. ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో విద్యాలయంలో పనిచేసే ఉపాధ్యాయినిలు డ్యూటీలు వేసుకొని హాస్టల్ వార్డెన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల 10వతరగతి, ఇంటర్ పరిక్షలు పూర్తికావడంతో వందల సంఖ్యలో ఉన్న విద్యార్థులు ఇళ్ళకు వెళ్ళిపోయారు. ప్రస్తుతం 8,9 తరగతి చదువుతున్న 9మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఔట్‌సోర్సింగ్ విద్యార్థిని డిసెంబర్ 7నుంచి విధులకు దూరంగా ఉండడం ఆమె స్థానంలో తాత్కాలికంగా వార్డెన్‌ను ఎంపిక చేయడంలో తీవ్ర జాప్యం చేసినా సంబంధిత జిల్లా అధికారుల తీరుపై విద్యాలయ తల్లిదండ్రుల కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర స్థాయిలో నిరసనలు, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం ఉషారాణి నేతృత్వంలోని అధికారుల బృందం తూతూ మంత్రంగా విచారణ జరపడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా నిరసనలు, ఆ ందోళనలు వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ మోడల్‌స్కూల్స్, వసతిగృహాలపై ఒకటిరెండు రోజుల్లో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నందున అధికారులు ఈ తూతూ మంత్ర విచారణ సాగించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఒక కాంట్రాక్ట్ ఉద్యోగినికి జిల్లా అధికారులు వత్తాసుపలుకుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ తక్షణమే సమగ్ర దర్యాప్తుకు ఆదేశించి , విద్యాసంవత్సరం ప్రారంభంలోనైనా కొత్త వార్డెన్‌ను నియమించాలని విద్యాలయ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు , విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

# పది మంది ప్రాణాలు తీసిన నిర్లక్ష్యం

- ముందుజాగ్రత్తలు తీసుకోకుండా పర్యటించారు
- వారం ముందే హెచ్చరికలు చేసిన మావోయిస్టులు
- ఇంటెలిజెన్స్ వైఫల్యం.. దంతెవాడ ఘటనలో తప్పిదాల ప్రభావం



**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్:** చత్తీస్‌గఢ్ దంతేవాడ జిల్లాలో మందుపాతర పేలుడు లో పది డిఆర్‌జీ పోలీసులు, ఒక డ్రైవర్ మృతి చెందిన ఘటనలో పోలీసుల వ్యూహంలో అనేక లోపాలు బయటకు వస్తున్నాయి. ముందు జాగ్రత్తలతో వ్యవహరించి ఉంటే ఇంతటి ప్రాణ నష్టం జరిగేది కాదని తెలుస్తోంది. పైగా సుమారు వారం రోజుల ముందుగానే మావోలు ప్రతీకారం తీర్చుకుంటామని, పోలీసులను మట్టుబెడతామని హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులను అంతమొందించేందుకు పకడ్బందీగా వ్యవహరించడం పోలీసులను తమ ప్రాంతానికి రప్పించడం, మాటు వేసి మట్టుబెట్టడం మావోల వ్యూహంలో ఒక భాగం. ఇది కూంబింగ్ చేసే పోలీసులకు, ఇంటెలిజెన్స్ విభాగానికి స్పష్టంగా తెలుసు. గతంలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయి. ముఖ్యంగా కచ్చా రోడ్లపై శక్తివంతమైన మందుపాతరలను ఉంచి పేల్చడం మవోయిస్టులకు అతి సులుభమైన పని. దీనితో మావోలు సంచరించే ప్రాంతాల్లో తరచూ బాంబ్‌స్క్వాడ్ బృందాలు పర్యటించి మందుపాతరలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేస్తుంటారు. దంతెవాడ జిల్లా దర్భా ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారని ఇంటెలిజెన్స్ విభాగానికి సమాచారం అందింది. దీనితో మంగళవారం సుమారు 200 మంది పోలీసులు దంతెవాడ నుంచి అక్కడికి బయలు దేరారు. బుధవారం ఉదయం సుమారు ఏడు గంటల ప్రాంతంలో అరన్‌పూర్ కు ఏడు కిలోమీటర్ల దూరంలోని నహాడీ గ్రామం వద్ద మావోయిస్టులకు, కూం బింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు కాల్పులు జరిగాయి. అనంతరం అక్కడి నుంచి కొంతమంది పోలీసులు వెనుదిరిగారు. పది వాహనాల్లో సుమారు 70 మంది పోలీసులు తిరిగి దంతెవాడకు బయలుదేరారు. అయితే ఇదంతా మావోయిస్టులు ఒక ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో వ్యవహరించి పోలీసులను అక్కడికి రప్పించారు. తిరుగు ప్రయాణంలో పది వాహనాలు వెళుతుండగా మూడవ వాహనం లక్ష్యంగా మావోయిస్టులు మందుపాతరను పేల్చారు. వ్యాన్ సుమారు పది అడుగులు పైకి లేచి తునాతునాకలై కిందకు పడింది. మందుపాతర ప్రభావానికి ఆ రోడ్డులో గొయ్యి ఏర్పడింది. వెనుక వస్తున్న వ్యానులోని పోలీసులు వెంటనే అప్రమత్తమై కాల్పులు ప్రారంభించారు. మావోల నుంచి కొద్దిసేపు కాల్పులు జరిగాయి. మందుపాతర పేలిన వ్యాన్‌లో ప్రయాణిస్తున్న డిఆర్‌జీ పోలీసులు పది మంది, డ్రైవర్ చనిపోయారు. సాధారణంగా మావోయిస్టుల కదలికలపై సమాచారం అందినప్పుడు ఇంటెలిజెన్స్ పోలీసులు అప్రమత్తమై నిర్ధారించుకునే ప్రయత్నం చేస్తారు. మావోలు పోలీసులను మట్టుబెట్టడానికి ఇలాంటి సమాచారం పోలీసులకు ఏదో ఒక మార్గంలో చేరవేస్తారు. ఒకేసారి రెండు వందల మంది పోలీసు బలగాలు ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లినప్పుడు రోడ్డు మార్గాన్ని ముందుగానే పరీక్షిస్తారు. బాంబులను గుర్తించే స్క్వాడ్‌లు ముందుగా అక్కడికి చేరుకుంటాయి. రోడ్డు, కల్వర్టులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ముఖ్యంగా మావోల సమాచారం అందుకుని అక్కడికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. ఈ సమయంలో మావోయిస్టులు మాటు వేసి మట్టుబెట్టే అవకాశాలు అధికంగా ఉంటాయి. అయితే ఇలాంటి చర్యలను ఈసారి అధికారులు తీసుకోలేదని తెలుస్తోంది. గతంలో కూడా దంతెవాడలో సుమారు 21 మంది పోలీసులను మావోయిస్టులు ఇదే విధంగా ఎరవేసి మట్టుబెట్టారు. ఈ ఘటన తరువాత పోలీసులు అప్రమత్తతతో వ్యవహరించే వారు. అయితే ఈసారి ఎందుకు వ్యవహరించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

# అమెరికా నుంచి ఏలూరు చేరిన సాయేష్ మృతదేహం

**ప్రభాతవార్త-ఏలూరు** అమెరికాలో జరిగిన దుండగుల కాల్పుల్లో మృతి చెందిన వీర సాయేష్ మృతదేహం వారం రోజుల అనంతరం ఏలూరులోని స్వగృహానికి చేరుకుంది. ఎప్పుడెప్పుడు తమ కుమారుడి మృతదేహం ఏలూరు చేరుకుంటుందా అని ఎదురుచూస్తున్న కుటుంబీకులు సాయేష్ మృతదేహం చూసేసరికి శోకసంద్రంలో మునిగిపోయారు. అదే విధంగా సాయేష్ మృతిపై ఆ ప్రాంతమంతా దుఖంలో మునిగిపోవడంతో ఆ సన్నివేశం చూసిన వారి కంట కన్నీరు చమర్చాయి. ఏలూరు నగరంలోని అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన వీర సాయేష్ (24) కుటుంబ సభ్యుల కోరిక మేరకు 2021వ సంవత్సరం నవంబర్ నెలలో ఎంఎస్ చదివేందుకు అమెరికా వెళ్ళాడు.



అక్కడ క్లీవ్లాండ్ యూనివర్శిటీలో తన విద్యను కొనసాగిస్తూ ఒహోయోలోని ఫ్రాంక్లింటన్ 1000 వెస్ట్ బ్రాడ్ స్ట్రీట్‌లోని షెల్ గ్యాస్ స్టేషన్‌లో పార్టైం ఉద్యోగం చేస్తున్నాడు. ఈ తరుణంలో ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి 12.50 గంటలకు కొందరు దుండగులు దోపిడీకి పాల్పడేందుకు ప్రయత్నించగా విధి నిర్వహణలో వున్న సాయేష్ దానిని అడ్డుకున్నాడు. దీంతో వెంటనే దుండగులు తమ వెంట తెచ్చుకున్న పిస్టల్‌తో కాల్పులు జరపగా సాయేష్ అక్కడికక్కడే కుప్పకూలిపోయి ప్రాణాలు కోల్పోయాడు. అయితే సాయేష్ తండ్రి ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి పదవీ విరమణ పొందారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు సాయేష్ బ్యాంకులో రూ.30 లక్షలు విద్యా రుణం పొంది ఉన్నత చదువుల కోసం అమెరికా దేశానికి వెళ్ళాడు. మరో రెండు నెలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉన్నత ఉద్యోగంలో స్థిరపడి కొడుకు ప్రయోజకుడై తిరిగి వస్తాడనుకుని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఆ కుటుంబానికి నిరాశే మిగిలింది. మరో రెండు వారాల్లో ఉద్యోగం మానివేయాలనుకునే సాయేష్‌ను అంతలోనే మృత్యువు కభళించిందని కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించడం అందరినీ కంటతడి పెట్టించింది. అమెరికా దేశం రాయబార కార్యాలయం నుండి అన్ని అనుమతులు పొందిన పిదప 27వ తేదీ ఉదయం హైదరాబాద్‌కు సాయేష్ మృతదేహాన్ని తరలించారు. అక్కడ ఎయిర్‌పోర్టులో కుటుంబ సభ్యులకు అధికారిక అనుమతులు తీసుకుని సాయేష్ మృతదేహాన్ని అప్పగించడంతో గురువారం సాయంత్రం మృతదేహాన్ని ఏలూరు నగరంలోని అశోక్‌నగర్‌లో గల స్వగృహానికి తరలించారు. సాయేష్ అంత్యక్రియలు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బంధువుల సందర్శనార్ధం సాయేష్ మృతదేహాన్ని గురువారం ఏలూరులోని స్వగృహంలో వుంచి శుక్రవారం అంతిమ సంస్కారాలకు పాలకొల్లు తీసుకువెళతారు.

### ఎన్నికలు ప్రజలవి, వారిదే నిర్ణయమన్న లింకన్ మాటలు నిజంగా గొప్పవి

# - అందుకే పాలనపై జనం అసంతృప్తి

# అన్ని రాజకీయ పక్షాలపై ద్వేషంగా మారకూడదు

### ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** దేశంలోని గాని ఏదైనా రాష్ట్రంలో గాని ప్రజా ప్రభుత్వాల పాలనపై అసంతృప్తి పెల్లుబికినప్పుడు జనం రాజకీయాలపైన రాజకీయ పక్షాలపైన విరుచుకుపడుతుంటారు. సరైన పరిపాలన అందించలేని ఆయా పాలకపక్షాలపై ప్రజలు నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామిక హక్కు కాని కొన్ని సందర్భాల్లో జనం మొత్తంగా రాజకీయాలను రాజకీయపార్టీను దుయ్యబడుతూ ప్రజాస్వామ్యానికి పార్టీల వల్లే కీడు జరుగుతున్నట్లు మాట్లాడడం అభిలషణీయం కాదు రాజకీయ పార్టీల ఉనికి ప్రజలాదరణ మద్దతుపై ఆధారపడి ఉంటుంది. ఓటర్లే నాయకులను లేదా ప్రజా ప్రతినిధులను (చట్టసభల సభ్యులను) ఎన్నుకుంటారు ఎన్నికల ప్రక్రియ ప్రజలకు తమకు నచ్చిన పార్టీలను నేతలను గద్దెనెక్కించానికి చక్కటి అవకాశం ఇస్తోంది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఓటర్లకు ఎనలేని అధికారాలు అందిస్తున్నాయి. కొన్ని శతాబ్దాలుగా ప్రపంచంలో ఉన్న పరిస్థితులను బట్టి అనేక రాజకీయపక్షాలు అధికారం కోసం పోటీపడే బహుళపక్ష ప్రజాస్వామ్యం అవసరం ఇంకా ఉంది. పార్టీ రహిత ప్రజాస్వామ్యం మెరుగైనదని ప్రఖ్యాత రాడికల హ్యూమనిస్టు ఎంఎన్‌రాయ్ వాదించినా ఇప్పటికిప్పుడు పార్టీలు లేన ప్రజాస్వామ్యం వ్యవస్థలో సైతం సాధ్యం కాదు, శాంతియుత పద్ధతిలో పాలకపక్షాలను మార్చడానికి ప్రజలకు రాజ్యాంగం అవకాశం కల్పించింది. ఎలాంటి హింసకు ఆస్కారం లేకుండా దేశంలో ఆరో లోక్‌సభ ఎన్నికల్లో (1977) ప్రజలు సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్న పాలకపార్టీని (భారత జాతీయ కాంగ్రెస్) అధికారం నుంచి తొలగించి కొత్త రాజకీయపక్షానికి (జనతాపార్టీ) అవకాశం కల్పించారు. కొత్త రాజకీయపక్షం అంతర్గత కీచులాటలతో హస్తినలో ప్రభుత్వం నడపలేక మూడు సంవత్సరాల లోపే కుప్పకూలిపోయింది. దీంతో ఆగ్రహించిన భారత ఓటర్లు 1980లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీకే అధికారం కట్టబెట్టారు. 1956 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఓడించిన జనం కొత్త ప్రాంతీయ పక్షానికి అధికారం అప్పగించారు. అప్పటినుంచి ఏపీలో రెండు ప్రధాన పార్టీ మధ్య ఎన్నికల ద్వారా అధికారం కోసం పోటీ జరుగుతోంది. ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించేది రాజకీయపక్షాలే ? అన్ని ప్రాంతాల్లోనూ జాతీయ పక్షాలకు పోటీగా ప్రాంతీయ రాజ కీయ పార్టీలు బల పడుతూ అవి స్థానిక ప్రజల ఆకాంక్షలకు తగి నట్టు పరిపాలన అంది స్తున్నాయి. ఫలితంగా దాదాపు ప్రతి రాష్ట్రం లోనూ ఐదేళ్లకో పదేళ్ళకో, పదిహేనేళ్లకో లేదా 20ఏళ్ళకో అధికారం ఒక పార్టీ నుంచి మరో పార్టీ చేతుల్లోకి ప్రశాంతంగా బదిలీ అవుతోంది. వివిధ రాజకీయపక్షాలకు తమకంటూ సొంత అజెండా కార్యక్రమాలు, రాజకీయ సిద్ధాంతాలు ఎన్నికల ప్రణాళిక ఉన్న కారణంగా ప్రజలకు ప్రతి ఎన్నికల్లోనూ ప్రత్యామ్నాయాలు కనిపిస్తున్నాయి. అధికారం తేదా పరిపాలన లేన గమ్యం చేరడానికి రాజకీయపక్షాలే ప్రధానరహదారులుగా ప్రజలకు ఉపకరిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అంటే వారు స్వయంగా తమను తాము పరిపాలించుకోలేరు. కావున ప్రభుత్వ వ్యవస్థను నడిపే ప్రజా ప్రతినిథులను ఎంపికచేసి చట్టసభలకు పంపిస్తారు. ప్రజా ప్రతినిధులు రాజకీయ పక్షాల ప్రతినిధులుగా గాక స్వతంత్ర అభ్యర్థులుగా గెలిస్తే అంతా గందరగోళం అవుతుందనే అంచనాతోనే ఓటర్లు 95శాతానికి పైగా నియోజకవర్గాల్లో పార్టీల టికెట్‌పై పోటీకి దిగే అభ్యర్థులనే గెలిపిస్తున్నారు. మొదటి వరకూ జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో గెలిచే స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య విపరీతంగా తగ్గిపోయింది 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఏ ఒక్కరూ గెలవలేదు. ఎన్నికల ప్రక్రియ ద్వారా నడిచే ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలకు రాజకీయాలకు కీలక ప్రాధాన్యం ఉంది రాజకీయలు పార్టీ నాణ్యత పెరగాలని ప్రజలు కోరుకుంటూ ఆ మేరకు ఒత్తిడి తీసుకురావాలేగాని రాజకీయపక్షాలు లేని పరిస్థితిని కోరుకోకూడదు అందుకే అమెరికా 16వ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ (1809-1885) దాదాపు రెండు శతాబ్ధాల క్రితమే ఎన్నికలకు ఉన్న ప్రాధాన్యంపై మాట్లాడుతూ ఎన్నికలు ప్రతిబింబిస్తాయి. చలిమంట ముందు వారు శరీరం వెనుక భాగానికి మంట తగిలేలా కూర్చుని వీపులు కాల్చుకోవాలని నిర్ణయించుకుంటే కాలిన గాయాలతో వారు కూరోచ్వాల్సి ఉంటుంది అంటూ వ్యాఖ్యానించారు.



# వైఎస్ జగన్‌లో కనిపిస్తున్న కొత్తదనం

### - క్యాడర్‌లో పెరుగుతున్న జోష్ - రెండు గంటలకుపైగా నేతలతో భేటి

### - సమస్యలను శ్రద్దగా ఆలకించిన సిఎం - అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు

**అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలో కొత్తదనం కనిపిస్తోంది. గతంతో పోల్చుకుంటే మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇక నుంచి వైసీపీ క్యాడర్‌లో జోష్ నింపే విధంగా వారితో మమేకమై పనిచేసేటట్లు ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. పార్టీ కీలక నేతలే కాకుండా ద్వితీయ, జిల్లా స్థాయి నాయకుల సమస్యలను, వారి సూచనలను సీఎం ఓపికగా వింటుండటం విశేషంగా పార్టీ శ్రేయోభిలాషులు చెబుతున్నారు. ముఖ్యమైన సమస్యలను స్థానిక నేతలు లేవనెత్తినప్పుడు జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులకు అక్కడికక్కడే సీఎం ఆదేశాలు ఇస్తున్నారు. రాష్ట్రస్థాయిలో చేయాల్సిన పనులు ఉంటే తన ద్వారా ఫాలోఅప్ చేయాలని తన పిఎలకు, పిఎస్‌లకు చకచక సీఎం ఆదేశాలు ఇవ్వడం చర్చనీయంశగా మారింది. ఇందుకు ఉదాహరణ అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పలలో బుధవారం జరిగిన సీఎం పర్యటనే ఇందుకు ఉదాహరణగా పార్టీ వర్గీయులు చెబుతున్నారు. నార్పలలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం కింద రాష్ట్రంలోని విద్యార్థులకు బటన్ నొక్కి వారి ఖాతాలకు డబ్బులు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో సీఎం పాల్గొని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం చేసిన పథకాలను వివరంగా వివరించి వారిని ఆకట్టుకునే విధంగా సీఎం మాట్లాడటం గమనార్హం. బహిరంగ సభ ముగిసిన తర్వాత హెలీప్యాడ్ వద్ద జిల్లా స్థాయి నాయకులతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు, ఇతర ముఖ్యమైన నాయకులతో దాదాపు 2 గంటలకుపైగానే సీఎం ఓపికగా మాట్లాడి వారి సమస్యలు విని పార్టీ బలోపేతం కోసం వారి సూచనలు విని, వారి భుజం తట్టి సీఎం చక్కగా మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. సీఎం మాట్లాడిన తీరుతో వైసీపీ నాయకులు ఆనందానికి గురవుతున్నారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ కొనసాగిస్తే పార్టీ నాయకుల్లో జోష్ మరింత పెరుగుతుందని అభిప్రాయ పడుతున్నారు. నార్పల హెలీప్యాడ్ వద్ద ప్రత్యేకంగా వేసిన టెంటులో పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులతో బొకేలను స్వీకరించి వారు మనస్సు విప్పి మాట్లాడే విధంగా సీఎం అవకాశం కల్పించారు. కేవలం ఫోటోలకే ఫోజులు ఇవ్వకుండా ప్రతి ఒక్కరితో రెండు మూడు నిమిషాలు టైం కేటాయించిన వారు కూడా ఉన్నారు. నార్పలలోనే దాదాపు 180 నుంచి 200 దాకా ద్వితీయ శ్రేణి నాయకులు, జిల్లాస్థాయి నాయకులు సీఎంను కలుసుకోవడం విశేషం. మొదట్లో ముందుగా 120 మందికి మాత్రమే పాసులు ఇచ్చినప్పటికీ చివరకు ఆ పాసుల సంఖ్య 200లకు చేరినట్లు తెలియవచ్చింది. జిల్లా కలెక్టర్ గౌతమితోపాటు, ఆర్డిఓ కూడా అర్జీ దారుల సమస్యలను బట్టి కూడా చివరి నిమిషంలో పాసులు తీసుకుని సీఎంను కలిసిన వారు కూడా ఉన్నారు. మొదట్లో శింగనమల నియోజకవర్గం వారికి మాత్రమే సీఎంను కలిసే విధంగా ఏర్పాటు చేశారు. అయితే చివరకు ఇతర నియోజకవర్గాలకు చెందిన క్రియాశీలక నాయకులు, ఇతర ముఖ్యులు కూడా సీఎంను కలిసేందుకు పాసులు ఇవ్వాల్సి వచ్చింది. శింగనమలతోపాటు అనంతపురం, తాడిపత్రి, రాప్తాడు, గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన వారు సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. శింగనమల, అనంతపురం అర్బన్ నియోజకవర్గం వారే ఎక్కువ మంది సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. కొంత మంది సీఎం రిలీఫ్ ఫండ్, ఇతర ఆరోగ్య సమస్యలు, సామాజిక సమస్యలపైన దాదాపు 30 మంది సీఎంను కలిసినట్లు తెలియవచ్చింది. సీఎంను కలిసేందుకు పాసులు తీసుకున్న ద్వితీయ శ్రేణి, జిల్లాస్థాయి నాయకుల్లో మెజార్టీ సంఖ్య ఎలాంటి అర్జీలు లేకుండా అభిమానంతో సీఎంను కలవడానికి వచ్చి సీఎంతో చక్కగా మాట్లాడి సంతృప్తి చెందినట్లు తెలుస్తోంది. సీఎంకు తమ అభిప్రాయాలను మనస్సు విప్పి చెప్పేందుకు అవకాశం రావడంతో వారి ఆనందానికి హద్దులు లేవని ఓ ప్రజాప్రతినిధి అభిప్రాయ పడ్డారు. కొందరు ద్వితీయ శ్రేణి నాయకులైతే మరింత చొరవ తీసుకుని ఇక ఎలక్షన్స్ వన్ ఇయర్ మాత్రమే ఉన్నాయి, ఇక నుంచి మీరు జనంలో ఉండాలని, పార్టీ క్యాడర్‌ను ఎక్కువగా కలుసుకోవాలని సీఎం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలియవచ్చి ంది. మరికొందరైతే దివంగత నేత వైఎస్ఆర్ తరహాలో రచ్చబండ లాంటి కార్యక్రమాన్ని ఏదో ఒక పేరుతో చేపడితే బాగుంటుందని సూచనలు చేసినట్లు తెలిసింది. కొందరైతే మధ్యలో నిలిచిపోయిన హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చొరవ చూపాలని కూడా విన్నవించినట్లు తెలిసింది. రాబోయే ఎన్నికల్లో స్థానికేతరులకు టికెట్లు ఇవ్వకుండా స్థానికులకే టికెట్లు ఇవ్వాలని కొందరు విన్నవించుకున్నట్లు సమాచారం. నార్పల సభలో పార్టీ నాయకులను కలుసుకునేందుకు రెండు గంటల సేపు వెచ్చించినట్లే ప్రతి నియోజకవర్గంలోని కింది స్థాయి ముఖ్య నాయకులు క్రియాశీలక కార్యకర్తలను రాబోయే రోజుల్లో కలుసుకుని వారితో ఆప్యాయంగా మాట్లాడితే వైసీపీ క్యాడర్‌కు గ్రామీణ స్థాయిలో కూడా మరింత జోష్ పెరుగుతుందని సీఎం జగన్‌కు నార్పల పర్యటనలో పార్టీ ముఖ్యులు, శ్రేయోభిలాషులు సూచించినట్లు తెలియవచ్చింది.



# ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మలికాగర్గ్

**ఒంగోలు క్రైమ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లాలో వరుస ఇళ్ల చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగలను ప్రకాశం జిల్లా పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ మలికాగర్గ్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.7.70లక్షల విలువ చేసే వస్తువులను రికవరీ చేసినట్లు తెలిపారు. గురువారం ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మలికాగర్గ్ మాట్లాడుతూ ఒంగోలులోని రెండు గృహాలలో, బాపట్ల తదితర ప్రాంతాలలో వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు రాజమండ్రికి చెందిన బాలంగి సురేష్, గుంటూరుకు చెందిన మరి రవికుమార్, గుంటూరుకు చెందిన మరో నిందితుడు కే.అజయ్‌లను ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఒంగోలు గాంధీ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర పై ముగ్గురు నిందితులను ప్రత్యేక పోలీసు బృందం అరెస్టు చేసి చోరీ సొత్తు రికవరి విలువ రూ.7.70లక్షలుగాఎసీ వివరించారు. పై ముగ్గురు నిందితులు ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో లక్ష రూపాయలు విలువైన రెండు లాప్‌ట్యాప్‌లు, ఒంగోలు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో 23 వెండి ఆబరణాలు, సుమారు నాలుగు కిలోల వెండి, 15 గ్రాముల బంగారు గొలుసు 20 గ్రాముల బంగారు హారము, ఐఫోన్, రిస్ట్ వాచ్ వస్తువులను పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. ఒంగోలు పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలపై వస్తున్న ఫిర్యాదుల మేరకు ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాల మేరకు క్రైమ్ ఏఎస్పీ శ్రీధర్‌బాబు సూచనల మేరకు ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు ఆధ్వర్యంలో ఒంగోలు సీఐ టి.వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ఎస్సై మురళీ వారి సిబ్బందితో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలకు చెక్ పెట్టారు. పై ముగ్గురు దొంగలు ఒంగోలు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్నట్లు ఆయా స్టేషన్ల పరిదిలో సదరు నిందితుల అరెస్టులో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు.




# బండారు రామారావు సతీమణి మృతి

### - పలువురి సంతాపం

**అద్దంకి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** అభినవ హరిశ్చంద్రునిగా పేరు గాంచి, అద్దంకికే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన బండారు రామారావు తెలుగు నాటక అభిమానులకు, ప్రజలకు సుపరిచితులు. ఆయన సతీమణి బండారు సుశీల కూడ నాటక రంగంలో చంద్రమతి పాత్రలో తనదైన శైలిలో నటించి, అభినవ చంద్రమతిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్నారు. బండారు సుశీల(87) గురువారం సాయంత్రం నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం మండలం రేపాల గ్రామంలో తుదిశ్వాస విడిచారు. రామారావు మృతి అనంతరం ఈమె నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డి పాలెం మండలం రేపాల గ్రామంలో ఉంటున్నారు. ఈమె బండారు రామారావు సతీమణి కావడం ఒక గుర్తింపు అయితే అభినవ చంద్రమతిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగా, మరో నాటకరంగ కళాకారుడు రేబాల రమణ గారికి అక్క కావడం మరో గుర్తింపు. ఈమె చంద్రమతి పాత్రలో దేశంలోనే కొన్ని వేల ప్రదర్శనలు ఇచ్చి అవార్డు, రివార్డులు అందుకొంది. గత నెలలో తెనాలి నాటక సంఘం వారు ఉగాది సందర ్బంగా బండారు సుశీలను ప్రత్యేకంగా ఉగాది పురస్కారం అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈమె మృతితో నాటక రంగ అభిమానులను కళాకారులు, అద్దంకి బండారు బ్రదర్స్,సంతాపాన్ని తెలియజేశారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# లక్ష్య సాదనే భగీరథ యత్నం :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం.ఏప్రిల్ 27. ప్రభాతవార్త : ఒక లక్ష్యం ప్రయత్నం చేయడం ద్వారా మంచి సమాజం ఏర్పరచు గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి మహోత్సవము మందిరంలో నిర్వహించిన శ్రీ భగీరథ మహర్షి జయంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా భూమికి తీసుకువచ్చిన ఘనత భగీరథుడికి దక్కుతుందని ,పరోపకారానికి పెట్టింది పేరని, దీక్షకు, సహనానికి అనుకున్నది సాధించారని ఆమె అన్నారు. ఎవరైనా కఠోర ప్రయత్నం చేశారని అంటారని కలెక్టరు తెలిపారు. కష్ట స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆమె స్ఫూర్తిని పొంది ముందుకు సాగాలని కలెక్టరు



నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాధించడం కోసం కోవచ్చునని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు సందర్భంగా జిల్లా కలెక్టరేట్లోని స్పందన సమావేశ మహోత్సవము కార్యక్రమానికి జిల్లా కలెక్టరు కలెక్టరు మాట్లాడుతూ గంగా జలాలను దివి నుండి కలెక్టరు అన్నారు. భగీరథుడు మహా జ్ఞాని ప్రతిరూపమని , ఎంత కష్టమైనా లెక్కచేయకుండా శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే దానిని భగీరథ సాధ్యమైన మైన పనిని సాధించాలంటే భగీరథుని సూచించారు. ఇలాంటి వ్యక్తుల ద్వారా మనం సూచించారు. మనకంటే ముందున్న వారితో పోటీ పడి విజయం సాధించాలనీ ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం భగీరథుడు జయంతి అధికారికంగా ప్రక టించిందని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి తెలిపారు. డి ఆర్ ఓ శ్రీమతి కె. కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం నిర్దేశించుకొని అది ఎంత కష్టమైనా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే విధంగా ముందుకు వెళ్ల డమే అపర భగీరథుని ప్రయత్నం అంటారని ఆమె అన్నారు.పట్టు పట్ట రాదని పట్టుపడితే విడవరాదని అనుకున్న లక్ష్యాలు చేరుకునే విధంగా అది ఎంత కష్టమైన వదలకుండా ప్రయత్నం చేయాలని ఆమె అన్నారు . భగీరథుడు మంచి జ్ఞాని అని ఇతరులకు సహాయపడే వ్యక్తి అని భగీరథుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని డి ఆ ర్ఓ శ్రీమతి కె. కృష్ణ వేణి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ దాసి రాజు , వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జి.గణపతి రావు , జిల్లా అధికారులు,ఇతర నాయ కులు , విద్యా ర్థిని,విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో సమీకృత ఆర్థిక భవన నిర్మాణం

## -ఏలూరులో రూ.10 కోట్లతో నిర్మించిన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి బుగ్గన




ప్రభాతవార్త-ఏలూరు : ఆహ్లాదకర వాతావరణంలో చాలా అనుకూలమైన పని వాతావరణం కల్పిస్తూ సుమారు రూ.10 కోట్లతో సమీకృత ఆర్థిక భవనాన్ని అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రూ.10 కోట్లతో నిర్మించి అన్ని వసతులు కల్పించి జిల్లా సమీకృత ఆర్థిక భవనాన్ని గురువారం రాష్ట్ర మంత్రి రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి. సత్యనారాయణ, ఖజానా డైరెక్టర్ కెవి.మోహనరావు, డైరెక్టర్ ఆఫ్ వర్క్ అక్కౌంట్స్ సి హెచ్ కె. మల్లేశ్వరరావు, ఏపిసిఎఫ్ఎస్ఎస్ సిఇఓ బి. సునీల్ కుమార్ రెడ్డి, ఎపిజిఎస్ఐ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరావు, స్టేట్ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్, ఆ పాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి సి.దీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మంత్రి బుగ్గన భవనంలోని ఖజానా, ఎపిజిఎల్ఎస్ఐ, స్టేట్ ఆడిట్, స్టేట్ ఆడిట్ రిలీఫ్ అక్కౌంట్స్, తదితర ఆర్థిక విభాగాల కార్యాలయాలను పరిశీలించి ఉద్యోగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఆర్కిటిక్ ప్రమాణాలతో వివిధ శాఖల భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆరి క్కటెక్చరల్ బోర్డు (ఏపిఎస్టి)ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఆయా ప్రభుత్వ భవనాలు వినియోగం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్మాణాత్మక పద్ధతి ప్రకారం డిజైన్ రూపొందించి నిర్మించడం జరుగుతుందన్నారు. గత కట్టదాలకు ప్రస్తుత కట్టడాలకు ఎంతో వ్యత్యాసం కనబడుతుందన్నారు. ఏసీలపై పూర్తిగా ఆధార పడకుండా తాజా గాలి, వెలుతురు వచ్చేలా భవన నిర్మాణాలు వుంటాయన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఈ పద్ధతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం. జరిగిందన్నారు. గతంలో ఇంత సూక్ష్మంగా ఆలోచించే పరిస్థితి లేదన్నారు. ఆర్అండ్ బి శాఖ పరిధిలోని ఆర్కిటెక్ విభాగ పరిశోధన ప్రమాణాల మేరకు భవనాలతో పాటు అందులోని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు ఉత్తమ సేమలు అందించేందుకు వీలగా కూర్చునే కుర్చీల నుండి ప్రతి ఒక్క ఫర్నిచరు నాణ్యతా ప్రమాణాల మేరకే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో భవనాలు నిర్మించడమే కాకుండా గత ప్రభుత్వం చేపట్టి అసంపూర్తిగా మిగిల్చిన భవనాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందులోనే ఏలూరులోని సమీకృత ఆర్థిక శాఖ భవన సముదాయమని ఆయన తెలుపుతూ సుమారు 26,500 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఈ భవనంలో వివిధ ఆర్థిక శాఖలకు సంబంధించిన విభాగాలు ఇక్కడి నుండే పనిచేయబోతున్నాయని వివరించారు. ఏలూరులో గతంలో ఖజానా, అడిట్, బీమా, ఇలా వివిధ విభాగాలు వేర్వేరు చోట్ల నుంచి పనిచేసేవని ఇప్పుడు వాటన్నింటినీ కలెక్టరేట్ ప్రాంగణంలో ఒకే భవనంలో సమీకృతంగా ఏర్పాటు అయ్యాయని, దీని వల్ల ఆయా విభాగాలు మరింత బాగా సేవలందించేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో కె.పెంచల్ కిషోర్, జిల్లా ఖజానా అధికారి టి. కృష్ణ, ఎపిజిఎల్ ఐ ఉప సంచాలకులు డి. అశోక్, రాష్ట్ర ఆడిట్ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు బి.చిన్నపురెడ్డి, చెల్లింపులు, గణాంకాల అధికారి ఎస్.నరేష్ కుమార్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ శ్రీలక్ష్మి, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎస్ఇ ఎం.సదాశివరావు, డిఆర్డీఏ పిడి ఆర్. విజయరాజు, సిపిఓ శ్రీనివాసరావు, ఎన్జిఓ సంఘ జిల్లాధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, జేఏసి చైర్మన్ ఆర్ఎస్. హరనాథ్, ఏలూరు తహశీల్దార్ బి.సోమశేఖర్, పలువురు ఎన్జిఓ నాయకులు పాల్గొన్నారు.




# పళ్ళు తినాలంటే మండే కాలమే....



## - వేసవిలో అన్ని పళ్ళకు సీజన్





ప్రభాతవార్త నరసాపురం: వేసవి కాలంలో ఎండలో గుక్కెడు నీళ్లు దొరకకపోవచ్చు. కానీ ఏదో ఒకచోట దోసెడు పళ్ళు మాత్రం దొరుకుతాయి. వేసవి ప్రత్యేకత అది. పనస సపోటా ద్రాక్ష తోపాటు పళ్ళ రసాల్లో రారాజైన మామిడి కూడా ఈ సీజన్లో దొరకటం అమృతం దొరికినట్లుగానే ఉంటుంది. ఎండలు కాస్త ఇబ్బంది పెట్టిన పంటికి మాత్రం తీయతీయగా పుల్ల పుల్లగా చక్కటి పళ్ళు మాత్రం దొరుకుతాయి. ఒకప్పుడు ముంజలు అంటే పొలాల్లో తిరిగి ఎవరో ఒకరిని పట్టుకొని తాడిచెట్టు ఎక్కించి ముంజలు కో యించేవారు. కానీ ఇప్పుడు ఎంత గొప్ప నగరమైనా మంచి ముంజులు ఖరీదుకు దొరుకుతున్నాయి. కొన్ని రకాల విటమిన్లుకు వేసవిలో దొరికే పళ్ళు కీలకంగా ఉన్నాయి. ముఖ్యంగా మామిడి మధుర ఫలంగా పేరు పడింది. మొగల్తూరు మామిడి పేరు చెబితేనే నోరూరుతుంది. సీజన్లో నూజివీడు రసాలు మొగల్తూరు బంగినపల్లి సీతారాంపురం పెద్ద రసాలు తినాల్సిందే. వాటి రుచి తెలిసిన వారు ఎంత దూరంలో ఉన్నా అవి ఎంత ఖరీదైన కోరి మరీ తెప్పించుకొని తింటారు. అందుకే నోటికో రుచి అన్నారు.



# ఏలూరు చేరుకున్న అమెరికాలో కాల్పుల్లో మృతి చెందిన సాయేష్ మృతదేహం

## - నేడు పాలకొల్లులో అంతిమ సంస్కారాలు

ప్రభాతవార్త-ఏలూరు : అమెరికాలో జరిగిన దుండగుల కాల్పుల్లో మృతి చెందిన వీర సాయేష్ మృతదేహం వారం రోజుల అనంతరం ఏలూరులోని స్వగృహానికి చేరుకుంది. ఎప్పుడెప్పుడు తమ కుమారుడి మృతదేహం ఏలూరు చేరుకుంటుందా అని ఎదురుచూస్తున్న కుటుంబీకులు సాయేష్ మృతదేహం చూసేసరికి శోకసంద్రంలో మునిగిపోయారు. అదే విధంగా సాయేష్ మృతిపై ఆ ప్రాంతమంతా దుఖంలో మునిగిపోవడంతో ఆ సన్నివేశం చూసిన వారి కంట కన్నీరు చమర్చాయి. ఏలూరు నగరంలోని అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన వీర సాయేష్ (24) కుటుంబ సభ్యుల కోరిక మేరకు 2021వ సంవత్సరం నవంబర్ నెలలో ఎంఎస్ చదివేందుకు అమెరికా వెళ్ళాడు. అక్కడ క్లీవ్లాండ్ యూనివర్శిటీలో తన విద్యను కొనసాగిస్తూ ఒహాయోలోని ఫ్రాంక్లింటన్ 1000 వెస్ట్ బ్రాడ్ స్ట్రీట్లోని షెల్ గ్యాస్ స్టేషన్లో పార్టైం ఉద్యోగం చేస్తున్నాడు. ఈ తరుణంలో ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి 12.50 గంటలకు కొందరు దుండగులు దోపిడీకి పాల్పడేందుకు ప్రయత్నించగా విధి నిర్వహణలో వున్న సాయేష్ దానిని అడ్డుకున్నాడు. దీంతో వెంటనే దుండగులు తమ వెంట తెచ్చుకున్న పిస్టల్తో కాల్పులు జరపగా సాయేష్ అక్కడికక్కడే కుప్పకూలిపోయి ప్రాణాలు కోల్పోయాడు. అయితే సాయేష్ తండ్రి ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి పదవీ విరమణ పొందారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు సాయేష్ బ్యాంకులో రూ.30 లక్షలు విద్యా రుణం పొంది ఉన్నత చదువుల కోసం అమెరికా దేశానికి వెళ్ళాడు. మరో రెండు నెలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉన్నత ఉ ద్యోగంలో స్థిరపడి కొడుకు ప్రయోజకుడై తిరిగి వస్తాడనుకుని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఆ కుటుంబానికి నిరాశే మిగిలింది. మరో రెండు వారాల్లో ఉద్యోగం మానివేయాలనుకునే సాయేషన్ను అంతలోనే మ త్యువు కభళించిందని కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించడం అందరినీ కంటతడి పెట్టించింది. అమెరికా దేశం రాయబార కార్యాలయం నుండి అన్ని అనుమతులు పొందిన పిదప 27వ తేదీ ఉదయం హైదరాబాద్కు సాయేష్ మృతదేహాన్ని తరలించారు. అక్కడ ఎయిర్పోర్టులో కుటుంబ సభ్యులకు అధికారిక అనుమతులు తీసుకుని సాయేష్ మృతదేహాన్ని అప్పగించడంతో గురువారం సాయంత్రం మృతదేహాన్ని ఏలూరు నగరంలోని అశోక్ నగర్



లో గల స్వగృహానికి తరలించారు. సాయేష్ అంత్యక్రియలు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బంధువుల సందర్శనార్ధం సాయేష్ మృతదేహాన్ని గురువారం ఏలూరులోని స్వగృహంలో వుంచి శుక్రవారం అంతిమ సంస్కారాలకు పాలకొల్లు తీసుకువెళతారు.

# శ్రీ వెంకట సాయిబాబా అఖండ అన్న సమారాధన..



భీమవరం టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లా భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీ వెంకట సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవం సందర్భంగా మూడవరోజు మందిరం వ్యవస్థాపక చైర్మన్,కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు మల్లినీడి తిరుమలరావు శ్రీ వెంకట సాయిబాబా వారికి గణపతి పూజ పుణ్యాహవాచనం, అన్నరాధన,విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకట సాయిబాబా వారికి జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ బాబా వారికి విశేష పూజలు నిర్వహించి ఆయన చేతుల మీదుగా బాబా వారికి అన్నాభిషేకం జరిపించారు. అనంతరం కాపు సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు మాజీ హోమ్ మినిస్టర్, మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య గారి చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానంలో సుమారు ఐదు వేల నుండి ఆరు వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమంలో పిప్పళ్ళ ప్రసాద రావు బృందం శ్రీ సాయి సంకీర్తన పాటలు భక్తులను అలరించారు. లిఅనంతరం ఉంగుటూరు ఇంఛార్జి పచ్చమట్ల ధర్మరాజు గారిచే ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంకర్లను శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మరియు ఇన్చార్జిలు నాయకులు ప్రారంభించారు. లిలిఈ కార్యక్రమానికి విచ్చేసిన జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ లను మల్లినీడి తిరుమలరావు సాలువా కప్పి వెండిగ్లాసు బాబావారి చిత్రపటంతో సత్కరించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ పురవీధుల్లో బాబా వారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు,భీమవరం నియోజకవర్గం ఇంఛార్జి కొటికలపూడి గోవిందరావు, పీఏసీ సభ్యులు కనకరాజు సూరి, జనసేన పార్టీ నియోజకవర్గాల ఇన్చార్జిలు బొలిశెట్టి శ్రీనివాస్,, మేక ఈశ్వరయ్య, పితాని బాలకృష్ణ, జుత్తుగ నాగరాజు, పచ్చమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, కందుల దుర్గేష్,ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శిఘంటాషల వెంకటలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్ర శేఖర్, జనసేన పార్టీ ఎంపీటీసీలు నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, జన సైనికులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తి తో కార్మిక వ్యతిరేఖ విధానాలు తిప్పికొట్టాలి

భీమవరం టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను మేడే స్ఫూర్తితో తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జేఎన్వి గోపాలన్ పిలుపునిచ్చారు గురువారం నాడు సిఐటియు భీమవరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే ప్రిపరేషన్ విస్తృత సమావేశం సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎస్. సిరీస్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక చట్టాలు మార్పులు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తెచ్చారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగాన్ని మూసివేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్న మోడీ విధానాలను వ్యతిరేకించాలన్నారు కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు నేడు మోడీ ప్రభుత్వం హరిస్తుందని విమర్శించారు రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మోడీ ప్రభుత్వం విధానాల అమలు చేస్తుందని దీని ద్వారా కార్మిక వర్గం తీవ్ర నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఎత్తివేసి కార్మికులకు అన్యాయం చేశారు అన్నారు రాష్ట్రంలో కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు జరగడంలేదని రానున్న రోజుల్లో కార్మికుల హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు సిఐటియు భీమవరం పట్టణ కార్యదర్శి బి వాసుదేవరావు మాట్లాడుతూ మే 1 జరుగుతున్న మే డే సభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కల్పిండి సత్యనారాయణ ,పిన్నింటి శ్రీను, నీలాపు రాజు మెడికల్ రిప్స్ శ్రీనివాసరావు పి కృష్ణ, మా వుళ్ళు పి. సంసోను టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# నూతన పెట్రోలు బంక్ ప్రారంభించిన హోంమంత్రి తానేటి వనిత



పోలవరం ప్రభాత వార్త 27: రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి జైల్ల శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. గురువారం పోలవరం మండలంలో స్థానిక తాహాసిల్దార్ కార్యాలయం సమీపంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన హిందుస్థాన్ పెట్రోలియం బంకుని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తో కలిసి, ఆమె శాస్త్రోక్తంగా పూజాధికాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోమ్ మంత్రి మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగిన నేరస్తులతో ఈ బంకు నిర్వహించబడుతుందని తెలియజేశారు. వివిధ కారణాల వలన జైలుకు వచ్చిన ఖైదీలలో మానసిక పరివర్తన కలిగించేందుకు జైళ్లలో యోగ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యతా శిక్షణా తరగతులు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలా వారి ద్వారా వచ్చే ఆదాయాన్ని వారికి జీతాలుగా వారి కుటుంబానికి అందిస్తున్నామని అని వివరించారు. రాష్ట్రం లో పరిశుభ్రత నిర్వహణలో వైజాగ్ జైలు రెండవ స్థానంలో ఉందని చెప్పారు. జైళ్లలో ఖైదీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నరు అని అన్నారు. ఖైదీలకు కూడా ఆరోగ్యశ్రీ వర్తించేలా చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో జైల శాఖ ఆధీనంలో పరివర్తన చెందిన ఖైదీలతో 16 బంకులు ఇప్పటికి ఉన్నాయని, పోలవరంలో నూతనంగా ఏర్పాటైన బొంకుతో కలిపి 17వ బంకు అవుతుందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పోలవరం మండల జడ్పిటిసి కలుం హేమకుమారి,పోలవరం సర్పంచ్ పొదుం పుష్ప, ఇటుకలకోట పంచాయతీ సర్పంచ్ సున్నం చంద్రమ్మ, వింజురం ఎంపీటీసీ సభ్యులు కుంజం చిట్టెమ్మ, యామల శ్రీదేవి, వైసిపి మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఝాన్సీ రాణి, పోలవరం డిఎస్పి లలిత కుమారి, సీఐ విజయ్ బాబు, తహసిల్దార్ బత్తుల సుమతి, ఎస్సై ఎస్ ఎస్ పవన్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ తాసిల్దార్లు కాజ రమేష్, జైలు శాఖ అధికారులు,వైసీపీ నాయకులు సొబ్బన మోహన్, సిద్ధన వెంకటరత్నం, దత్తి రాంబాబు, మైగపుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి మెలుకువులతో దాళ్వా వరి పంటలో నూక శాతాన్ని తగ్గించుకోండి :

## వ్యవసాయ శాఖ జెడి సూచన

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాలో ఈ దాళ్వా 2022-23 లో యం.టి.యు -1121 , 1153 , 1156 , మరియు పి.ఆర్ -126 వరి రకాలను ఎక్కువగా సాగుచేయటం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ తెలిపారు. ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా, పంట కోత సమయంలో మెరుగైన పద్ధతులు పాటించకపోవడం వలన ధాన్యం మిల్లింగ్ సమయంలో గింజ విరిగిపోయి నూక ఎక్కువగా రావడం గమనించినట్లు వివరించారు. అందువల్ల శాస్త్రవేత్తలు సూచించిన సలహాలను పాటించి నూక శాతం తగ్గించు కోవాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు తమ పంటను కోతకోసే సమయంలో నేలలో కొద్దిగా తేమ వుండేలా చూసుకోవాలని, మరియు చేను ఎండి పోయి నేల నెరకొట్టినపుడు పంట కోస్తే నూకలు ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. వెన్నులో 80-90% శాతం గింజలు పసుపురంగుకు మారుతున్నప్పుడు పంటను కోయాలన్నారు. పూర్తిగా ఎండిపోయే వరకు చేనుపై ఉంచకూడదని సూచించారు. వరి పంటను కోసే 10 రోజుల ముందు మాత్రమే పొలంలో క్రమేపీ నీటిని తగ్గించాలని, ఒకేసారి నీటిని కట్టేయకూడదని అన్నారు. మిషన్ తో కోత కోసిన తరువాత 2-3 రోజులు ధాన్యాన్ని ఆరపెట్టుకొన్న పిదప తేమ శాతం 16 కంటే తక్కువగా ఉండే విధంగా రాసులు చేయడం గాని, సంచులలో పట్టాలన్నారు. తేమ శాతం తగ్గాలనే ఉద్దేశ్యంతో ఆలస్యంగా కోయడం, వేగంగా ఆరతాయనే ఉద్దేశ్యంతో అధిక ఉష్ణోగ్రత వద్ద ఆరబెడితే ధాన్యం మిల్లింగ్ లో నూక ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. ధాన్యంలో తేమ శాతం 16% కంటే ఎక్కువ ఉన్నప్పుడు నూక శాతం ఎక్కువ అయ్యే అవకాశం ఉందని అందువల్ల ధాన్యంను తేమ శాతం 16% కంటే తక్కువ తీసుకొచ్చి 15-21 రోజులు నిలువ ఉంచిన పిదప విక్రయిస్తే నూక శాతం గణనీయంగా తగ్గుతుందని వివరించారు. మరింత సమాచారం, సూచనల కోసం సంబంధిత మండల వ్యవసాయాధికారులు మరియు సమీపంలోని రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని జెడి రామకృష్ణ సూచించారు.

# సచివాలయ ఉద్యోగుల బదిలీలపై సీఎం జగన్ దృష్టికి తీసుకు వెళతా

## -ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లా ఉంగుటూరు దేశంలో ఎక్కడా లేని విధంగా నవరత్నాల పేరిట ప్రభుత్వం వినూత్న సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులకు అందించడంలో సచివాలయ వ్యవస్థ ఎంతో కీలకమని పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి (పిఆర్అండ్ ఆర్డి) రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అన్నారు. ఆయన గురువారం మండలంలో పర్యటించారు. తొలుత తిమ్మయ్యపాలెంలో ఉపాధి కూలీలు చేస్తున్న చెరువు పనులను ఆయన పరిశీలించారు. కఉటుంబాఉకి వంద రోజులు పని దినాలు సరిపోవడం లేదని, పెంచాలను కూలీలు కోరారు. ఎండాకాలంలో పనుల సమయాన్ని తగ్గించాలన్ని, మజ్జిగ, నీడనిచ్చే టెంట్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కంసాలిగుంటలో చెరువు పనులను పరిశీలించారు. చేబ్రోలు జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణలను చూసి సంతృప్తి వ్యక్తం చేసి అంతర్గత రహదారులు, మౌలిక సదుపాయాల కోసం సిఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం చేబ్రోలు-2 సచివాలయంలో ఉద్యోగులతో ముఖాముఖి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో మీ పాత్ర కీలకమని అదే సమయంలో ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రొబేషన్ పూర్తయిన సచివాలయ ఉద్యోగులందరికి సాధారణ బదిలీలు అవకాశం కల్పించేలా ప్రభుత్వానికి సూచిస్తానన్నాని నాగార్జునరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం నారాయణపురం లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావుతో కలిసి మండలంలో అన్ని సచివాలయాల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలు, సాంకేతిక ఇబ్బందులపై ఆరా తీశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, ఆ శాఖ జిల్లా విజిలెన్స్ అధికారి ఎవి.విజయలక్ష్మి, డిఎల్డిఒ జి.రమణ, ఇన్ఛార్జి ఎంపిడిఒ ఆంజనేయులు, ఇఒపిఆర్డి షేక్ షంషుద్దీన్, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, జెడ్పిటిసి సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ మంగారావు పాల్గొన్నారు.

# ప్రగడపల్లి హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

పోలవరం ప్రభాత వార్త 27 : ఆడవారి వెంటపడడం, వేధించడం, అక్రమ సంబంధాలు తద్వారా జరిగే నేరాలపై చట్టపరమైన పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పోలవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ ఎస్ పవన్ కుమార్ తెలియజేశారు. గురువారం పోలవరం మండలంలోని ప్రగడపల్లి గ్రామంలో తన భార్య వెంట పడుతున్న ఆకతాయిని నిలదీసినందుకు కక్షగట్టి ప్రగడపల్లి గ్రామంలో పాతాళ సోమరాజు(40) అనే వ్యక్తి పై గత మంగళవారం తెల్లవారుజామున కంద్రతి గోపి (22) అనే వ్యక్తి కొడవలితో విచక్షణారహితంగా దాడి చేసి చంపడానికి ప్రయత్నించేసాడు. ఈ కేసులో హత్య ప్రయత్నం క్రింద నిందితుడు కంద్రాతి గోపి (22) అరెస్టు చేసి గురువారం కోర్టులో హాజరపరచగా జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం ఏలూరు జైలుకు పంపడం జరిగిందని ఓ ప్రకటనలో ఎస్ఐ తెలిపారు.

# బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత మందులు

లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 27..... పంపిణీ పాలెం మండలం బాదరాల గ్రామానికి చెందిన గాదె హనుమారెడ్డి, అనూష దంపతుల ఏకైక కుమార్తె కార్తిక లక్ష్మి రెడ్డి నూతన వస్త్ర అలంకరణ వేడుకకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ ,జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ బివిఎస్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బీవి ఎస్ నాగ చంద్రారెడ్డి, రంగాపురం సొసైటీ చైర్పర్సన్ రెడ్డిన శ్రీనివాసరావు పోలసిగూడెం సర్పంచ్ పద్మ మధు, నాయకులు గారపాటి రాము తదితరులు పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు అనంతరం ఏలూరు జిల్లా రెడ్ క్రాస్ సంస్థచైర్మన్ బివిఎస్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బాధరాల గ్రామంలో ఉచితంగా రోగులకు మందులు పంపిణీ చేశారు

# ప్రాణ రక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : జేసీ లావణ్య

## -కలెక్టరేట్ లో మాక్ డ్రిల్ నిర్వహించిన ఆక్టోపస్ విభాగం



ప్రభాతవార్త-ఏలూరు : తీవ్రవాదుల దాడులు, విపత్తు సమయంలో ప్రాణ రక్షణపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అన్నారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ లో గురువారం రాత్రి తీవ్రవాదుల దాడులు, విపత్తు సమయంలో రక్షణ విధానంపై పోలీస్ శాఖకు చెందిన రాష్ట్ర 'ఆక్టోపస్' విభాగం సిబ్బంది మరియు వివిధ విపత్తు నివారణ శాఖల సిబ్బందితో "మాక్ డ్రిల్" ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ తీవ్రవాదుల దాడులు, విపత్తుల వంటి అత్యవసర సమయాలలో ప్రజలు, ఆ ప్రాంతంలోని సిబ్బంది ప్రాథమికంగా తీసుకోవలసిన ప్రాణ నష్ట నివారణకు తీసుకోవలసిన చర్యలు, మన చుట్టుప్రక్కల వారిని అప్రమత్తం చేయడంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ఆక్టోపస్ విభాగం ఎస్పీ నాగేంద్ర రావు మాట్లాడుతూ గతంలో హైదరాబాద్ లో గోకుల్ చాట్, లుంబినీ పార్క్ పేలుళ్ల అనంతరం 'ఆక్టోపస్' విభాగంను ఏర్పాటు చేశారన్నారు. చిత్తూరులో తమిళనాడుకు చెందిన పోలీసులు నిర్వహించిన టెర్రరిస్ట్ ల నిర్మూలన ఆపరేషన్ లో ఆక్టోపస్ బలగాలు సేవలను కోరారని, ఆ సమయంలో టెర్రరిస్ట్ ఆపరేషన్ లో మన రాష్ట్ర ఆక్టోపస్ సిబ్బంది పాల్గొని, ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు జరగకుండా నివారించామన్నారు. తీవ్రవాద దాడి సమయంలో ముందుగా బాధితులను రక్షించడమే కాకుండా ఆ ప్రాంతంలో ఎటువంటి ప్రమాద భయం లేకుండా టెర్రరిస్టుల ఏరివేత, బాంబుల నిర్వీర్యం చేయడం వంటి చర్యలు ఆక్టోపస్ బలగాలు పూర్తిగా చేస్తాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో ప్రదర్శించిన 'మాక్ డ్రిల్ ' లో ఒక వ్యక్తిని టెర్రరిస్టులు కిడ్నాప్ చేసిన సమయంలో ఆ వ్యక్తిని రక్షించడం, టెర్రరిస్టులను రూపుమాపడం, బాంబులను నిర్వీర్యం చేయడం వంటి అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఏ వివిఎస్.మూర్తి, ఆక్టోపస్ అదనపు ఎస్పీ నగేష్ బాబు, డిఎస్పీ కృష్ణారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, కలెక్టరేట్ సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'మాక్ డ్రిల్ ' ప్రదర్శించిన ఆక్టోపస్ సిబ్బందిని జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అభినందించారు.

# వస్త్ర అలంకరణ వేడుకలో పాల్గొన్న ప్రముఖ నాయకులు ...



జిల్లా రెడ్ క్రాస్ సంస్థచైర్మన్ బివిఎస్ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో బాధరాల గ్రామంలో ఉచితంగా రోగులకు మందులు పంపిణీ చేశారు

లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 27..... పంపిణీ పాలెం మండలం బాదరాల గ్రామానికి చెందిన గాదె హనుమారెడ్డి, అనూష దంపతుల ఏకైక కుమార్తె కార్తిక లక్ష్మి రెడ్డి నూతన వస్త్ర అలంకరణ వేడుకకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ ,జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ బివిఎస్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బీవి ఎస్ నాగ చంద్రారెడ్డి, రంగాపురం సొసైటీ చైర్పర్సన్ రెడ్డిన శ్రీనివాసరావు పోలసిగూడెం సర్పంచ్ పద్మ మధు, నాయకులు గారపాటి రాము తదితరులు పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు అనంతరం ఏలూరు

# జీడి పిక్కలకు రూ.16వేలు మద్దతు ధర ప్రకటించాలి




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జీడి మామిడి పిక్కలు 80 కిలోల బస్తాకు రూ.16వేలు మద్దతు ధర ప్రకటించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం జంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో జీడిమామిడి పంటకు మద్దతు ధర ప్రభుత్వం కొనుగోలు అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లడారు. ప్రభుత్వం వరి, చెరుకు, పత్తి తదితర అనేక పంటలకు మద్దతు ధర ప్రకటిస్తుందని, ప్రతీ ఏటా ఏదో కొంత ధర పెరుగుతూ ఉంటుందన్నారు. రైతులు వద్ద జీడిపిక్కలు ఉన్నప్పుడు వ్యాపారులు ధర తగ్గించికొనుగోలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి తోటలలో అంతర పంటల సాగుకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని కోరారు. మద్దతు ధర కోసం జీడిమామిడి రైతులు ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జీడి మామిడి రైతు సూర్యచంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు అందుగుల ప్రభాకర్ తదితరులుపాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి


భీమవరం ఏప్రిల్ 27 ప్రభాతవార్త :ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి బి. బలరాం డిమాండ్ చేసారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మీడియానుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ పేదల ఉపాధికి ఎంతో కొంత ఉపయోగపడుతున్నపధకం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, వామపక్షాల ఒత్తిడి వలన గ్రామీణ పేదలకు ఈ పథకాన్ని సాధించామన్నారు. నేడు గ్రామీణ పేదలకు ఈ పథకం ఎంతగానో ఆసరాగా నిలుస్తోందన్నారు. కానీ నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నీరుగార్చాలని, రద్దు చేయాలనే దురుద్దేశంతో ఉందన్నారు. దానికి నిదర్శనంగానే క్రమంగా బడ్జెట్ లో ఈ పథకానికి కేటాయించాల్సిన నిధుల్లో కోత విధించడం చాలా అన్యాయమన్నారు. ఈ పథకానికి ఎలాంటి కోతలు లేకుండా అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. సంవత్సరంలో కనీసం పని దినాలు 200రోజులకు పెంచాలని, వేతనం రూ.600 లకు పెంచాలని బలరాం డిమాండ్ చేసారు. చాల చోట్ల వేతనం రూ. 125 లేదా రూ. 150లు వరకు మాత్రమే అందుతుందన్నారు. ఇటీవల ఒక పూట కాకుండా రెండు పూట్ల మస్టర్ వేయాలని అనడం దారుణమని దానిని రద్దు చేయాలనీ అన్నారు. ప్రస్తుతం తీవ్రమైన ఎండ, వడగాల్పులు వలన వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ చట్ట ప్రకారం పని జరిగే చోట్ల టెంట్లు, మంచి నీటి సౌకర్యం, వైద్య సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. కొన్ని చోట్ల వడగాల్పుల వలన ఇబ్బందులు పడుతున్నట్లు వస్తున్నా వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. పనికి అవసరమైన పనిముట్లు ఇవ్వాలన్నారు. చట్టంలోని అంశాలన్నీ అమలు చేయాలని అయన డిమాండ్ చేసారు. పట్టణాల్లో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కేంద్రం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కళ్లప్పగించి చూడకుండా ఈ పథకాన్ని కాపాడేలా, ఈ పథకాన్ని మరింత అభివృద్ధి చేసేలా, వ్యవసాయ కార్మికులకు ఉపయోగపడేలా చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులు ఏ పథకాన్ని రక్షించుకోవడం కోసం, ఉపాధి హామీ పనుల కోసం, బకాయిల చెల్లింపుల కోసం వారు చేస్తున్న ఆందోళనలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు.

## పెదఅమిరంలో భగీరథ జయంతి



కాళ్ళ, ఏప్రిల్27 (ప్రభాతవార్త ): మహా ముని భగీరథ జయంతి పెద అమిరం లో. నరసాపురం పార్లమెంట్ సగర, ఉప్పార సాధికార సమితి అధ్యక్షుడు కాలవ వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉండి శాసన సభ్యులు మంతెన రామరాజు,డి.సి.సి.బి.చైర్మన్, ఉండి వై.సి.పి.ఇంచార్జ్ పి.వి.ఎల్.నరసింహారాజులు పాల్గొని పెద అమిరం లోనిమహర్షి భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా ముని తన ఒంటి కాలుపై కఠోర దీక్ష చేసి దివి నుండి భువికి గంగను తీసుకొచ్చిన ఇ ష్వాకు రాజు భగీరధుడని ఆయనను స్మరించుకోవడం మహా భాగ్య మని తెలిపారు. తన తాత లైన 60 వేల మంది శాపాన్ని పోగొట్టుటకే హిమాలయాల్లో తపస్సు చేసాడని గుర్తు చేశారు. భగీరథుని తపస్సుతో ఒక పాయ భూమిపై కి వచ్చిందని దానినే గంగ అని పిలుస్తున్నట్లు తెలియజేసారు. సగరులు(ఉప్పరులు)ఆయన ఆరాధ్యదైవం గా పూజ లందుకుంటున్నాడని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొక్కు సోమేశ్వరరావు, జవ్వాది కిషోర్ ,వేగేశ్న.రామ కృష్ణంరాజు, కె.లక్ష్మీ, కె.మాధవి, నర్సింహమూర్తి, భాస్కరరావు, నారాయణ, వెంకట కృష్ణ, కె.నరసింహారాజు, జి.నంది రాజు, ఏ. సెబాస్టియన్, అరెపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ల లో గ్రామ దేవతలు మహంకాళమ్మ, వెంకమ్మ జాతర



కాళ్ల ఏప్రిల్27 , ( ప్రభాతవార్త): గ్రామ దేవతలు మహంకాళమ్మ వెంకమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అమ్మవార్లకు వివిధ రకాలకు చెందిన 400 కేజీల స్వీట్లను సారే ఏర్పాటు చేశారు. ఎంతో వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. బాన సంచాకాల్చారు. జాతర వైభవంగా నిర్వహించారు. తీన్మార్ వాయిద్యాలు, భాజా భజంత్రిలు, శక్తి వేషాలు, అలంకరణలతో కూడిన రథాలు. డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా జాతర నిర్వహించారు.

# శింగవరంలో విషపూరిత ఆహారం తిని 13 మందికి అస్వస్థత




ప్రభాతవార్త-ఏలూరు : కలూరు జిల్లాలోని సింగవరం గ్రామంలో విషపూరిత ఆహారం తిని 13 మంది తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా చున్నాయి. ఏలూరు జిల్లాలోని దెందులూరు నియోజకవర్గంలో సింగవరం గ్రామంలో సుమారు 170 మంది యానాదు కులస్తులు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. వీరందరూ జిల్లాలో ఎక్కడ కూలి పనులు వుంటే అక్కడ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో ఈ నెల 26వ తేదీన భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో కూలి పనులకు వెళ్ళిన కొందరు ఒక శుభకార్యంలో మిగిలిన బిర్యాని తెచ్చుకుని గురువారం తిన్నారు. అయితే వేసవికాలం కావడంతో బిర్యాని విషపూరితమై 10 మంది బాలబు, గర్భిణీ, ఇరువురు వ్యక్తులకు వాంతులై అస్వస్థతకు గురికావడంతో సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వారందరిని ఏలూరులోని జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన వారిని పరీక్షించిన వైద్యులు వారి ఆరోగ్యం నిలకడగానే వుందని ఎటువంటి ప్రాణభయం లేదని చెప్పారు. కాగా సమాచారం అందుకున్న ఏలూరు ఆర్డిఓ పెంచల్ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి ఆశలు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని అస్వస్థతకు గురైన వారిని పరామర్శించి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వారందరూ కోలుకునే వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులకు ఆదేశించారు. అనంతరం డిఎంహెచ్ ఓ ఆక సింగవరం గ్రామానికి చేరుకుని అస్వస్థతకు గురైన వారి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ 'ప్రభాతవార్త 'ప్రతినిధి'తో మాట్లాడుతూ అస్వస్థతకు గురైన వ్యక్తులంతా కూలి పనులు చేసుకుని జీవించే వారన్నారు. వీరికి నిల్వ వుంచిన బిర్యాని తినడం వల్ల ఆహారం విష పూరితమైందన్నారు. రోగులందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా సింగవరం గ్రామంలో ఇంటింట వైద్య సర్వే ప్రారంభించడంతో పాటు నిరంతర పర్యవేక్షణ క్రింద మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసి అక్కడ వుండే వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ నిల్వ వున్న ఆహారం తిని అనారోగ్యానికి గురికావద్దని డిఎంహెచ్ఓ సూచించారు.

# ఆపదలో ఆదుకునే స్వచ్ఛంద సేవా సంస్థ మానవత..




పెనుగొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త: పెనుగొండ మండల శాఖ మానవత సమావేశం మునమర్రు పంచాయతీ ఆఫీసు దగ్గర మానవత ప్రెసిడెంట్ డా. బాలచందర్ సాదే అధ్యక్షతన జరిగింది తమవారిని కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబాలకు ఆసరాగా ఫ్రీజర్ బాక్సు శాంతిరథం అంబులెన్స్ ద్వారా ఉచితంగా సేవలందిస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామ నాయకులు మెహర్ మాట్లాడుతూ మానవత సేవలను కొనియాడారు ప్రాంతీయ చైర్మన్ కర్రి నరేంద్ర రెడ్డి మానవత సభ్యులుగా చేరి సేవలలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు మండల చైర్మన్ తేతల వెంకటకుమార్ రంగారెడ్డి (దొరబాబు) ఇది రామచంద్రారెడ్డి ద్వారా స్థాపించబడి నేడు అనేక చోట్ల విస్తరించి ఘనమైన సేవలందిస్తుందన్నారు కార్యదర్శి తానేటి భాస్కర్ కుమార్ స్వచ్ఛంద సేవా సంస్థలలో మానవత అగ్రగామిగా ఉందన్నారు. కొప్పిశెట్టి సూర్యనారాయణ, శివరామరెడ్డి పాల్గొన్నారు, కొందరు మానవత సభ్యత్వం స్వీకరించారు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# ఉపాధి హామీ పథకం కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం డిమాండ్ చేశారు. గురువారం జంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అందుగుల ప్రభారరావు, ఎం.జీవరత్నంలు ఒక ప్రకటన విడుదల చేశారు. పే స్లిప్పులు ఇవ్వని పక్షంలో కూలీలను ఐక్యం చేసి, ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# సచివాలయ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలి



ఉంగుటూరు ప్రభాతవార్త : ఏలూరు జిల్లా ఉంగుటూరు దేశంలో ఎక్కడా లేని విధంగా నవరత్నాల పేరిట ప్రభుత్వం వినూత్న సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులకు అందించడంలో సచివాలయ వ్యవస్థ ఎంతో కీలకమను పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి (పిఆర్అండ్ ఆర్డి) రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అన్నారు. ఆయన గురువారం మండలంలో పర్యటించారు. తొలుత తిమ్మయ్యపాలెంలో ఉపాధి కూలీలు చేస్తున్న చెరువు పనులను ఆయన పరిశీలించారు. కఉటుంబాఉకి వంద రోజులు పని దినాలు సరిపోవడం లేదని, పెంచాలను కూలీలు కోరారు. ఎండాకాలంలో పనుల సమయాన్ని తగ్గించాలన్ని, మజ్జిగ, నీడనిచ్చే టెంట్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కంసాలిగుంటలో చెరువు పనులను పరిశీలించారు. చేబ్రోలు జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణలను చూసి సంతృప్తి వ్యక్తం చేసి అంతర్గత రహదారులు, మౌలిక సదుపాయాల కోసం సిఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం చేబ్రోలు-2 సచివాలయంలో ఉద్యోగులతో ముఖాముఖి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో మీ పాత్ర కీలకమని అదే సమయంలో ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రొబేషన్ పూర్తయిన సచివాలయ ఉద్యోగులందరికి సాధారణ బదిలీలు అవకాశం కల్పించేలా ప్రభుత్వానికి సూచిస్తానన్నాని నాగార్జునరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం నారాయణపురం లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావుతో కలిసి మండలంలో అన్ని సచివాలయాల ఉద్యోగులు, ప్రజాప్రతిఉధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలు, సాంకేతిక ఇబ్బందులపై ఆరా తీశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, ఆ శాఖ జిల్లా విజిలెన్స్ అధికారి ఎవి.విజయలక్ష్మి, డిఎల్డిఒ జి.రమణ, ఇన్ఛార్జి ఎంపిడిఒ ఆంజనేయులు, ఇఒపిఆర్డి షేక్ షంషుద్దీన్, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, జెడ్పిటిసి సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ మంగారావు పాల్గొన్నారు.

## మండలంలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు వ్యవసాయ అధికారిని వెల్లడి

మొగల్తూర్ ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) : మండలంలోని మొగల్తూరు,రామన్నపాలెం గ్రామ సచివాలయ పరిధి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిని ఎం సుజాత తెలిపారు గురువారం ఆమె మండలం లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలో రెండు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు ధాన్యం కొనుగోలు కేంద్రం కమ్మల వారితోట లో శేరేపాలెం, కొత్తపాలెం గ్రామాలకు చెందిన వ్యవసాయ రైతులకు ధాన్యం కొనుగోలు చేస్తారని ఆమె తెలిపారు అలాగే రామన్నపాలెం రైతు భరోసా కేంద్ర 1,2, సచివాలయ పరిధిలో వరిచేలు గల రైతులు ధాన్యం కొనుగోలు చేసేందుకు ఈ కేంద్రాలకు తీసుకుని రావాలని ఆమె కోరారు మండలం లో ఈఏడాది 56 ఎకరాలకి 56 బస్తాలు దిగుబడి రైతులు సాధించడం జరిగిందని ఆమె అన్నారు మండలంలో 1197 ఎకరాల వ్యవసాయ భూమి కలదని వానిలో రైతులు 1121,1153, వారి రకం పంట పండించ చారని తెలిపారు జగనన్న ప్రభుత్వం రైతులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తుందని వానిలో ఉచితంగా గోనే సంచులు లేబరు చార్జీలు భారం ప్రభుత్వం భరిస్తుందని , రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చి అమ్మినట్లయితే ధాన్యం మద్దతు ధరతో పాటు గోనే సంచులు లేబర్ రవాణా చార్జీలను 21 రోజుల్లో రైతుల ఖాతా లోకి జమచేస్తామని ఆమె తెలిపారు

## పాములపర్రులో ఘనంగా భగీరథ జయంతి

ఉండి. ఏప్రిల్27. (ప్రభుత వార్త) : సగరుల ఆరాధ్యదైవం భగీరథ మహర్షి అని సగర సంఘం నాయకులు నక్క బాల కోటేశ్వరరావు అన్నారు .మండల పరిధిలోని పాములపర్రు గ్రామంలో భగీరథ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కప్పుల పండుగాసగర సంఘ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు .భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నక్క వెంకటేశ్వర్లు ,పిచ్చయ్య ,గండికోట వీరన్న అధ్యక్షత వహించారు .సభలో బాలకోటేశ్వరరావు ,మాజీ సర్పంచులు నక్క కేశవరావు ,తాటపర్తి పెదవీరన్న మాట్లాడుతూభగీరథ మహర్షి తన తపస్ దీక్షతో గంగను భూమి మీదకు తీసుకొచ్చిన ఘనత భగీరథుడికి దక్కుతుందన్నారు. భూమి మీద గంగ గలగల పారటంతో భూమండలమంతా సస్యశ్యామలమైందని గుర్తు చేశారు .సమస్త జీవకోటికి జీవనాధారమైన గంగను మానవాళి మనుగడకు భగీరథుడు తన తపస్సు బలంతో గంగను భూమి మీద కీకిసుకొచ్చిన విషయాన్ని నేటి సమాజం, మానవాళి మరువ రాదనితెలిపారు .భగీరథుడు సగరకులస్తుడు కావడం సగరులందరికీ గర్వకారణం అయినప్పటికీ .భగీరథ మహర్షిని ఒక కులానికి, ఒక మతానికిపరిమితం చేయటం తగదన్నారు .కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అని ఒకనికి నేయ రచయిత వాడిన పదానికి భగీరథుని ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు అని గుర్తు చేశారు. భూమి పాడిపంటలతో, ప్రజలు సుఖసంతోషాలతో ,సమస్త జీవకోటి హాయిగా ఆనందంగా గడపటానికి నేటి ప్రధాన కారణమని తెలిపారు .అంతటి మహాత్మ్యానికి కారణమైన భగీరథుడిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, కుల పెద్దలు ,సగరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## ఇంటర్ ఫలితాల్లో అంబేద్కర్ కళాశాల ప్రభంజనం



గోపాలపురం ఏప్రిల్ 27, (ప్రభాతవార్త) : రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో గోపాలపురం డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థినీలు ప్రభంజనం సృష్టించారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఈ కళాశాల విద్యార్థినీలు ద్వితీయ స్థానం సాధించి తమ సత్తాను చాటుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ టీ.ఉమాదేవి ఫలితల వివరాలను విలేకరులకు వెల్లడించారు. సీనియర్ ఇంటర్లో 75మంది విద్యార్థినీలు పరిక్షకు హాజరుకాగ, 74 మంది పాస్సై 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్లో 79 మంది పరిక్షకు హాజరు కాగ 72 మంది పాస్సై 91శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఇంటర్లో 900లకు పైగా మార్కులు సాధించిన వారు 16 మంది కాగా, జూనియర్ ఇంటర్లో 400కు పైగా మార్కులు సాధించిన వారిలో 15 మంది(ఎంపీసీ), 9 మంది(బైపీసీ) విద్యార్థినిలు ఉన్నారన్నారు. వీరిలో సీనియర్ ఇంటర్లో కే.మౌనిక అనే విద్యార్థిని 968 మార్కులు సాధించి కళాశాలకు ప్రథమ స్థానంగా నిలిచిందన్నారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్లో కే.కృష్ణవేణి, జీ.వెన్నెల అనే విద్యార్థినిలు చెరో 438 మార్కులు సాధించి జూనియర్ ఇంటర్లో కళాశాలకు ప్రథమ స్థానంగా నిలిచారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో దారం సత్యకీర్తి అనే విద్యార్థిని 907 మార్కులు సాధించి కళాశాలకు ప్రథమ స్థానంగా నిలిచింది. వీరిని ఎమ్మెల్యే తలారి వెంకట్రావుతో పాటు ఆయా కళాశాలల అధ్యాపకులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## సిద్ధాంతం సర్పంచ్ కి సన్మానం...



పెనుగొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త: పెనుగొండ మండలం సిద్ధాంతం సర్పంచి చింతపల్లి గనిరాజు( చంటి) సామాజిక భద్రత విభాగంలో జిల్లాస్థాయిలో పురస్కారం రావడం వల్ల గురువారం సిద్ధాంతం పంచాయతీ వద్ద సిద్ధాంతం ప్రజలు, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఎంపీడీవో డి.బి.ఆర్ కృష్ణంరాజు, సచివాలయం సిబ్బంది కలిసి సర్పంచ్ గనిరాజును ఘనంగా సన్మానించారు. పంచాయితీ అభివృద్ధికి మరింత కృషి చేసి జిల్లాలోనే ప్రథమ స్థానం లో నిలపాలని సభ్యులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## లక్కవరంలో పర్యటించిన డీఎల్పీవో



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలో గురువారం ఇన్ఛార్జ్ డీఎల్పీవో ఎం.రాజు పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మరలా ఇటువంటివి పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎస్సీ ఏరియాలో నాడు-నేడు, అంగన్వాడీ పరిశీలన, అక్రమ కట్టడాల తొలగింపు, జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఆయన వెంట సర్పంచ్ వెంకటరమణ, ఉప సర్పంచ్ రామకృష్ణ, దల్లీ నాగేశ్వరరావు, ఎంపీడీవో కిరణ్కుమార్, ఈవోపీఆర్డీ అనిల్, సెక్రటరీ నాగేశ్వరరావు, గుమస్తా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వికాస్



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో జంగారెడ్డిగూడెం వికాస్ విద్యా సంస్థ సత్తా చాటింది. ఈ సందర్భంగా గురువారం కళాశాల ఆవరణలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. వికాస్ విద్యా సంస్థల చైర్మన్ వి.జగన్ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె.సాయిస్ఫూర్తి 463 అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉందన్నారు. బైపీసీ ద్వితీయ ఏడాది ఫలితాల్లో 987 మార్కులతో స సీహెచ్.తనూష పట్టణంలో మొదటి స్థానం సాధించిందన్నారు. జూనియర్ కళాశాల ఫలితాల్లో అత్యధికంగా 95 శాతం ఫలితాలు సాధించినట్లు వివరించారు. ఎన్నో ఒడిదుడుకులను కష్టాలు వచ్చినప్పటికీ మొక్కవోని దీక్షతో పనిచేయడం వల్ల ఈ ఫలితాలు సాధించడం సాధ్యమైందని జగన్ తెలిపారు. అనంతరం విద్యార్థినులు సాయిస్ఫూర్తి, తనూషలను అభినందించారు. ఈ సమావేశంలో కరస్పాండెంట్ సౌజన్యలక్ష్మి, ప్రిన్సిపల్ కిషోర్, లెక్చరర్లు చిట్టిబాబు, రమేష్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జంగారెడ్డిగూడెం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్, సీనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ పి.అరుణ తెలిపారు. ఈస ందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ నుంచి 66మందికి గాను 41మంది విద్యార్థులు ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఎంఈసీ గ్రూపునకు సంబంధించి బి.హేమశ్రీ వెయ్యి మార్కులకు గాను 861 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్లో 56మందికి గాను 24మంది విద్యార్థులు ఫలితాలు సాధించినట్లు తెలిపారు. 500 మార్కులకు గాను 467 మార్కులు సాధించి వాసే అనుష్క ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ అరుణ అభినందించారు.

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణిగా సత్యనారాయణ

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : కామవరపుకోట మండలం కోటరామచంద్రపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా జీవీవీ.సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఆయన జంగారెడ్డిగూడెం, కామవరపుకోట తహసీల్దార్గా పనిచేసి ఆర్డీవోగా పదోన్నతిపై వెళ్ళారు. తిరిగి ఆయనను కేఆర్.పురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## చలివేంద్రం ప్రారంభం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గంగానమ్మ ఆలయం సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీఎస్పీ సత్యనారాయణ ప్రారంభించారు. సూర్య ఎలక్ట్రానిక్స్ అధినేత డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు. డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని దాతలు విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. రాజాన పండు, ఆయన తనయుడు కిరణ్రామ్కుమార్లు డీఎస్పీ సత్యనారాయణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్కుమార్, వృద్ధులు, మహిళలు, పిల్లలు చల్లని మంచినీరు అందుబాటులో ఉండటం వల్ల వడగాల్పుల నుంచి రక్షించబడతారన్నారు. పూర్వపు మున్సిపల్ చైర్పర్సన్ బంగారు శివలక్ష్మి - సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, నూకాలమ్మ ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ వారికి రూ.25,116లు విరాళం అందజేత



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీనూకాలమ్మ వారి ఆలయానికి చప్పిడి శ్రీనివాసరావు - శివకుమారి దంపతులు రూ.25,116లను విరాళంగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రొంగల నాఏశ్వరరావు, కొయ్య సింహాచలంరెడ్డి, సీహెచ్.శ్రీనివాస్, శింగులూరి నరసింహారావు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు గోపాలపురంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

గోపాలపురం ఏప్రిల్ 27, (ప్రభాతవార్త) : గోపాలపురం విద్యుత్ ఉప కేంద్రం వద్ద ఈనెల 28వ తేదీన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సు నిర్వహిస్తున్నామని నిడదవోలు ఈఈ బి.వీరభద్రరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సిజిఆర్ఎఫ్) చైర్ పర్సన్, రిటైర్డ్ జడ్జి బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉ.10:30 నుంచి, మ.1:30 వరకు ఈ సదస్సు జరుగుతుందని తెలిపారు. వినియోగదారులు ఈ సదస్సులో నేరుగా పాల్గొని విద్యుత్ వినియోగంలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసు ఇవ్వడంలో జాప్యం, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి వంటి తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చని వీరభద్రరావ్ తెలిపారు.

## అవగాహన కల్పిస్తున్న ...అశ్రద్ధ చేస్తున్నారు ....

ఉండి .ఏప్రిల్27 .ప్రభాత వార్త :వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రతిరోజు అవగాహన కల్పిస్తున్న ...హెల్మెట్ ధరించడంలో అశ్రద్ధ చేస్తున్నారని ఉండి ఎస్సై కే. గంగాధర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు .స్థానిక పెద వంతెన సెంటర్లో వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలుగు ప్రయోజనాలను,హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గంగాధర్ రావు మాట్లాడుతూ పోలీసులు ఎంత మొత్తుకున్నా ,ప్రతిరోజు వాహనదారులకు హెల్మెట్ ధారణ పై అవగాహన కల్పిస్తున్న ,వాహనదారులు పట్టించుకోకుండా అశ్రద్ధ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .పోలీసులు వాహనదారుల ప్రాణాల కోసం ఇంతగా ప్రాధేయ పడుతున్న, హెల్మెట్ దారణపై అవగాహన కల్పిస్తున్న ,చెవికి ఎక్కించుకోకుండా పెడచేవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వేగం కన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని వాహనదారులు గమనంలో పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు .పోలీసులు సమయాన్ని వెచ్చించి వాహనదారుల భవిష్యత్తు కోసం, వారి కుటుంబాల కోసం,ప్రాణం యొక్క ప్రాధాన్యత ,గూర్చి ఎంతగా వివరిస్తున్న పట్టించుకోకపోవడం దారుణం అన్నారు .అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితేహెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే నష్టాన్ని ,హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాన్ని ఎందుకు వివరిస్తున్నాము అని వాహనదారులు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మీకోసం మీ ప్రాణాల కోసం పోలీస్ సిబ్బంది ఇంత తాపత్రయం పడతా ఉంటే మీరు మాత్రం తమను అర్థం చేసుకోకుండా పెదవి విరచడం తగదన్నారు .మనమంతా మనుషులం హెల్మెట్ ధరించమని మేము ఎందుకు చెప్తున్నామో మానవతా దృక్పథంతో ఒకసారి ఆలోచించండి ప్రాణం నష్టం జరిగితే ఎవరు నష్టపోతారో , ఎవరి కుటుంబాలు రోడ్డున పడతాయో ఒక్కసారి ఆలోచించుకోండని పలు సంఘటనలను ఎస్సై గంగాధర్ రావు వాహనదారులకు వివరించారు .ప్రాణం పోతే ఎవరూ తీసుకురాలేరనే విషయాన్నిప్రతి వాహనదారుడు గుర్తుపెట్టుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ శ్రీనివాసరావు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## కోడిపందాల శిబిరాలపై దాడి

ఆగిరిపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త. : మండలంలోని వడ్లమానులో గల రామాయణం తోటలో జరుగుతున్న కోడిపందాలపై గురువారం పోలీసులు దాడి చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ బీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ సిఐ ఆర్ అంకబాబు పర్యవేక్షణలో ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు సిబ్బంది దాడి నిర్వహించారు. ఈ దాడిలో 11 మంది వ్యక్తులను, రెండు కోళ్లు, ఆరు కోడి కత్తులు, రెండు కార్లు, 11 బైకులు, 20,150 రూపాయలు నగదు సీజ్ చేసి వారిపై యానిమల్ క్రూయల్టియాక్ట్ కింద కేసును నమోదు చేసినట్టు ఎస్సై చంటిబాబు తెలిపారు.

## పెనుగొండ శ్రీచైతన్యస్కూల్ లో ఐ.ఎన్.టి.ఎస్.ఓ బహుమతులు ప్రధానోత్సవం...



పెనుగొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో జరిగిన ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఒలింపియాడ్ లెవిల్-2లో ప్రతిభ కనుబరచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారని ప్రిన్సిపాల్ బి. బాలాజీ తెలియజేసారు. లెవిల్-2 పరీక్షల్లో ప్రతిభ కనుబచి మొదటి, రెండవ, మూడవ బహుమతులతో పాటు క్యాష్ ప్రైజ్, మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న పెనుగొండ పోలీస్ సబ్- ఇన్స్పెక్టర్ రమేష్ చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందించారు. ప్రతిభ కనుబరచిన విద్యార్థులను స్కూల్ ఏజిఎం వై.ఎస్.శ్రీనివాస్, ఆ.ర్.ఐ. పార్ధసారధి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల సోషల్ ఆడిట్ పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ



వీరవాసరం, ప్రభాత వార్త, ఏప్రిల్ 27: పాఠశాలల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై పేరెంట్ కమిటీ సభ్యులందరూ అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి బి వినాయకుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్ పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వినాయకుడు మాట్లాడుతూ పేరెంట్ కమిటీ సభ్యులు పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొనేలా మరియు వారి సహకారం అందించేలా ప్రధానోపాధ్యాయులు వారిని చైతన్య పరచాలన్నారు. పాఠశాలకు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు నిధులు తదితర అంశాల గురించి వారికి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. సోషల్ ఆడిట్ రిసోర్స్ పర్సన్ రమణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు వారి హక్కులను గురించి తెలియజేయాలని అలాగే పేరెంట్ కమిటీ సభ్యులు పాఠశాలల్లో ఏ అంశాలు పరిశీలించాలి వాటిపై ఏ విధంగా పై అధికారులను ప్రశ్నించాలి అనే అంశాలను తెలియజేయాలన్నారు. పాఠశాలలో జరుగుతున్న నాడు- నేడు అభివృద్ధి పనుల గురించి వివరించి పాఠశాలలో పూర్వపు స్థితి నేటి స్థితులను గురించి తెలియజేయాలి అన్నారు. ప్రతి ఏడాది పాఠశాలకు అందే నిధులు వాటి ఖర్చులు, పాఠశాలకు అందుతున్న టాయిలెట్ల మెటీరియల్, క్లీనింగ్ మెటీరియల్ తదితర అంశాలను ప్రధానోపాధ్యాయులు వారికి వివరించాలన్నారు. రాబోయే రెండు రోజుల లో పేరెంట్స్ కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణ ఇచ్చి అన్ని అంశాలను వివరించి వారి అభిప్రాయాలను సేకరించాలన్నారు. ఈ విషయాలను, వారి అభిప్రాయాలను ఫోన్ ద్వారా యాప్ లో నిక్షిప్తం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ప్రభామంజరి, కె వీరాస్వామి, బి శ్రీనివాసరావు, వి ఆర్ ఎస్ సర్కార్, వి శ్యాం ప్రసాద్, ఇంటి ఉదయ భాస్కర్, సత్యనారాయణ మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఎస్. వి.కె.పి విద్యార్థుల ప్రభంజనం...





పెనుగొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మరియు పితాని వెంకన్న జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామసూర్యనారాయణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కర్రి మోనాలిసా శ్రీ వేణు (ఎ.పి.సి), 1000 కి 984 మార్కులు, ప్రథమ సంవత్సరం నుండి కొవ్వూరి ప్రశాంతి (ఎం పి సి ) 470463 మార్కులు సాధించి ఆచంట నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచారని అన్నారు. అదే విధంగా ద్వితీయ సంవత్సర ఫలితాలలో కొండవీటి మైత్రేయి భానుజ (ఎం పి సి) 981, బళ్ళు. రత్నకుమారి (ఎం పి.సి) 978, ఆర్ట్స్ విభాగం లో మానుపాటి శృతి (హెచ్ యి సి) 929, ఆర్తమూర్ వెంకటరెడ్డి (హెచ్ యి సి) 916, బొక్క సాయి లక్ష్మి (హెచ్ యి సి) 913, ఒకేషనల్ విభాగంలో బొరుసు రాజేష్ (పి టి జ) 960, మెట్టే వినయ్ (ఎం ఎల్ టి) 958, ముత్యాల హిమబిందు (ఎం ఎల్ టి) 951 మార్కులు సాధించారని, ప్రథమ సంవత్సరం ఫలితాలలో 470 మార్కుల కీ, బళ్ళ సత్య సాయి దుర్గ (ఎ.పి.సి) 453, మసాల షణ్ముఖ గణేష్ (ఎం పి సి) 448, ఆర్ట్స్ విభాగంలో 500 మార్కులకు ముత్యాల పల్లి కుమార రాజు (సి యి సి - ఇ ఎమ్) 453, సప్పా నాగ కుసుమ (సి యి సిఇ ఎమ్) 443, పొటూరి దీవన (హెచ్ యి సి) 432, ఒకేషనల్ విభాగం లో 500 మార్కులకు తాడ దేవకా సంజనా శ్రీ (ఎ టి) 478, యార్లగడ్డ గుగాభవాని (ఎ టి), పోలనాటి రామకృష్ణ (ఎ టి ) 472, కొణతాల పవన్ దుర్గా మణికంఠ ( పి టి.బి) 471 మార్కులు సాధించారని అన్నారు. ఉత్తరులైన విద్యార్థులను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ పితాని సూర్యనారాయణ, సెక్రటరి మరియు కరస్పాండెంట్ డా. కె రామచంద్ర రాజు, కోశాధికారి శ్రీ ఉద్రగిరి లవకుమార్, పాలకవర్గసభ్యులు, ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## రాజకీయ లబ్ధి కోసమే కుల రాజకీయాలు కు తెరలేపిన టిడిపి పార్టీ



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని దొరసానిపాడు గ్రామంలో పంచాయితీ ఎన్నికల్లో ఐదవ వార్డు మెంబర్ అయిన కలకండ రామకృష్ణ వైయస్సార్ పార్టీ తరఫున గెలుపొందటం జరిగింది. అయితే గ్రామంలోని కొంతమంది టిడిపి నాయకులు రాజకీయ స్వలాభం కోసం కులాల మధ్య మాల - మాదిగ గల గొడవలు రేపి వారు మాత్రం సునకా ఆనందం పొందుచున్నారు. అయితే ఈ మాటలు నమ్మేసిన రామకృష్ణ అలాగే కొంతమంది రాజకీయ మాయమాటలతో మభ్యపెట్టి టీడీపీలోకి రావాలని తనను ఒత్తిడి పెంచి కులం పేరుతో మాదిగలు టిడిపిలోనే ఉండాలని అప్పుడే రాజకీయ లబ్ది చేకూరుతుందని మాయమాటలతో తన పార్టీలో చేర్చుకున్నారు. అయితే తాను టిడిపి పార్టీలో జాయిన్ అయినప్పటి నుండి కన్నతల్లి లాంటి వైయస్సార్ సిపి పార్టీకి తాను ఎంతగానో అభిమానించే నాయకులతో కలిసి ప్రజల్లో తిరిగి వార్డ్ మెంబర్ గా గెలిచి నమ్మిన పార్టీకి అన్యాయం చేశానని మనసాక్షి ఒప్పుకోకపోవడంతో తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీలోనే కొనసాగుతానని అంటున్న ఐదవ వార్డు మెంబరు రామకృష్ణ గురువారం ఉదయం గ్రామ సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు ఆధ్వర్యంలో తిరిగి పార్టీలో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో దొరసానిపాడు గ్రామ ఎంపీటీసీ అల్లాడ హరే రామకృష్ణ,ద్వారకాతిరుమల సొసైటీ మాజీ అధ్యక్షులు మద్దిపాటి చిన్న సోమేశ్వర రావు, ద్వారకాతిరుమల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దిర్సిపాం అన్నవరం, వైయస్సార్ పార్టీ మెంబర్ జటేశ్వరావు,గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నిడదవోలు ఏప్రిల్ 27 ప్రభాతవార్త : నిడదవోలు మండలం శెట్టిపేట గ్రామం వద్ద నున్న కాలువకు సంబంధించిన లాకుల వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గుర్తించినట్లు నిడదవోలు టౌన్ ఎస్ఐ పి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు వయస్సు 55 నుండి 60 సంవత్సరాల వరకు ఉండునని వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఈ క్రింది నెంబర్లకు 9440 79 66 60 నిడదవోలు పిఎస్ ఫోన్ నెంబర్ 08813 2210 33 నెంబర్లకు సమాచారం అందించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## జగనన్న కాలనీలో ఇటుకల తయారీ కేంద్రం ప్రారంభించిన చైర్మన్ భూపతి ఆదినారాయణ



నిడదవోలు ఏప్రిల్ 27 ప్రభాతవార్త : నిడదవోలు పట్టణంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైయస్సార్ నగర్ లేఅవుట్ నందు నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో పాల్జి ఇటుకల తయారీ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా టీటీడీ ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి అధికారులు ఎస్ చంద్రశేఖర్ సుబ్రమణ్యం రత్నగిరి కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో 63 శాతం ఉత్తీర్ణత

నిడదవోలు ఏప్రిల్ 27 ప్రభాతవార్త : మార్చి 2023 సంవత్సరంలో జరిగిన ఇంటర్ పరీక్షలలో నిడదవోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి మేరీ సుజాత ఓ ప్రకటనలో తెలిపారు. పలువురు విద్యార్థులు జనరల్ మరియు ఒకేషనల్ కోర్సులలో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులను విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్ విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత

చాగల్లు,ఏప్రిల్27,ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 54% ద్వితీయ సంవత్సర విద్యార్థులు 56% ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పావని తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూప్ విద్యార్థిని ప్రసన్నకి 1000 కి 936 మార్కులు సాధించే కళాశాల టాపర్ గా నిలిచిందని,, అన్న ఎంపీసీలో వాణి 931 మార్కులు,, సీఇసీ లో సత్య వాసంతి 884 మార్కులు,, ఉషాదుర్గ 844 మార్కులు సాధించారని తెలిపారు అలానే ప్రథమ సంవత్సరంలో బైపీసీలో ఐఎఎస్ 440కి 409 మార్కులు,, వేణు 406 మార్కులు సాధించారని తెలిపారు.. కళాశాలకి విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత వల్ల మంచి పేరు రావడంలో అధ్యాపకులు చేసిన కృషి మరువలేదని అన్నారు.. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల పట్ల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు,, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు..

## తెదేపా గెలుపుకు కృషి చేయాలి



కామవరపుకోట ఏప్రిల్27,ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ గెలుపుకు బీసీ లందరూ సమిష్టిగా కృషి చేయాలని బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జూరు బాబ్జి అన్నారు. గురువారం కామవరపుకోటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ అధ్యక్షతన మండలంలోని బీసీ నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు అన్యాయం జరగడంతో పాటు, సంక్షేమ పథకాలను కూడా రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. బీసీలు అభ్యున్నతి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డాకుల గంగాధరరావు, నన్నా హరిచంద్ర ప్రసాద్, తూటికుంట రాము, కల మాధవరావు,వేముల హనుమంతరావు,చిన్న, శేఖర్, రవి, లక్ష్మీనారాయణ, రబ్బ పరాత్పర రావు, డోలా విజయ్, డాన్ దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



గోపాలపురం ఏప్రిల్ 27, (ప్రభాతవార్త) : లారీ ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన మండలంలోని జగన్నాధపురంలో చోటు చేసుకుంది. ఎస్సై కే.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. జీలుగుమిల్లి మండలం, పూచికపాడు గ్రామానికి చెందిన చందమాల రాజేంద్రప్రసాద్(48) అనే వ్యక్తి అతని బంధువుని రాజమండ్రి ట్రైన్ ఎక్కించి తిరిగి స్వగ్రామం వెళుతుండగా ఎదురుగా గోపాలపురం వైపు వస్తున్న లారీ జగన్నాధపురంలో రాజేంద్రప్రసాద్ ను ఢీకొట్టింది. దింతో రాజేంద్ర ప్రసాద్ అక్కడిక్కడే మృతి చేందాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వలనే ఈ ప్రమాదం జరిగిందని ఎస్సై తెలిపారు. దీనిపై మృతిని తండ్రి పిచ్చియ్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు.

# అర్జున్ తక్కువేం కాదు..




ట్రెంట్ బౌల్ట్ వంటి బౌలర్

**న్యూఢిల్లీ:** ఈ ఐపిఎల్‌లో అందరూ ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న ప్లేయర్లలో అర్జున్ టెండూల్కర్ ఒకడు. చాలా కాలంగా ముంబై ఇండియన్స్ క్యాంప్‌లో ఉన్న అతను ఇటీవలే ఐపిఎల్ అరంగేట్రం చేశాడు. తొలిరెండు మ్యాచుల్లో ఫర్వాలేదనిపించిన అతను మూడో మ్యాచ్‌లో భారీగా పరుగులిచ్చాడు. అయినా అతన్ని తర్వాతి మ్యాచ్ లో ఆడించడంపై కొందరు ట్రోలింగ్ చేస్తున్నారు. ఈ విమర్శలపై మాజీ దిగ్గజం, ప్రముఖ కామెంటేటర్ సైమన్ డౌల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అర్జున్ టెండూల్కర్ వంటి కుర్రాళ్లు ఒక్క చెత్త ప్రదర్శన చేశారని పక్కన పెట్టేయడం కరెక్ట్ కాదు. అతను చక్కగా బౌలింగ్ చేశాడు. ప్రస్తుతానికైతే అర్జున్ డెత్ బౌలర్ కాదు. ఈ విషయం రోహిత్‌కు కూడా తెలుసునని అనుకుంటున్నా. చివరి నాలుగైదు ఓవర్లలో అర్జున్ బౌలింగ్ చేయకపోవడమే మంచిది అని సూచించాడు. కానీ రోహిత్ ఈ విషయంలో బోల్డ్ నిర్ణయం తీసుకున్నాడని, అర్జున్ చేత డెత్ ఓవర్ వేయించాడని డౌల్ చెప్పాడు. ఈ ప్రయోగం బెడిసి కొట్టిందన్నాడు. ఈ క్రమంలోనే అర్జున్ బౌలింగ్‌ను కూడా మెచ్చుకున్న అతను అర్జున్ బౌలింగ్ చూస్తే ఒక విధంగా ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహార్ బౌలింగ్‌లా ఉందన్నాడు. వీళ్లిద్దరూ కూడా పవర్‌ప్లేలో రెండు ఓవర్లు వేసే బౌలర్లే కావడం గమనార్హం. అదే సమయంలో డెత్ ఓవర్లు వేసే అనుభవం కూడా అర్జున్‌కు లేదన్నాడు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహార్‌లా పవర్‌ప్లేలో అద్భుతంగా బౌలింగ్ వేసే రకం అర్జున్ అని అనుకుంటున్నా. కొంచెం స్వింగ్ లభిస్తున్నా వీళ్లు రెండు, మూడు ఓవర్లు వెంట వెంటనే వేసేస్తారు. ఆ తర్వాత దాని గురించి మనం మర్చిపోతాం. అర్జున్ కూడా అంతే. ప్రస్తుతానికైతే డెత్ ఓవర్లు వేసే అనుభవం అతనికి ఏ మాత్రం లేదు అని డౌల్ అభిప్రాయపడ్డాడు.



# డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికవడంపై రహానే హర్షం

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఐపిఎల్‌లో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్న ఆటగాడు ఎవరు? అంటే చటుక్కున గుర్తొచ్చే పేరు అంజిక్య రహానే. టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్‌గా పేరొందిన అతను ఈ ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున చెలరేగుతున్నాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో బ్యాటింగ్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. అసలు రహానే ఇలా ఆడగలడా? అనుకున్న వారందరికీ దిమ్మతిరిగే షాకిచ్చాడు. కేవలం ఐపిఎల్‌లోనే కాదు. దేశవాళీల్లో కూడా రహానే మంచి ఫామ్ కనబరిచాడు. డొమెస్టిక్ సర్క్యూట్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాయంతో 634 పరుగులు చేశాడు. అతని సగటు కూడా 57.63గా ఉండటం గమనార్హం. దీనికతోడు ప్రస్తుతం ఐపిఎల్‌లో అతని ఫామ్ చూసిన సెలెక్టర్లు మరో ఆలోచన లేకుండా శ్రేయాస్ అయ్యర్ స్థానంలో రహానేను సెలెక్ట్ చేశారు. ధోనీ కెప్టెన్సీలో రహానే అద్భుతంగా ఆడుతున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో 52.25 సగటుతో 209 పరుగులు చేశాడు. వీటిలో 2 కీలకమైన హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా రహానే స్ట్రైక్‌రేట్ 199.04గా ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే జట్టులో రహానేకు చోటు దక్కింది. దీనిపై స్పందించిన రహానే సంతోషం వ్యక్తం చేశాడు. కొంతకాలంగా సరైన ఫామ్‌లో లేకపోవడంతో టీమిండియాలో కూడా అతను చోటు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తన పరిస్థితి గురించి పోస్ట్ పెట్టిన రహానే చాలా ఏళ్లపాటు స్పాట్‌లైట్ లో ఉన్న అటగాడిగా నాపై ఉండే అంచనాలో ఎంత భారంగా ఉంటాయో తెలుసు. అయితే ఈ ఒత్తిడిని పట్టించుకోకుండా ఏం చెయ్యగలనో, వేటిని కంట్రోల్ చేయగలనో వాటిపై ఫోకస్ పెట్టడం నేర్చుకున్నా. తమ ఫీల్డ్‌లో రాణించాలని అనుకుంటున్న వాళ్లందరికీ నేను ఇచ్చే సలహా కూడా అదే అని చెప్పుకొచ్చాడు. కాబట్టి అందరూ తమతమ నైపుణ్యాలను బలంగా నమ్మాలని, అప్పుడే ఫలితాలుకూడా ఆశించినట్లే వస్తాయని చెప్పాడు. అయితే ఇలా అనుకున్న ఫలితం వచ్చే వరకు కష్టపడటం ఆపకూడదన్నాడు. ఆ ఫలితం వచ్చే వరకు అటువైపు మన ప్రయాణాన్ని ఆపకూడదు. మరింత మెరుగయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి అని రహానే పేర్కొన్నాడు. ఈ పోస్టు చూసిన వాళ్లంతా రహానేకు కంగ్రాట్స్ చెప్తున్నారు.

# ఓ చిన్నారి ప్రదర్శించిన ప్లకార్డ్

## సోషల్ మీడియాలో వైరల్!




**న్యూఢిల్లీ:** సోషల్ మీడియా అంటేనే క్రేజీ. ఎప్పుడు ఏదీ వైరల్ అవుతుందో చెప్పలేం. తాజాగా ఓ చిన్నారి మాత్రం ఒక్కసారిగా వైరల్ అయిపోయింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో సరదాగా కామెంట్ల వర్షం కురిసింది. ఇంతకీ ఏంటా సంఘటన అంటారా? బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సిబి, కెకెఆర్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆ పోరులో విరాట్ నాయకత్వంలోని బెంగళూరు 21 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ సంగతి పక్కన పెడితే ఓ చిన్నారి పట్టుకున్న ప్లకార్డు మాత్రం సోషల్ మీడియాలో నవ్వులు పూయించింది. ఆర్‌సిబి ఐపిఎల్ విజేతగా నిలిచేవరకు స్కూల్‌లో చేరేది లేదు అని ప్లకార్డు పట్టుకుని మ్యాచ్‌ను చూసేందుకు వచ్చింది. దీంతో మైదానంలో కెమెరాలు ఆమె వైపు తిరగడంతో ఒక్కసారిగా వైరల్‌గా మారింది. తొలి సీజన్2008లో ప్రారంభం కాగా ఇప్పటి వరకు జరిగిన 15 ఎడిషన్లలో ఒక్కసారి కూడానూ టైటిల్ విజేతగా నిలవలేకపోయింది. దీంతో నెటిజన్లు సరదా కామెంట్ల వర్షం కురిపించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్‌తో పాటు పంజాబ్ కింగ్స్ అభిమాని కలిసి చాయ్ బండి పెట్టుకోవాలి అన్నట్లుగా ఓ యూజర్ సరదా వీడియోను పోస్టు చేశాడు. డియర్ ఆర్‌సిబి, కనీసం ఈ చిన్నారి కోసమైనా ఐపిఎల్ టైటిల్‌ను గెలవండి అని మరొక యూజర్ కామెంట్ చేశాడు. బడికి దుమ్మా కొట్టడానికి ఇది భలే మంచి కారణం, నీ మంచి జీవితాన్ని నాశనం చేసుకోకు. ఇప్పటికి ఆ చిన్నారికి ఐపిఎల్ అంటే ఏంటో తెలియనుకుంటా, స్కూల్‌కు వెళ్లకుండా ఉండేందుకు సూపర్ అయిడియా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# సిక్సర్ల దూబె శివమెత్తుతాడా?




**ముంబయి:** ఆరడుగుల ఆజానుబాహుడు. సినిమాల్లోకి వెళ్లాల్సిన కుర్రాడు క్రికెట్ వైపు వచ్చాడా అన్నట్లుగా ఉంటాడు. మొన్న కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి ఔరా అనిపించాడు. ఇప్పటికే అర్థమైందిగా అతడే చెన్నైసూపర్‌కింగ్స్ టాలెంటెడ్ బ్యాటర్ శివమ్ దూబె. ఇవాళ రాజస్థాన్‌తో చెన్నై మరో మ్యాచ్ ఆడనుంది. నేటి మ్యాచ్‌లోనూ శివమ్ దూబె శివమెత్తి ఆడతాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ముంబయిలోని ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాడు శివమ్. తల్లిదండ్రులు రాజేశ్ దూబె, మాధురి దూబె. శివమ్ దూబె 1993లో జన్మించాడు. డెయిరీ వ్యాపారం చేసే రాజేశ్ దూబె నష్టాలు రావడంతో జీన్స్ వాషింగ్ బిజినెస్ ప్రారంభించారు. కొంతకాలానికి కుమారుడి క్రికెట్ కెరీర్ కోసం ఆ వ్యాపారాన్ని ఇతరులకు లీజుకు ఇచ్చేశాడు. నాలుగేళ్ల వయసులోనే దూబెను చంద్రకాంత్ పండిత్ క్రికెట్ అకాడమీలో చేర్పించాడు. క్రికెటర్‌గా మారాలని 13 యేళ్ల వయసులోనే భావించినప్పటికీ ఆర్థిక పరిస్థితులు, ఫిటెనెస్ కారణంగా దూబె వెనకడుగు వేశాడు. చిన్నప్పుడు బాగా లావుగా ఉండేవాడని అతడి కోచ్ చెప్పాడు.

ఫిట్‌నెస్ సమస్య నుంచి బయటపడి మరీ తన 19వ ఏట ముంబయి అండర్ 23 జట్టుకు ఎంపికయ్యాడు. ఆ సమయంలో బంధువులు రమేష్, రాజీవ్ మద్దతుగా నిలిచారు. ఐపిఎల్ తనకి అవకాశాలను చేరువ చేసింది. 2018లో ఆర్‌సిబి రూ.5 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. దీంతో అప్పటి వరకు ఉన్న ఆర్థిక కష్టాలు తీరిపోయాయి. తర్వాత సీజన్లలో పెద్దగా ప్రభావం చూపకపోయినా ఐపిఎల్ మెగా వేలంలో సిఎస్‌కె రూ.4 కోట్లకు దూబెను సొంతం చేసుకుంది. అంజుమ్‌ఖాన్‌తో శివమ్ దూబెకి వివాహమైంది. గతేడాది అంజుమ్ పండంటి బాబుకు జన్మనిచ్చారు. టీమిండియా ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రిటైర్‌మెంట్ ప్రకటించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి శివమ్ అడుగు పెట్టాడు. అతడు లిస్ట్ ఎ క్రికెట్‌లో 47 సిక్స్‌లు, 46 ఫోర్‌లు బాదాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 39 సిక్స్‌లు, 99 ఫోర్లు కొట్టాడు. దీంతో డొమెస్టిక్ క్రికెట్‌లో సిక్సర్ల దూబెగా పేరొందిన శివమ్ యువీ స్థానాన్ని రీప్లేస్ చేస్తాడని అంతా భావించారు. ఆల్‌రౌండర్ కావడంతో ఆ నమ్మకాలు బాగా పెరిగాయి. అయితే 2019లో అరంగేట్రం చేసిన దూబె కేవలం ఒక్క వన్డే ఆడి 9 పరుగులు చేశాడు. 13 అంతర్జాతీయ టి20లు ఆడి 105 పరుగులను మాత్రమే చేశాడు.

మళ్లీ మూడేళ్ల నుంచి అంతర్జాతీయ జట్టులోకి రాలేకపోయాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో శివమ్ ఇప్పటి వరకు 4 ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించాడు. ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ ప్రాతినిథ్యం వహించగా ఇప్పుడు చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున ఆడుగుతున్నాడు.ఐపిఎల్‌లో అతడు మంచి గణాంకాలనే నమోదు చేశాడు. భారీ సిక్సర్లు బాదే దూబె సిఎస్‌కె తరఫున తన అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదుచేశాడు. గతేడాది ఆర్‌సిబితో జరిగినమ్యాచ్‌లో ఏకంగా 8సిక్స్‌లు, 5ఫోర్లతో 46 బంతుల్లోనే 95 పరుగులు చేశాడు. తొలుత 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన దూబె తర్వాత 45 పరుగులను కేవలం 16బంతుల్లోనే రాబట్టాడంటే ఆ దూకుడుని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 42 మ్యాచుల్లో 872 పరుగులుసాధించాడు. ఇందులో అయిదు అర్థశతకాలు ఉన్నాయి. దూబె తన ఐపిఎల్ కెరీర్‌లో 53 సిక్స్‌లు, 54 ఫోర్లు బాదడం విశేషం.

# ఐర్లాండ్‌పై శ్రీలంక పరుగుల సునామీ




**కొలంబో:** ఐర్లాండ్‌తో సొంత గడ్డపై జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక బ్యాటింగ్ సునామీ సృష్టించింది. గాలేలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులకు ఆలౌట్ అయింది. అందుకు బదులుగా శ్రీలంక విశ్వరూపం ప్రదర్శించింది. తన తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్లకు 704 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. లంకేయులు కేవలం 151 ఓవర్లలోనే ఈ స్కోరు కొట్టారు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఇద్దరు డబుల్ సెంచరీ బాదగా, మరో ఇద్దరు సెంచరీలు నమోదు చేశారు. ఓపెనర్ నిషాన్ మధుష్క 205, వన్ డౌన్ బ్యాట్స్ మన్ కుశాల్ మెండిస్ 245 పరుగులు చేశారు. మరో ఓపెనర్, కెప్టెన్ దిముత్ కరుణరత్నే 115 పరుగులు చేయగా, సీనియర్ ఆల్ రౌండర్ ఏంజెలో మాథ్యూస్ 100 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు. పెద్దగా టెస్టు మ్యాచ్ అనుభవంలేని ఐర్లాండ్ ఆటగాళ్లు ఓ వైపు లంక ఆటగాళ్ల విజృంభణ, మరోవైపు విపరీతమైన వేడిమి వాతావరణంలో ఉక్కిరిబిక్కిరయ్యారు. పసలేని ఐర్లాండ్ బౌలింగ్‌ను లంక బ్యాటర్లు ఓ ఆట ఆడుకున్నారు. ముఖ్యంగా కుశాల్ మెండిస్ ఒక్కడే 18 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. నిషాన్ మధుష్క 22 ఫోర్లు, 1 సిక్స్, కరుణరత్నే 15 ఫోర్లు, ఏంజెలో మాథ్యూస్ 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో హడలెత్తించారు. కాగా, ఓ టెస్టులో టాప్ 4 బ్యాట్స్‌మెన్ సెంచరీలు బాదడం టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది మూడోసారి మాత్రమే. 2007లో ఈ రికార్డును టీమిండియా నమోదు చేసింది. బంగ్లాదేశ్‌తో ఆడుతూ దినేశ్ కార్తీక్, వసీమ్ జాఫర్, రాహుల్ ద్రావిడ్, సచిన్ టెండూల్కర్ సెంచరీలు సాధించారు. ఆ తర్వాత 2019లో ఇదే ఘనతను పాకిస్థాన్ సాధించింది. శ్రీలంకపై ఆడుతూ పాక్ బ్యాటర్లు షాన్ మసూద్, అబిద్ అలీ, అజహర్ అలీ, బాబర్ అజామ్ సెంచరీలు నమోదు చేశారు. ఇప్పుడు ఈ జాబితాలో శ్రీలంక కూడా చేరింది. ఇక, 212 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ 38 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఆ జట్టు ఇంకా 174 పరుగులు వెనుకబడి ఉంది. చేతిలో 8 వికెట్లున్నాయి. రేపు ఆటకు చివరి రోజు కాగా, లంక స్పిన్నర్లను తట్టుకుని ఐర్లాండ్ బ్యాటర్లు నిలిచేది సందేహమే. కాగా, ఈ రెండు టెస్టుల సిరీస్‌లో తొలి టెస్టును శ్రీలంక నెగ్గింది.

# మూడు కంపెనీలకు వినోద్ అదానీ రాజీనామా!

**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత అదానీ ఎవ్వరూ ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. వేగంగా వ్యాపార విస్తరణ డీల్స్ చేసుకుంటూ పోయిన అదానీ దూకుడు తగ్గించారు. కొన్ని పవర్ డీల్స్ బిడ్డింగ్ నుంచి తప్పుకున్నారు. అలాగే తనను నమ్మిన ఇన్వెస్టర్లలో భయాలను తొలగించేందుకు అనేక కోట్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించడం ప్రారంభించారు. అదానీ గ్రూప్ కంపెనీలకు ఉన్న రెండు బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ అప్పును ఇప్పటికే చెల్లించారు. అలాగే విదేశీ పెట్టుబడులను భారీగా సమకూర్చుకున్నారు. ఇన్వెస్టర్లకు ఎలాంటి ధోకా లేదని హామీనిస్తున్నారు. ఈ తరుణంలో ఆయన సోదరుడు వినోద్ అదానీ కీలక పాత్ర ఉందని, దాని వల్లే అవినీతి జరిగిందంటూ అనేక ఆరోపణలు వచ్చాయి. ఆఫ్ షోర్ సూట్ కేస్ కంపెనీలను వినియోగించి డబ్బు రీరూట్ చేశారంటూ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయన ఆస్ట్రేలియా బొగ్గు గనుల కంపెనీ లైన కార్మైఖేల్ రైల్ అండ్ పోర్ట్ సింగపూర్, కార్మైఖేల్ రైల్ సింగపూర్, అబాట్ పాయింట్ టెర్మినల్‌కు రాజీనామా చేశారు. అయితే సింగపూర్‌కు చెందిన అబాట్ పాయింట్ పోర్ట్ హోల్డింగ్స్ బోర్డులో కొనసాగుతున్నారు. గౌతమ్ అదానీ తనపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే క్రమంలోనే వినోద్ అదానీని పక్కకు తప్పించారని చాలామంది భావిస్తున్నారు. అదానీ గ్రూప్‌ను పర్యవేక్షించడంలో రెగ్యులేటర్ల వైఫల్యంపై విచారణకు కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించిన కొద్ది రోజుల ముందు రాజీనామాలు జరగడం అనేక అనుమానాలను కలిగిస్తోంది. అయితే వినోద్ అదానీ అకస్మాత్తుగా ఎందుకు రాజీనామా చేశారనే విషయంపై అదానీ గ్రూప్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.



# పన్ను చెల్లింపుదారులకు సుప్రీంలో ఊరట..

**ముంబై, ఏప్రిల్ 27:** ఆదాయపు పన్ను అధికారులు సాధారణంగా పన్ను ఎగవేతలను అడ్డుకునేందుకు వారికి ఉన్న కొన్ని సమాచారాలతో రైడ్ చేస్తుంటారు. దీనిలో టాక్స్ పేయర్‌కు చెందిన ప్రాంతాలను రైడ్ చేసినప్పుడు ఏవైనా టాక్స్ చెల్లించని ఆదాయాలను గుర్తిస్తే జరిమానా విధిస్తుంటారు అధికారులు. అయితే కొన్ని సార్లు అధికారుల అత్యుత్సాహం, దూకుడు చర్యల వల్ల కొంత





మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో అధికారులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 153ఎ కింద సోదాలు నిర్వహించినప్పుడు నిర్దిష్టమైన సాక్ష్యాలు లభ్యం కానప్పుడు వ్యక్తులు చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని పెంచడం కుదరదని సుప్రీం కోర్టు తాజాగా వెల్లడించింది. ఒకవేళ పన్ను అధికారులు తర్వాత సాక్ష్యాలను గుర్తించినట్లయితే కేసును తిరిగి తెరవవచ్చని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఒక విధంగా ఇది పన్ను చెల్లింపుదారులకు గొప్ప ఊరటని చెప్పుకోవచ్చు. అధికారుల నుంచి అనవసరమైన వేధింపులు వంటివి దీని వల్ల తగ్గుతాయని చాలా మంది భావిస్తున్నారు. అలాగే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్-153ఎ ప్రకారం, అసెస్‌మెంట్ పూర్తయిన కేసులను ఆదాయ పన్ను విభాగం తిరిగి తెరవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రైడ్ చేసినప్పుడు ఏవైనా కచ్చితమైన, బలమైన సాక్ష్యాలు లభించినప్పుడు మాత్రమే రీ-అసెస్‌మెంట్ కోసం పన్ను చెల్లింపుదారునికి ఆదేశాలు ఇవ్వవచ్చని కోర్టు వెల్లడించింది. ఇదే సమయంలో అత్యున్నత ధర్మాసనం గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. అయితే ఆదాయపు పన్ను చట్టంలోని 147, 148 సెక్షన్ల ప్రకారం పన్ను ఎగవేసినట్లు గుర్తిస్తే కేసులను తిరిగి తెరవవచ్చు.

# రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై హిందుజా గ్రూప్ బిడ్!

**ముంబై, ఏప్రిల్ 27:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై రెండో రౌండ్ వేలంలో హిందుజా గ్రూప్ సంస్థ అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. కంపెనీని స్వాధీనం చేసుకునేందుకు జరిగిన వేలంలో హిందుజా గ్రూప్ రూ.9,650 కోట్లను ఆఫర్ చేసింది. ఇప్పటికీ రూ.13వేల కోట్ల లిక్విడేషన్ విలువ కంటే ఇది చాలా తక్కువ. గతేడాది డిసెంబర్‌లో జరిగిన తొలి రౌండ్ వేలంలో రూ.8,640 కోట్లతో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధిక బిడ్ వేసిన విషయం విదితమే. అయితే రెండో రౌండ్ వేలంలో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్, ఓక్‌ట్రీ సంస్థలు పాల్గొనలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై హిందుజా గ్రూప్ ఇంకా స్పందించాల్సి ఉంది. కమిటీ ఆఫ్ క్రెడిటర్స్(సిఒసి) మొదటి రౌండ్‌కు కనీస బిడ్ మొత్తాన్ని రూ.9,500 కోట్లు, రెండో రౌండ్‌కు రూ.10వేల కోట్లు, తదుపరి రౌండ్‌లకు అదనంగా రూ.250 కోట్లు కేటాయించింది. అన్ని బిడ్‌లకు కనీసం రూ.8వేల కోట్ల ముందస్తు నగదు చెల్లింపు ఉండాలని కూడా సిఒసి షరతు విధించింది. రిలయన్స్ కేపిటల్ ఆస్తుల విక్రయం ద్వారా గరిష్ట మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆర్థిక సంస్థలు పొడిగించిన గడువు మేరకు సుప్రీంకోర్టు అనుమతి తర్వాత రెండో రౌండ్ వేలం జరిగింది.

# హెచ్‌యుఎల్ నికర లాభం రూ.2,601 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసిక ఫలితాలను గురువారం విడుదల చేసింది. మార్చితో ముగిసినత్రైమాసికంలో రూ.2,601 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.2,307 కోట్లుగా ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే నికర లాభంలో 12.74 శాతం వృద్ధి చెందినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం 10.83శాతంవృద్ధి చెందింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,468 కోట్ల ఆదాయం ప్రకటించగా, ఈ యేడాదిలో అమ్మకాల ద్వారా కంపెనీకి రూ.14,926 కోట్లు వచ్చిందని కంపెనీ తెలిపింది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. ఇక మొత్తం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం 15.49 శాతం వృద్ధితో రూ.59,443 కోట్లకు చేరిందని హెచ్‌యుఎల్ తెలిపింది.




# ఎయిరిండియాలో వెయ్యికిపైగా పైలట్ల నియామకాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా భారీగా పైలట్లను నియమించుకోనుంది. కెప్టెన్లు, ట్రైనర్లు కలుపుకొని మొత్తం వెయ్యి మందికిపైగా పైలట్లను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువరించింది. ఎయిరిండియా తన విమానాల సంఖ్యను 500 విమానాలు అందుబాటులోకి రానున్నాయని, ఎ320, బి 777, బి787, బి737 విమానాల నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలన్న నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. అప్పుల్లో కూరుకుపోయిన ఎయిరిండియాను టాటా గ్రూప్ గతేడాది కొనుగోలు చేసిన విషయం విదితమే. సంస్థను లాభాల్లోకి తీసుకురావడంతో పాటు నెట్‌వర్క్‌ను విస్తరించాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇటీవల పెద్ద సంఖ్యలో విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టింది. ఎయిర్‌బస్ నుంచి 250, బోయింగ్ నుంచి 220 విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మరికొన్నేళ్లలో ఈ విమానాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పైలట్ల నియామకానికి ఎయిరిండియా సిద్ధమైంది. భవిష్యత్తులో కోసం కెప్టెన్లు, ఫస్ట్ ఆఫీసర్లు నియమించుకోనున్నామని ఎయిరిండియా తన ప్రకటనలో పేర్కొంది. మరోవైపు పైలట్లకు సంబంధించి వేతన విధానాన్ని, సర్వీసు కండీషన్లను మారుస్తూ ఇటీవల ఎయిరిండియా తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వస్తోంది. పైలట్లతో పాటు కేబిన్ సిబ్బందికి సంబంధించి వేతన విధానంలో ఏప్రిల్ 17న ఎయిరిండియా మార్పులు చేసింది. ఈ నిర్ణయాన్ని ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ (ఐసిపిఎ), ఇండియన్ పైలట్స్ గిల్డ్ (ఐపిజి) సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ లాభాల్లోనే ముగిసాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు, ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ఉదయం మార్కెట్లు మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, బజాజ్ జంట షేర్లు, ఐటిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 348.80 పాయింట్లు పెరిగి 60,649.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 101.45 పాయింట్ల మేర పెరిగి 17,915 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రేమండ్‌కు చెందిన కన్జ్యూమర్ కేర్ వ్యాపారాన్ని గోద్రెజ్ కన్జ్యూమర్ కొను గోలు చేసింది. రూ.2,825 కోట్లకు ఈ డీల్ కుదిరింది. పార్క్ అవెన్యూ, కామసూత్ర పేరిట డియోడ్రెంట్లను, సెక్సువల్ వెల్‌నెస్ ఉత్పత్తులను దేశీయంగా విక్రయిస్తోంది.



# వాణిజ్యం

## అభివృద్ధికి మాకు సమయం కావాలి: టాటాసన్స్ చైర్మన్

**ముంబై, ఏప్రిల్ 27:** భారతదేశ విమానయాన చరిత్రలో ఎయిరిండియా పాత్ర చాలా కీలకమైనది. మొదటగా దీనిని టాటాలు ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత భారత ప్రభుత్వం చేతికి వచ్చింది. వరుస నష్టాలతో దానిని నడపలేమంటూ ప్రభుత్వం చేతులెత్తేయడంతో రతన్ టాటా తన మహారాజను తిరిగి కొనుగోలు చేశారు. టాటాల చేతికి ఎయిరిండియా పగ్గాలు వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. కస్టమర్లు మెచ్చే ప్రపంచ స్థాయి సేవలను అందించేందుకు టాటా గ్రూప్ కార్యాచరణ చేపట్టింది. దీనికి తోడు వందల సంఖ్యలో కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో టాటా సన్స్ చైర్మన్ ఎన్



చంద్రశేఖరన్ ఎయిరిండియాపై మాట్లాడుతూ, ప్రపంచాన్ని తలపించే ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి మాకు సమయం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం కంపెనీలో మానవ వనరుల పరివర్తన, సాంకేతిక పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్‌లైన్‌లో పని చేయాలనుకుంటున్న వారు లేదా తమ విమాన ప్రయాణ అనుభవాన్ని పంచుకోవాలనుకునే వ్యక్తుల నుంచి ఇ-మెయిల్, వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు వస్తున్నాయని ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో వెల్లడించారు. ఒక బిలియన్ ప్రజలు ఎయిరిండియా విజయవంతం కావాలని కోరుకుంటున్నారని కూడా చంద్రశేఖరన్ వెల్లడించారు. ప్రపంచంలోని ఏ గమ్యస్థానానికి అయినా విమానాలను నడపగల సామర్థ్యం ఎయిరిండియాకు ఉందని అన్నారు. అయితే ప్రస్తుతం సంస్థ మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, లాంజ్‌ల కొరతను చూస్తోందని, దీని పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ కొంత సమయం పడుతోందని ఆయన వెల్లడించారు. త్వరలోనే ప్రజలు కోరుకుంటున్న కొత్త ఎయిరిండియా ఆవిష్కృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.